అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శుక్రవారం 9-2-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 39 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల: 6.50

అణచివేతను ఐక్యంగా ఎదుర్కోవాలి

కేంద్రం వివక్షపై ధర్నాలో కేరళ సీఎం పినరయి విజయన్

- కేరళ ఆందోళనకు ఆప్, సీపీఐ(ఎం), సీపీఐ, డీఎంకే, నేషనల్ కాన్ఫరెన్స్, ఎస్పీ, వీసీకే సహా పలు పార్టీల మద్దతు
- లోక్‌సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వంపై ఐక్య పోరాటం : ప్రతిపక్షాలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పన్ను వాటాను నిరాకరించడం, గ్రాంట్లు నిలిపివేయడం, రుణ పరిమితిని తగ్గించడం, అభివృద్ధి ప్రణాళికలను తిరస్కరించడం వంటి కేంద్ర ప్రభుత్వ దురుద్దేశపూరిత చర్యలకు వ్యతిరేకంగా ఢిల్లీలో కేరళ ఆందోళన నిర్వహించింది. జాతీయ నాయకులను సమీకరించి జరిపిన ఈ ఆందోళన లోక్‌సభ ఎన్నికల ముందు ప్రతిపక్షాలకు ఐక్య వేదికగా మారింది. బీజేపీకి, మోడీ ప్రభుత్వానికి కేరళ పోరాటం గట్టి హెచ్చరికగా నిలిచింది. జాతీయ స్థాయిలో విపక్షాల ఐక్యత ఇప్పటికీ బలంగానే ఉందన్న సందేశాన్ని కేరళ ఆందోళన యావత్ దేశానికి అందించింది. ఇక ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలపై మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షపై జరిగిన ఈ ఆందోళన జాతీయ చర్చకు మార్గం సుగమం చేసింది.

గురువారం ఉదయం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వామపక్ష నేతలు, కార్యకర్తలు కేరళ హౌస్ నుంచి పోరాట వేదిక జంతర్‌మంతర్‌కు ప్రదర్శనగా చేరుకున్నారు. 'ఫెడరలిజాన్ని కాపాడేందుకు పోరాటం' అన్న బ్యానర్‌తో ర్యాలీ సాగింది. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజ్ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ జరిగిన ఆందోళనకు సీపీఐ(ఎం) రాజ్యసభ పక్షనేత ఎలమారం కరీం స్వాగతం పలికారు. సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ ...3లో



బీజేపీ పాలనలో ఫెడరలిజం విచ్ఛిన్నం

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కారు

- కేరళ సంఘీభావ ధర్నాలో బీవీ రాఘవులు వివరాలు 16లో

సమరానికి సై



అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంతో ఆరంభం

- కేసీఆర్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన తమిళిసై
- మాజీ ప్రధాని మన్మోహన్, సోనియాగాంధీకి కృతజ్ఞతలు
- 50-100 ఎకరాల్లో ఏఐ సిటీ
- 1000-3000 ఎకరాల్లో 10 నుంచి 12 ఐటీ, ఫార్మా క్లస్టర్లు
- కులగణన, రెండు లక్షల ఉద్యోగాలకు ఓకే
- ఉభయసభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ 15లో..



"అధికారమున్నదని హద్దుపద్దు లేక అన్యాయమార్గాల నార్జింపబూనిన అచ్చి వచ్చే రోజులంతమైనాయి అచ్చి వచ్చే రోజులంతమైనాయి!" ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు రాసిన ఈ ఒక్క వాక్యంతో పదేండ్ల కేసీఆర్ సర్కార్‌ను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తూర్పారబట్టారు. దానికి కొనసాగింపుగా "తెలంగాణ ప్రజలు వారి ఆంకాంక్షలు ప్రతిబింబించేలా నిజమైన స్వాతంత్య్రం, ప్రజాస్వామ్యం గల పరిపాలన కోరుకున్నారు" అని వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని ఆమె "తెలంగాణ ప్రజల విజ్ఞతను అభినందిస్తున్నాను. వారి తీర్పు పౌర హక్కులకు, ప్రజాస్వామిక పరిపాలనకు నిదర్శనం. ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించడానికి జ్యోతిభాపూలే ప్రజాభవన్‌గా పేరు మార్చిన భవనం ఎల్లవేళలా తెరిచే ఉంటుంది. తెలంగాణలో ఇప్పుడు ప్రజల కోసం ప్రజల ద్వారా ప్రజాపాలన జరుగుతున్నది" అంటూ ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ, మాజీ సీఎం కేసీఆర్ పాలనను దెప్పిపొడిచారు.

ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎక్కడ?

ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలి



- స్పీకర్ నిర్ణయం ప్రకారమే బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ మార్పు
- బీఏసీకి కడియం, కేసీఆర్ పేర్లు ఇచ్చి...హరీశ్ ఎలా వస్తారు?
- హిమాన్షు వస్తానంటే కుదురుతుందా?
- రిటైర్డ్ జడ్జితో కాళేశ్వరంపై విచారణకు హైకోర్టు సూచన: విలేకర్లతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి

ఆయనే స్థాయిని తగ్గించుకుంటున్నారు

3లో..

అర్ధసత్యాలతో గవర్నర్ ప్రసంగం

హామీల అమలు ప్రస్తావనేది?

- ఎగవేతకు సంకేతమిచ్చినట్టుంది...
- దార్శనికత లేని కాంగ్రెస్ సర్కార్ :బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీలో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేసిన ప్రసంగం ఆసాంతం అర్ధసత్యాలతో ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. వంద రోజుల్లో అమలు చేస్తామంటూ చెప్పిన ఆరు గ్యారంటీల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ తప్ప మరే ఇతర హామీల అమలు ప్రస్తావన ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగమంటే ప్రభుత్వం ఆ ఏడాదిలో చేయబోయే అంశాలతో కూడిన డాక్యుమెంట్ అనీ, అలాంటి ప్రసంగంలో హామీల అమలు ప్రస్తావన లేకపోవడం వాటిని ఎగవేసేందుకేనని ఆగ్రహం వ్యక్తం ...3లో

ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ

అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా ప్రణాళిక నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించొద్దు

- విజిలెన్స్, ఏసీబీ విభాగాలతో తనిఖీలు చేయండి
- 48 గంటల్లో అధికారులు సైతం పద్ధతి మార్చుకోవాలి : మైనింగ్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీని తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేసారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, సంబంధిత అధికారులతో ఇసుక మైనింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజల అవసరాలకనుగుణంగా కొత్త పాలసీ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న ఇసుక పాలసీ అవినీతి దందాగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి జరుగుతున్న ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణాను ...15లో



అన్నదాతలపై దాష్టీకం

ఢిల్లీ-యూపీ సరిహద్దు వద్ద అడ్డుకున్న పోలీసులు

- డిమాండ్ల సాధన కోసం దీర్ఘకాల పోరాటం చేస్తున్న రైతన్నలు

న్యూఢిల్లీ : డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ వైపు ప్రదర్శనగా వెళుతున్న వేలాది మంది అన్నదాతలను ఢిల్లీ-ఉత్తరప్రదేశ్ సరిహద్దులో పోలీసులు గురువారం అడ్డుకున్నారు. రాజధానిలోకి ప్రవేశించకుండా ...15లో

జలసౌధకు జ్వరం

త్వరలో మరికొందరిపై యాక్షన్

- మురళీధర్‌రావు రాజీనామా
- దానికి ముందు పదిమంది ఎమ్మెల్యేలతో కలిసి ఉత్తమ్‌తో భేటీ ?
- చివరి వరకూ పదవి కాపాడుకునే యత్నం
- డిజైన్ లోపాలకు బాధ్యులపైనా చర్యలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారీ సాగునీటిపారుదల రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న హైదరాబాద్‌లోని జలసౌధ ఇప్పుడు చిన్నబోయింది. నిత్యం అధికారుల హడావిడి, కాంట్రాక్టర్ల బిల్లుల గొల మధ్య జలసౌధ భవనం క్షణం తీరికలేకుండా కనిపించేంది. కానీ, ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ విషయంలో ఇద్దరు ఈఎన్సీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో ఆ భవనంలో ఆందోళన నెలకొంది. చర్చోపచర్చలకు ఆస్కారం ఏర్పడింది. ఏ సెక్షన్‌ను పరిశీలించినా ఇదే టాపిక్. సీనియర్ ఇంజినీర్ల కార్యాలయాలు బోసిబోయాయి. ఇదిలావుండగా మేడిగడ్డ బ్యారేజీకి డిజైన్ చేసిన ఇంజినీర్లపైనా త్వరలోనే వేటుపడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) పిల్లర్లు కుంగడంలో డిజైన్ లోపం సైతం ఉందని తన ప్రాథమిక నివేదికలో పేర్కొన్న విషయం విదితమే. అలాగే నీటిపారుదల ఈఎన్సీ మురళీధర్‌రావు, రామగుండం ఈఎన్సీ ...15లో

నేటి నుంచి బుక్‌ఫెయిర్

పూర్తయిన ఏర్పాట్లు

- ప్రారంభించనున్న మంత్రి జూపల్లి
- ప్రాంగణానికి ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరు
- 19 వరకు నిర్వహణ : అధ్యక్ష, కార్యదర్శులు జూలూరు గౌరిశంకర్, ఆర్ వాసు వెల్లడి



15లో..



అసెంబ్లీ మీడియా కమిటీని నియమించండి

- స్పీకర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ మీడియా కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కోరింది. ఈమేరకు గురువారం అసెంబ్లీలోని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన చాంభర్‌లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు గుడిగ రఘు, బి.రాజశేఖర్, రాష్ట్ర నాయకులు బీవీఎస్ పద్మరాజు, నగర నాయకులు సతీష్ తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంటసేపు చర్చించారు. జర్నలిస్టులకు అసెంబ్లీ పాసులను వెంటనే ఇవ్వాలని కోరారు. అదే విధంగా అసెంబ్లీ పని దినాల్లో జర్నలిస్టులందరికి అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు శుభాంక్షలు తెలియజేశారు.

ప్రజలకు ఇబ్బంది లేని చోట ఫార్మాసిటీ

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలకు ఇబ్బంది లేని చోటే ఫార్మాసిటీని నిర్మిస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు ఇంగిత జ్ఞానం ఉంటే గవర్నర్ ప్రసంగం సమయంలో సభకు వచ్చి ఉండేవారని తెలిపారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే... బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే చంద్రునాయక్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉంటుందా? అని అనుమానం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నేతలు భాష, బాడీ లాంగ్వేజ్ మార్చుకోవాలని సూచించారు.

COVIDH TECHNOLOGIES LIMITED

CIN: L72200TG1993PLC015306
Regd. Off: B-2, Sai Krishna Building, Plot 797/A, Road 36, Jubilee Hills, Hyderabad, Telangana 500033. Email: cscovidh@gmail.com, Phone No: 7815958023

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం యొక్క లాభనష్టాల ఆడిట్‌చేయని స్టేట్‌మెంట్ (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలు	
	31-12-2023 Unaudited	30.09.2023 Unaudited	31.12.2022 Unaudited	31-12-2023 Unaudited	31.12.2022 Unaudited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	0.00	0.00	0.00	0.00	0.00
నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలకు ముందు	-1.15	-1.60	-1.97	-3.89	-9.62
పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-1.15	-1.60	-1.97	-3.89	-9.62
పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	-1.15	-1.60	-1.97	-3.89	-9.62
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం పన్ను తర్వాత మరియు పన్ను తర్వాత ఇతర సమగ్ర ఆదాయం	-1.15	-1.60	-1.97	-3.89	-9.62
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి రాబడి రూ.10/- చొప్పున)	30	30	30	30	30
వాటా ఒక్కింటికి ఆదాయం					
1. బేసిక్:	-0.38	-0.53	-0.66	-1.30	-3.21
2. డైల్యూటెడ్:	-0.38	-0.53	-0.66	-1.30	-3.21

గమనిక:
సెబీ (ఎల్ఓఆర్‌డి) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.covidh.com వద్ద లభించును.

M/s. Covidh Technologies Limited
సం/-
గణప నర్సిరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 09462406

ప్రదేశం: హైదరాబాద్
తేది:08-02-2024

GAYATRI BIOORGANICS LIMITED

6-3-1090, TSR Towers, B Block, Third Floor, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500082, Telangana.
Website: www.gayatribioorganics.com, CIN: L24110TG1991PLC013512

31, డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంఃనికి 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31-03-2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-	-	-	166.74
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(14.24)	(11.42)	(12.41)	(45.16)	(52.35)	(79.57)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(14.24)	(11.42)	(12.41)	(45.16)	(52.35)	(79.57)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	(14.24)	(11.42)	(12.41)	(45.16)	(73.82)	(101.04)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(14.24)	(11.42)	(12.41)	(45.16)	(73.82)	(101.04)
ఈక్విటీ వాటా మూలధనం	7,878.81	7,878.81	7,878.81	7,878.81	7,878.81	7,878.81
ఇతర ఈక్విటీ						(11,327.36)
-బేసిక్ మరియు డైల్యూటెడ్	(0.02)	(0.01)	(0.02)	(0.06)	(0.09)	(0.13)

ముఖ్యాంశాలు:
1) సెబీ (లిస్టింగ్ ఓబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 31,డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు సారాంశం పై విధంగా ఉన్నవి మరియు ఆడిట్‌చేయని ఫైనాన్షియల్ సిద్ధం చేయబడినవి. సదరు త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gayatribioorganics.com పై అందుబాటులో ఉన్నవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Gayatri Bioorganics Limited
సం/-
చైర్మన్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08-02-2024

XTGLOBAL INFOTECH LIMITED

CIN: L72200TG1986PLC006644
Plot No 31P and 32, Tower A, Ramky Selenium, Financial District, Nanakramguda, Hyderabad, Telangana – 500032
E-mail- company.secretary@xtglobal.com, Tel: 040-66353456 Website: www.xtglobal.com

31, డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు 9నెలల కాలపరిమితికి సంబంధించిన ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

వివరాలు	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన 9నెలల కాలపరిమితి 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన 9నెలల కాలపరిమితి 31.12.2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన 9నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన 9నెలలు 31.12.2022 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	5,634.81	5,743.94	16,818.14	16,272.80	24,440.82	1,879.14	1,771.82	5,349.47	5,135.78	6,873.75
సాధారణ కర్యాకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	537.99	605.65	1,324.65	1,587.95	1,707.14	311.04	260.82	801.94	877.93	1,081.60
నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐటంల తరువాత)	537.99	605.65	1,324.65	1,587.66	1,706.85	311.04	260.82	801.94	877.63	1,081.31
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	459.09	506.91	1,078.08	1,293.13	1,246.33	238.38	182.86	602.09	682.36	744.78
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (సమీకృత లాభం/(నష్టం) మరియు కాలవ్యవధి కొరకు ఇతర సమగ్ర ఆదాయం)	459.09	506.91	1,078.08	1,293.13	1,337.22	238.38	182.86	602.09	682.36	835.67
ఈక్విటీ వాటా మూలధనం	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68
వాటా ఒక్కింటికి రాబడి (రూ. 1/- చొప్పున)										
(ఎ) బేసిక్	0.35	0.38	0.80	0.97	1.01	0.18	0.14	0.45	0.51	0.63
(బి) డైల్యూటెడ్	0.35	0.38	0.80	0.97	1.01	0.18	0.14	0.45	0.51	0.63

ముఖ్యాంశాలు:
సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.xtglobal.com లో అందుబాటులో ఉంటాయి.

కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2015చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 క్రింద సిఫారసు చేయబడిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండ్ ఏఎస్)తో అనుసరించి ఫలితాలు సిద్ధంచేయబడినవి.

For XTGlobal Infotech Limited
V Sreedevi
Wholetime Director
DIN: 02448540

Place : Hyderabad
Date : February 08, 2024

CDG Petchem Limited

CDG — Chandanlara Dugar Group — CDG PETCHEM LIMITED

Regd. & Corp Office: Shyam Arihant, 1-8-304 to 307/10&11, Pattigadda Road, Secunderabad-500003 Telangana, India, Tel: 040-27909001, 66494900/1/2, Email: corporate@dugargroup.net
CIN:L51100TG2011PLC072532

31, డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 31.12.2023	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 30.09.2023	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 31.12.2022	స్టాండ్అలోన్: ముగిసిన సంవత్సరం ఆడిట్ చేసినవి 31.03.2023	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 31.12.2023	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 30.09.2023	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 31.12.2023	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం ఆడిట్ చేసినవి 31.03.2023
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	387.04	480.99	566.85	2,404.07	1,156.04	1,172.76	964.45	5,133.10
2.	పన్నుకు ముందు నికర లాభం	(53.14)	(0.64)	6.43	(44.39)	(18.84)	1.92	16.32	(41.57)
3.	పన్నుల తరువాత నికర లాభం	(68.34)	(2.75)	5.63	(41.42)	(33.88)	(0.02)	15.69	(38.06)
4.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(68.34)	(2.75)	5.63	(41.42)	(33.88)	(0.02)	15.69	(38.06)
5.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	307.75	307.75	307.75	307.75	307.75	307.75	307.75	307.75
6.	బ్యాలెన్ షీట్స్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ				(130.99)				(145.73)
7.	కాలవ్యవధి కొరకు వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.)	(2.22)	(0.09)	0.18	(1.35)	(1.10)	0.00	0.51	(1.24)

కంపెనీకి పై పేర్కొన్న కాలవ్యవధుల కొరకు రిపోర్టుకు ఏదేని మినహాయింపుగల లేదా అసాధారణ ఐటంలు లేవు.

ముఖ్యాంశాలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరించిన ఫార్మాట్‌కు పై పేర్కొన్న వాటికి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.procurepoint.in) పై కూడా లభించును.
2. డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు ఆ తరువాత 8,ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి పరిమిత సమీక్షను నిర్వహించారు.
3. ప్రస్తుత కాలవ్యవధుల అంకెలను పోల్చుటకు వీలుగా అవసరమైనచోట గత కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

For CDG Petchem Limited
సం/-
మనోజ్ కుమార్ దుగర్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00352733

ProcurePoint E-Sourcing

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 8, ఫిబ్రవరి, 2024

SURYALATA SPINNING MILLS LIMITED

Regd. Office : Surya Towers, 1St Floor,105, Sardar Patel Road,Secunderabad - 500 003.
CIN: L18100TG1983PLC003962 - GSTIN : 36AADCS0823M1ZA
Tel 040-27774200,27819908/09 , Fax: 040-27846859, Email- mail@suryalata.com , website : www.suryalata.com

31, డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 Unaudited	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 Unaudited	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	స్టాండ్అలోన్: ముగిసిన 9 నెలలకు 31.12.2023 Unaudited	స్టాండ్అలోన్: ముగిసిన 9 నెలలకు 31.12.2022 Unaudited	స్టాండ్అలోన్: ముగిసిన వార్షికం 31.03.2023 Audited	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 UnAudited	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 UnAudited	కన్సాలిడేటెడ్: ముగిసిన 9 నెలలు 31.12.2023 UnAudited	కన్సాలిడేటెడ్: ముగిసిన వార్షికం 31.03.2023 Audited
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,473	10,987	12,434	32,717	37,512	48,310	11,710	11,177	33,407	48,732
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	271	557	920	1,222	3,459	4,329	448	683	1,733	4,660
3.	పన్నుకు ముందు కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	271	464	920	1,128	3,459	4,329	448	590	1,640	4,660
4.	పన్ను తరువాత కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	203	347	688	844	2,589	3,103	369	452	1,324	3,434
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	203	347	688	844	2,589	3,103	369	452	1,324	3,434
6.	ఈక్విటీ వాటా మూలధనం	427	427	427	427	427	427	427	427	427	427
7.	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-		-							
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ : (రూ.)	4.76	8.14	16.12	19.79	60.67	72.73	8.66	10.59	31.04	80.48
	డైల్యూటెడ్ : (రూ.)	4.76	8.14	16.12	19.79	60.67	72.73	8.66	10.59	31.04	80.48

ముఖ్యాంశాలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 31,డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ & స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పైపేర్కొన్నవి సారాంశం. 31, డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికానికి మరియు 9 నెలల కాలపరిమితి కోసం ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ & స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ బిఎస్ఇ లిమిటెడ్: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalata.com పై అందుబాటులో ఉన్నాయి.
2) పై పేర్కొన్న కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 7,ఫిబ్రవరి,2024 నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పై పేర్కొన్న ఫలితాలపై పరిమితి రివ్యూ నిర్వహించారు మరియు 31, డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు 9 నెలల కాలపరిమితి కోసం ఫలితాలు ప్రకటించాయి.
3) ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్ (సవరించినట్లుగా)తో వర్తించు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి-ఏఎస్)తో అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
Suryalata Spinning Mills Limited
సం/-
విఠల్‌దాస్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00012774)

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 7, ఫిబ్రవరి,2024

Astra Microwave Products Limited

EXPLORE INNOVATE INVENT — AMP

Regd. office: Astra Towers, Survey No: 12(Part), Opp. CII Green Building, Hitech City, Kondapur, Hyderabad, Telangana, India -500038
Phone: +91-040-46618000, 46618001, Fax: +91-040-46618048
Email: info@astramwp.com, Website: www.astramwp.com, CIN: L29309TG1991PLC013203

డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా కలవు (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2022 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన సంఃనికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంఃనికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1. ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	22,981.41	18,899.02	55,168.11	55,092.80	80,727.25	23,101.73	19,011.90	55,486.52	55,707.20	81,551.57
2. కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	5,620.15	3,327.52	8,377.26	8,609.28	10,290.63	5,495.87	3,256.37	7,949.14	7,958.27	9,891.30
3. పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	5,620.15	3,327.52	8,377.26	8,609.28	10,290.63	5,749.88	3,841.58	8,773.70	7,799.42	9,594.75
4. పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	4,204.36	2,485.74	6,259.72	6,428.47	7,664.75	4,337.83	3,002.20	6,666.47	5,630.66	6,982.95
5. కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	4,229.42	2,565.45	6,334.89	6,488.19	7,546.34	4,363.52	3,090.03	6,749.44	5,750.37	6,916.14
6. ఈక్విటీ వాటా మూలధనం	1,898.90	1,898.90	1,898.90	1,732.23	1,732.23	1,898.90	1,898.90	1,898.90	1,732.23	1,732.23
7. ఇతర ఈక్విటీ					63,570.10					62,530.15
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)										
బేసిక్ :	4.43	2.62	6.67	7.42	8.85	4.57	3.16	7.10	6.50	8.06
డైల్యూటెడ్ :	4.43	2.62	6.67	7.42	8.85	4.57	3.16	7.10	6.50	8.06

గమనిక: సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలు చేసిన డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్‌లలో (www.bseindia.com) మరియు (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.astramwp.com) అందుబాటులో ఉన్నాయి.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 తో పాటు అందులో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవదగిన మరియు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా పైన పేర్కొన్న ఫలితాలు ఇవ్వబడ్డాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
సం/-
ఎస్ గురునాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN No: 00003828

ప్రదేశం : హైదరాబాద్
తేది : 08-02-2024

www.astramwp.com

చండీగఢ్‌పై పెదవి విప్పని మోడీ

సుప్రీం తీవ్ర వ్యాఖ్యల తర్వాత కూడా మౌనం



చండీగఢ్ : ఇటీవల జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మండిపడింది. కానీ మన ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఈ వ్యవహారంతో తనకేమీ సంబంధం లేదన్న విధంగా మౌనం వహించారు. ఇప్పుడు ఆయన స్పందన కోసం దేశమంతా ఎదురు చూస్తోంది. దేశంలో ఎన్నికలు జరుగుతాయి కానీ పాలకులే విజేతలవుతారని చండీఘర్ మేయర్ ఎన్నిక నిరూపించింది.

చండీగఢ్ మేయర్ ఎన్నిక కోసం రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన అనిల్ మసిహ్ ఎవరో తెలుసా? ఆయన అక్కడ బీజేపీ మైనారిటీ విభాగం ఇన్‌ఛార్జిగా కూడా పనిచేస్తున్నారు.

ఇక ఆ ఎన్నిక ఎంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరుగుతుందో ఊహించడం కష్టమేమీ కాదు కదా. మసిహ్ నిర్వాకాన్ని ఎబీసీ ఛానల్ బట్టబయలు చేసింది. సీసీటీవీ కెమేరాలను ఆపేశారని భావించిన మసిహ్ ఓట్ల లెక్కింపులో అక్రమానికి పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయాడు. ఆయన చేసిన పనేమిటంటే... ఎనిమిది బ్యాలెట్ పత్రాలపై రిమార్క్ రాసి, వాటిని పక్కనే ఉన్న ఓ ట్రేలో పడేశాడు. విశేషమేమంటే ఈ ఓట్లన్నీ ఆప్, కాంగ్రెస్ కూటమి అభ్యర్థికి పడినవే. వీటిని చెల్లనివిగా మసిహ్ ప్రకటించడంతో బీజేపీ అభ్యర్థి మేయర్‌గా ఎన్నికయ్యారు.

ఈ వ్యవహారం చివరికి సుప్రీంకోర్టుకు చేరింది. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన వీడియోను తిలకించిన ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని, ఖూనీ అయిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రిసైడింగ్ అధికారిపై విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. మసిహ్ తనకు తానుగా ఇలా వ్యవహరించాడా లేక ఎవరన్నా అలా చేయమని ఆదేశించారా అన్నది తెలియడం లేదు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్న దేశ పౌరులందరూ చండీగఢ్ ఉదంతంపై ప్రధాని పెదవి విప్పాలని ఆశిస్తున్నారు.

ముఖ్యంగా సుప్రీంకోర్టు చేసిన తీవ్రమైన వ్యాఖ్యల తర్వాత అయినా ఆయన దీనిపై మాట్లాడాల్సిన అవసరం ఉన్నదని వారు అభిప్రాయపడుతున్నారు. మరో మూడు నెలల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. తాను మరోసారి అధికారంలోకి వస్తానని, హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మోడీ పదేపదే చెబుతున్నారు.

కానీ చండీఘర్ ఉదంతాన్ని చూసిన వారికి ప్రధాని ప్రకటనపై అనేక అనుమానాలు కలగడం సహజం.

బీహార్‌లో ఇండియా కూటమి నుండి నితీష్ కుమార్ వైదొలగడం వల్ల బీజేపీ కూటమికి నష్టమే తప్ప ప్రయోజనమేమీ ఉండబోదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. జార్ఖండ్‌లో కూడా కాంగ్రెస్, జేఎంఎం కూటమి మెజారిటీ పార్లమెంటరీ స్థానాలు గెలుచుకోవడం తథ్యమని వార్తలు వస్తున్నాయి. జార్ఖండ్‌లో రాహుల్ యాత్రకు ఘన స్వాగతం లభించింది. అక్కడి ఆదివాసీలు బీజేపీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అనేక ఇతర రాష్ట్రాల్లో సైతం బీజేపీకి ఎదురు గాలి వీస్తోంది. ఇలాంటి ప్రతికూల వాతావరణం మధ్య హ్యాట్రిక్ విజయంపై మోడీ ధీమా వ్యక్తం చేయడంపై అనుమానాలు కలగడం సహజమే.

ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎక్కడ?

ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలి

- ఆయన తన స్థాయిని తగ్గించుకుంటున్నారు
- స్పీకర్ నిర్ణయం ప్రకారమే... బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ మార్పు
- బీఏసీ కడియం, కేసీఆర్ పేర్లు ఇచ్చి... హరీశ్ ఎలా వస్తారు?
- హిమాన్ష్ వస్తానంటే కుదురుతుందా?
- రిటైర్డ్ జడ్జితో కాళేశ్వరంపై విచారణకు హైకోర్టు సూచన
- విలేకర్లతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి





నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే, ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ ఉన్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలని ఆయన్ను కోరారు. కేసీఆర్ శాసనసభకు రాకుండా తన స్థాయిని తగ్గించుకుంటున్నారని అన్నారు. అధికారం కోల్పోవడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. చివరకు ఆయన ఎక్స్‌పైరీ మెడిసన్‌లా తయారయ్యారని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని శాసనసభ ప్రాంగణంలో గల తన చాంబర్‌లో సీఎం విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్‌ను పట్టించుకోవడం లేదని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరు కాకపోవడంతో ఆయన ఏంటనేది ప్రజలకు తెలిసిపోయిందన్నారు. బీఏసీకి కూడా రాలేదంటే, ఆయన చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు.

హరీశ్‌ను ఎందుకు అడ్డుకుంటాం

బిజినెస్ అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేసేటప్పుడు బీఆర్ఎస్ తరుపున కేసీఆర్, కడియం శ్రీహరి పేర్లను లేఖలో పేర్కొన్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ఆ సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎలా వస్తారని ప్రశ్నించారు. కేటీఆర్ కుమారుడు హిమాన్షు వస్తానంటే కుదురుతుందా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావును బీఏసీకి రాకుండా తామెందుకు అడ్డుకుంటామన్నారు. ప్రతి దానికి నియమ నిబంధనలు ఉంటాయనీ, ఉగ్రవాది కసబ్‌ను ఉరి తీసేందుకు కూడా కొన్ని నిబంధనలు ఉంటాయని గుర్తుచేశారు. టీఎస్‌పీఎస్సీకి సంబంధించి పూర్తి ప్రొసీజర్‌తో వెళుతున్నామనీ, భవిష్యత్తులో నిరుద్యోగులకు ఇబ్బందులు ఉండకూడదనేది తమ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయం మార్పు స్పీకర్ నిర్ణయమేనని రేవంత్ అన్నారు. అసెంబ్లీలో కులగణన తీర్మానం ఉంటుందన్నారు. ఇంకా ఏమైనా అంశాలు చర్చించాల్సిన అవసరముందనుకుంటే, స్పీకర్ సభ జరిగే రోజులను పొడిగించవచ్చన్నారు. గత ప్రభుత్వమే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందన్నారు. నాగార్జున సాగర్‌ను ఏపీ సీఎం జగన్ పోలీసులతో ఆక్రమించినా ఆనాటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రతిరోజు 12 టీఎంసీలను ఏపీ తీసుకుని వెళుతుంటే అడ్డు చెప్పలేదన్నారు. 'బేసిన్లు లేవు...భేషజాలు లేవు' అంటూ ఏపీకి కేసీఆర్ కమిట్‌మెంట్ ఇచ్చారనీ, అందుకే కృష్ణా బేసిన్‌లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని చెప్పారు.

విజయసాయిరెడ్డి నాన్ సీరియస్ పొలిటిషియన్

ముఖ్యమంత్రిగా తాను కేసీఆర్‌ను కూడా కలుస్తానని సీఎం రేవంత్ ఈ సందర్భంగా చెప్పారు. విజయ సాయి రెడ్డి నాన్ సీరియస్ పొలిటిషియన్ అనీ, అలాంటి వాళ్ళ గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ గురించి ప్రజలు ఆలోచించడం మానేశారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు చెప్పిందన్నారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని సూచించినట్టు తెలిపారు. ఉన్నత న్యాయస్థానం చెప్పిన అంశంపై మంత్రివర్గంలో లేదా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మిషన్ భగీరథపైనా విచారణకు ఆదేశించామన్నారు. ఉద్యోగ నియామకాల విషయంలో స్పష్టతతో ఉన్నామని వివరించారు. విధానపరమైన లోపాలు లేకుండా పాలన సాగిస్తున్నామని సీఎం తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎంతమంది పోటీ చేస్తారనే విషయం అధిష్టానం చూసుకుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అర్ధసత్యాలతో గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)



చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దార్శనికత లేదనీ, భవిష్యత్తుపై ప్రజల్లో ఆందోళన కలిగించేలా గవర్నర్ ప్రసంగం ఉందని హరీశ్ రావు దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి గురువారం హరీశ్ రావు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి దాన్ని ముందుకు జరిపి ఆ నెల 7న ప్రమాణం చేశారని తెలిపారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తానన్న హామీలను మాత్రం వాయిదా వేశారని ఎద్దేవా చేశారు.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పలేదని హరీశ్ ఈ సందర్భంగా విమర్శించారు. వరితో పాటు ఆయా పంటలు వేసే రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగ భృతి హామీని సైతం విస్మరించారని తెలిపారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి తానే వినతులు స్వీకరిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఒక రోజు స్వీకరించి మొఖం చాటేశారని విమర్శించారు. ఆ తర్వాత రోజుకొక మంత్రి ప్రజావాణికి వెళతారని చెప్పి దాన్నికూడా అమలు చేయలేదని గుర్తుచేశారు. ఆ తర్వాత ప్రజావాణికి ఐఏఎస్ అధికారులను ఉపయోగించుకుంటామని చెప్పిన మాటను సైతం నిలబెట్టుకోలేదని గుర్తుచేశారు. చివరకు అవుట్ సోర్సింగ్ సిబ్బందితోనే సరిపెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి రోజు ప్రజావాణి ఉంటుందని చెప్పి వారానికి రెండు రోజులకు పరిమితం చేశారని హరీశ్ రావు తెలిపారు. అలాంటి ప్రజావాణి గురించి కూడా గవర్నర్ చేత అర్ధసత్యాలే చెప్పించారని మండిపడ్డారు.

ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకంలో మూడు హామీలు చెప్పి ఒకటే అమలు చేసి గ్యారంటీని అమలు చేశామని ఎలా చెబుతారు? అని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ అమలు లోపభూయిష్టంగా ఉన్నందునే ఉద్దేశపూర్వకంగా గవర్నర్ ప్రసంగంలో దాన్ని పొందుపర్చలేదని హరీశ్ రావు విమర్శించారు. వంద రోజుల్లో 60 రోజులు పూర్తి కాగా 40 రోజులే మిగిలాయనీ, మరో 10 రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిపారు. అధికారంలోకి రాగానే రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు చేయలేదని తెలిపారు. కోడ్‌ను అడ్డుపెట్టుకుని హామీల అమలును పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అనుమానం వ్యక్తం చేశారు. వాటి అమలు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ ప్రసంగంలో ఆ అంశాలుండేవని అభిప్రాయపడ్డారు.

రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తప్ప మరే ఇతర హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాదిలో అమలు చేయదనే విషయాన్ని పరోక్షంగా గవర్నర్ చేత చెప్పించారని విమర్శించారు. రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని, బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చిన రూ.10 వేలు కూడా ఇవ్వలేదని తెలిపారు. యాసంగి పంటకైనా బోనస్ ఇస్తారన్న రైతుల ఆశలను నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరెంట్ కోతలతో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను బీఆర్ఎస్ సర్కార్ 90 శాతం పూర్తి చేసిందనీ, దాని ఊసే లేదని తెలిపారు. మూసీ నదీ ప్రక్షాళన బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తుచేశారు. రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామనీ చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ ఏయే కంపెనీలు ముందుకొచ్చాయనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తానన్న రేవంత్ ప్రభుత్వం ఏడో తేదీ వచ్చినా వేయలేదనీ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకైతే రెండు, మూడు నెలల నుంచి జీతాల్లేవని తెలిపారు.



నాలుగు రోజులే అసెంబ్లీ

- 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- 13న ముగియనున్న సభ
- బీఏసీలో తుది నిర్ణయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలను నాలుగు రోజులపాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) నిర్ణయించింది. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించనుంది. 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టాలనీ, దానిపై 12, 13 తేదీల్లో చర్చించాలని నిర్ణయించింది. గురువారం హైదరాబాద్‌లోని శాసనసభ ప్రాంగణంలోని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశమైంది. బీఏసీ బీఏసీ సమావేశానికి కాంగ్రెస్ తరపున సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విప్ బీర్ల ఐలయ్య, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. సమావేశానికి బీజేపీ దూరంగా ఉన్నది.

బీఏసీకి హరీశ్‌రావు...నిబంధనలు ఒప్పుకోవన్న మంత్రి శ్రీధర్‌బాబు

బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బదులుగా హరీశ్‌రావు హాజరయ్యారు. బీఏసికి సమర్పించిన సభ్యులు కాకుండా హరీశ్ హాజరు కావడమేంటని అభ్యంతరం తెలిపారు. స్పీకర్ అనుమతితో కేసీఆర్ స్థానంలో తాను హాజరైనట్టు హరీశ్‌రావు వివరణ ఇచ్చినట్టు తెలిసింది. అయినా కుదరదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక బీఏసీ సమావేశం మధ్యలో నుంచి హరీశ్‌రావు బయటకు వెళ్లిపోయినట్టు తెలిసింది.

అణచివేతను ఐక్యంగా ఎదుర్కోవాలి


(మొదటి పేజీ తరువాయి)

విశ్వం అధ్యక్షత వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడేందుకు ప్రతిపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల ఐక్యతకు ఈ ఆందోళన వేదికైంది.

కేంద్ర, రాష్ట్ర సంబంధాల సమతుల్యతను కాపాడుకోవడమే ఈ పోరాటం: పినరయి విజయన్

కేంద్ర-రాష్ట్ర సంబంధాల సమతుల్యతను కాపాడుకోవడమే కేరళ పోరాటమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే భావనపై ఆధారపడిన ప్రజాస్వామ్యం 'యూనియన్ ఓవర్ స్టేట్స్' అనే అత్యంత అప్రజాస్వామిక పరిస్థితిలోకి నెట్టబడుతున్నదని విమర్శించారు. దాని పర్యవసానాలు దేశమంతటా స్పష్టంగా కనిపిస్తున్నాయనీ, ముఖ్యంగా ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల్లో స్పష్టమైందని అన్నారు. 'రాష్ట్రాలకు సమాన హోదా కోసం, సమాఖ్య నిర్మాణాన్ని పరిరక్షించడమే ఈ ఆందోళన లక్ష్యం. అలా ఫిబ్రవరి ఎనిమిది చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. దీన్ని ఉత్తర-దక్షిణ సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతున్నది. ఇది అబద్ధం, నిరాధారం. సమాఖ్య నిర్మాణాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న ప్రజాస్వామిక పోరాటం. రాష్ట్రాల పట్ల వివక్షకు నిరసన. రాష్ట్రం, ప్రజల హక్కులు ప్రమాదంలో ఉన్నప్పుడు మనం మౌనంగా ఉండలేం. రాష్ట్రాల సమాఖ్యగా దేశం పురోగమించాలి. రాష్ట్రాలను, తద్వారా దేశాన్ని బలోపేతం చేయడంలో కేరళ పోరాటం కీలక మైలురాయిగా నిలిచింది. ఈ ప్రజాస్వామిక పోరాటంలో మరిన్ని రాష్ట్రాలు, పార్టీలు చేరుతాయని ఆశిస్తున్నా.

రాష్ట్ర జాబితాలో శాంతిభద్రతలు సహా పలు అంశాలపై రాష్ట్రాల అధికారాలను హరించివేసే చట్టాలను మోడీ తెస్తున్నాడు. వ్యవసాయం, ఇంధనం, ఆరోగ్యం, విద్య, సహకారం వంటి అంశాలపై కూడా చట్టాలు చేశారు. సహకార మంత్రిత్వ శాఖ కూడా ఏర్పడింది. రాష్ట్రాలను ప్రభావితం చేసే సమస్యలపై కూడా రాష్ట్రాలను సంప్రదించకుండా బహుళజాతి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రాష్ట్రాలపై కేంద్రం అప్రజాస్వామిక స్వభావానికి ఇదంతా ఉదాహరణ. రాష్ట్రాల ఆర్థిక వనరులను దోచుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఫెడరలిజాన్ని నాశనం చేస్తోంది. నష్టాలను, వివక్షను ఎత్తిచూపుతూ కేంద్రానికి లేఖలు పంపి వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాం. ఆర్థిక మంత్రిని, ప్రధానిని ఒప్పించే ప్రయత్నం చేశాం. ఏడాదికి పైగా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నా కేంద్రం స్పందించలేదు. కేరళ విపత్తును ఎదుర్కొంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యతిరేక చర్యలు చేపట్టింది" అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. "ప్రభుత్వ నిర్వాకం వల్లే రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులనే ఆరోపణలు నిరాధారం. ఇబ్బందులు ఉన్నప్పటికీ, కేరళలో సొంత ఆదాయం అసాధారణంగా పెరిగింది. రాష్ట్ర మొత్తం వ్యయం 2020-21లో రూ. 1.32 లక్షల కోట్ల నుంచి 2022-23 నాటికి రూ. 1.59 లక్షల కోట్లకు పెరిగింది. ఏడాది చివరి నాటికి 1.69 లక్షల కోట్లు. ఇది రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలను చూపుతోంది. సొంత ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడంతో అదనపు మొత్తాన్ని వెచ్చించాం. రాష్ట్రం 2020-21లో రూ.47,661 కోట్ల నుంచి సొంత పన్నుల రాబడిని 2021-22లో రూ.58,341 కోట్లకు, 2022-23లో రూ.71,968 కోట్లకు పెంచుకుంది. సంవత్సరం చివరి నాటికి రూ.78,000 కోట్లకు చేరింది. కేంద్రం దెబ్బ తిన్నప్పుడు కూడా కేరళలో ఆర్థిక స్తబ్ధత లేదు. సొంత ఆదాయాన్ని పెంచుకోవడం ఆర్థిక దుర్వినియోగమా? కేరళ ప్రస్తుత జీఎస్‌డీపి దాదాపు రూ.11 లక్షల కోట్లు. రుణ పరిమితుల కారణంగా కేరళ ఇందులో 10 శాతం నష్టపోతోంది. మూలధన వ్యయంపై బహుళస్థాయి ప్రభావాన్ని లెక్కిస్తే, వచ్చే ఐదేళ్లలో కేరళ రూ. 3 లక్షల కోట్ల వరకు నష్టాన్ని చవిచూడవచ్చు. దీనివల్ల కేరళ ఆర్థిక వ్యవస్థ 20 నుంచి 30 శాతం కుంచించుకుపోతుంది. కేరళ 100 రూపాయల పన్ను ఆదాయంలో 79 రూపాయలు వసూలు చేస్తుంది. కేంద్రం 21 రూపాయలు మాత్రమే ఇస్తుంది. 35 చెల్లించాలి. ఉత్తరప్రదేశ్‌కు 100కి 46, బీహార్‌కు 100కి 70 ఇస్తే, కేరళకు 100కి 21 మాత్రమే ఇచ్చారు. దీనిని వివక్ష అనిగాక ఏమనాలి? పన్ను వాటాను 3.87 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గించడం వల్ల రూ.18 వేల కోట్ల నష్టం వాటిల్లింది" అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు.



ప్రణాళికాబద్ధంగానే రాష్ట్రాల నిర్వీర్యం

ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాల నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రాన్ని ఫాసిజం ఆధారంగా హిందూ దేశంగా మార్చడమే బీజేపీ లక్ష్యం. ప్రతిపక్షాల నిరసనలు ఉత్తర, దక్షిణ విభజనను సృష్టిస్తున్నాయని ఆరోపించిన మోడీ, దేశ భౌగోళిక స్థితిని అర్థం చేసుకోవాలి.పంజాబ్, ఢిల్లీ దక్షిణ దేశం నుంచి కేంద్రాన్ని నిరసిస్తున్నాయా?. 'ఎవరెస్ట్‌ని జయించినా దిగాల్సిందే. ఇప్పుడు మోడీకి దిగాల్సిన సమయం. గెలుపు కోసం కేరళ పోరాడుతున్నది. ఇది రాజ్యాంగాన్ని, చరిత్రను పరిరక్షించే పోరాటం. ఈ పోరాటానికి అన్ని విధాలా అండగా ఉంటాం"

- సీతారాం ఏచూరి, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి

తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి: భగవంత్ మాన్

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ "ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఢిల్లీకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి దేశంలో నెలకొంది. దేశానికి అవసరమైన ఆహారధాన్యాలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న పంజాబ్ పట్ల కూడా కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. పంజాబ్‌కు చెల్లించాల్సిన రూరల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్డీఎఫ్), మండి డెవలప్‌మెంట్ ఫండ్ (ఎండీఎఫ్) నిలిపివేయబడ్డాయి. పంజాబ్‌లో గవర్నర్ అసలైన ప్రతిపక్షం. గవర్నర్‌ను మోడీ ప్రభుత్వం ఎంపిక చేసింది. కానీ మమ్మల్ని ప్రజలు ఎన్నుకున్నారు. అది మర్చిపోకూడదు" అన్నారు.

డీఎంకే నేత, తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజ్ మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమాఖ్య సూత్రాలను సమర్థించిన నరేంద్రమోడీ, ప్రధాని అయ్యాక సమాఖ్య సూత్రాల పునాదులను తారుమారు చేసే పనిలో నిమగ్నమై ఉన్నారని విమర్శించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ చేసిన వీడియో సందేశాన్ని కూడా వేదిక వద్ద ప్రదర్శించారు.

ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం యుద్ధం

"కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయం కారణంగా కేరళ ముఖ్యమంత్రి, మంత్రులు నిరసనకు దిగాల్సి వచ్చింది. జంతర్ మంతర్ అంటే సాధారణంగా ప్రజలు, ఉద్యమకారులు నిరసనలు వ్యక్తం చేసే ప్రదేశం. ఇక్కడ ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు నిరసనకు దిగాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దేశం ఇదంతా గమనిస్తున్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. ఆ రాష్ట్రాలకు రావాల్సిన నిధులు నిరాకరించారు. మంత్రులను, నాయకులను దర్యాప్తు ఏజెన్సీలు వేటాడుతున్నాయి. కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ ప్రజలు భారతీయ పౌరులు కాదా? ప్రతి రాష్ట్రానికి రావాల్సిన వాటా, సాయం అందించడం కేంద్ర ప్రభుత్వ విధి. మనలో ఎవరూ అడుక్కోవడం లేదు. హక్కు వాటా ఇమ్మంటున్నాం. విజయన్ ఇక్కడ నిరసనలు చేస్తున్నది తన భార్య పిల్లల కోసం కాదు. ఆయన పోరాటం ప్రజల కోసమే. ఏ హక్కయితే మాకుందో అది ఇవ్వండి. అన్ని విషయాల్లోనూ సుప్రీంకోర్టును ఆశ్రయించలేం. నిధులు లేకుండా కేరళ ఎలా ముందుకు సాగుతుంది? ఇతర రాష్ట్రాలు ఎలా ముందుకు వెళ్తాయి?"



- అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి



ప్రధాని మోడీకి స్పష్టమైన వార్నింగ్



కేరళపట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఈ ఆందోళనతో ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టమైన వార్నింగ్ ఇస్తున్నాం. "బీజేపీని అధికారం నుంచి దింపాలంటే ప్రతిపక్ష పార్టీల ఐక్యత అవసరం. ఈ ఆందోళన ప్రతిపక్ష పార్టీల ఐక్యత, సామరస్యాన్ని బలోపేతం చేస్తుంది. దేశాన్ని రక్షించాలంటే బీజేపీని తరిమి కొట్టాలి"

- డి.రాజా, సీపీఐ ప్రధాన కార్యదర్శి



మానవ మృగం నెతన్యాహు!


సంపాదకీయం

ఒకవైపు మేకతోలు కప్పుకున్న అమెరికా పులి శాంతివచనాలు, మరోవైపు మానవరూపంలో ఉన్న మృగం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనియన్లను తుదముట్టించేంతవరకు మారణకాండను ఆపేది లేదంటూ వీరంగం. గాజాపై ఇజ్రాయిలీ మిలిటరీ చక్రబంధం, మారణకాండ గురువారం నాటికి 125వ రోజులో ప్రవేశించింది. ఒకవైపు ముష్కరదాడులు మరోవైపు పారిశుధ్యలేమి, ఆకలి ముప్పుతో లక్షలాది మంది పౌరులు తల్లడిల్లుతున్నారు. ఎప్పుడేం జరుగుతుందో, మధ్యప్రాచ్యం, పశ్చిమాసియాలో ఏ పరిణామాలు, ఏ పర్యవసానాలకు దారితీస్తాయో తెలియని స్థితి నేడుంది. పన్నెండు లక్షల మందికి పైగా అమాయక పాలస్తీనియన్లు రక్షణ పొందుతున్న రఫా నగరం, పరిసరాలపై భీకరదాడులు జరపాలని నెతన్యాహు ఆదేశించాడు. ఇప్పటికే దాడుల్లో 27,708 మంది ప్రాణాలు కోల్పోయారు. 67,147 మంది గాయపడ్డారు. బతికి ఉన్నవారికి చికిత్స చేసేందుకు ఉన్న ఆసుపత్రులను కూడా నాశనం చేశారు. నిలువనీడ లేకుండా చేసేందుకు గాజాలోని భవనాలన్నింటినీ వరుసగా నేలమట్టం చేసుకుంటూ వస్తున్నారు. ఈ పూర్వరంగంలో ఒక మెట్టు దిగివచ్చిన హమాస్ తమ వద్ద ఉన్న బందీలు, ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న తమవారి విడుదలకు నాలుగున్నర నెలల పాటు కాల్పుల విరమణ సంధి ప్రతిపాదన చేసింది. దీని గురించి చర్చించేందుకు తమ ప్రతినిధి బృందం ఈజిప్టు రాజధాని కైరో వెళుతున్నట్లు హమాస్ సీనియర్ నేత ఒసామా హమదాన్ ప్రకటించాడు. ఆ బృందం ఇంకా అక్కడికి చేరుకుందో లేదో తెలియక ముందే ససేమిరా అంగీకరించేది లేదంటూ నెతన్యాహు ప్రకటించాడు. శాంతి యత్నాలంటూ పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, అధినేత జో బైడెన్ ఇప్పుడేం చేస్తారో చూడాలి. యావత్ ప్రపంచం, ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో మెజారిటీ దేశాలు డిమాండ్ చేస్తున్నట్లుగా ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిలిపి వేయిస్తారా లేక ఆత్మరక్షణ పేరుతో ఇంకా కొనసాగించేందుకు మద్దతు ఇస్తారా!

> శాంతి ప్రతిపాదనలను నెతన్యాహు తిరస్కరించిన తరువాత కూడా అమెరికా మంత్రి బ్లింకెన్ టెల్ అవీవ్‌లో కొందరు మంత్రులతో మాట్లాడినట్లు వార్తలు.తమ బందీల విడుదలకు హమాస్‌తో ఒప్పందానికి అంగీకరించటం అంటే హమాస్ విశ్వసనీయతను అంగీకరించటం, దానికి గుర్తింపు నివ్వటమే, అమాయకుల ప్రాణాలు హరించటాన్ని ఆమోదించటమే అనే భావనతో నెతన్యాహు ఉన్నాడు. బందీలుగా ఉన్నవారి రక్షణ గురించిగాక తన రాజ కీయ భవిష్యత్, ప్రయోజనాలను గురించే చూస్తున్నాడన్నది తాజావైఖరితో మరింత స్పష్టమైంది. ఇలాంటి ఇజ్రాయిల్‌ను బేషరతుగా అమెరికా సమర్థించనుందనే విశ్లేషణలు వెలువడ్డాయి.



గాజాను స్వాధీనం చేసుకొనేందుకు, హమాస్‌కు ఎలాంటి పాత్ర లేకుండా చేసేందుకు అవసరమైతే మరికొన్ని నెలలపాటైనా దాడులను కొనసాగిస్తామని నెతన్యాహు చెబుతున్నాడు. ఇప్పటికే పాలస్తీనా ప్రాంతాలైన గాజా, పశ్చిమ గట్టులో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నది. గడచిన నాలుగునెలల కాలంలో 84 మంది పాలస్తీనియన్ జర్నలిస్టులను చంపివేశారని వారిలో 20 మంది యుద్ధ రంగంలోనే మరణించారని ఆ ప్రాంతంలో జర్నలిజాన్ని తుడిచిపెట్టారని సరిహద్దులు లేని విలేకర్ల సంస్థ (ఆర్ఎస్ఎఫ్) ప్రకటించింది. తక్షణమే ఈ మారణకాండను నిలిపివేసేందుకు అంతర్జాతీయ సంస్థలు ఒత్తిడి తేవాలని, జర్నలిస్టుల రక్షణకు ఐరాస భద్రతా మండలి తీర్మానం 2,222ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఇజ్రాయిల్ దాడులను తీవ్రతరం చేసేందుకు నిర్ణయించటంతో పాలస్తీనియన్లకు మద్దతు ఇస్తున్న లెబనాన్‌లోని హిజబుల్లా సాయుధ సంస్థ సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ మిలిటరీపై క్షిపణులతో దాడులకు దిగింది. దానికి ప్రతిగా యుద్ధ విమానాలతో ఇజ్రాయిల్ తెగబడింది. శాంతి ప్రతిపాదనలను నెతన్యాహు తిరస్కరించిన తరువాత కూడా అమెరికా మంత్రి బ్లింకెన్ టెల్ అవీవ్‌లో కొందరు మంత్రులతో మాట్లాడినట్లు వార్తలు. తమ బందీల విడుదలకు హమాస్‌తో ఒప్పందానికి అంగీకరించటం అంటే హమాస్ విశ్వసనీయతను అంగీకరించటం, దానికి గుర్తింపునివ్వటమే, అమాయకుల ప్రాణాలు హరించటాన్ని ఆమోదించటమే అనే భావనతో నెతన్యాహు ఉన్నాడు. బందీలుగా ఉన్నవారి రక్షణ గురించిగాక తన రాజకీయ భవిష్యత్, ప్రయోజనాలను గురించే చూస్తున్నాడన్నది తాజా వైఖరితో మరింత స్పష్టమైంది. ఇలాంటి ఇజ్రాయిల్‌ను బేషరతుగా అమెరికా సమర్థించనుందనే విశ్లేషణలు వెలువడ్డాయి. గాజాపై త్రివిధ దళాలు విరుచుకుపడుతున్నాయి. కొంపాగోడు కోల్పోయిన జనాలను అటు నుంచి ఇటు నుంచి అటూ తరుముతూ రాక్షసానందం పొందుతున్నాయి. ప్రారంభం నుంచి జరుగుతున్న పరిణామాలు, అమెరికా తీరు తెన్నులను చూసినపుడు నిజానికి ఇదేమీ ఆశ్చర్యం కలిగించే పరిణామం కాదు. పాలస్తీనియన్లపై మారణకాండ జరుపుతున్న ఇజ్రాయిలీ దురహంకారులది ఎంత బాధ్యత ఉందో దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాలదీ అంతే బాధ్యత, నేరం కూడా ఉందన్నది స్పష్టం. ప్రపంచ వ్యాపితంగా ప్రతి రోజూ ఈ దుర్మార్గాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరుపుతున్నా మానవతావాద కబుర్లు చెప్పే ఈ ప్రబుద్ధులకు పట్టలేదు. వీరి దుర్మార్గాన్ని మరింతంగా ఎండగడుతూ ఒత్తిడి పెంచటం తప్ప మరొక మార్గం లేదు.



నేనెందుకు చదువుతాను?

నేనెందుకు చదువుతాను?
చదవకుండా ఉండలేను కాబట్టి-
చదువుతాను!
నేర్చుకోవడానికి, ఎదగడానికి, నవ్వడానికి,
స్ఫూర్తి పొందడానికి!!
ఇంతవరకూ నాకు తెలియని విషయాల్ని
అర్థం చేసుకోవడానికి - చదువుతాను.
అనాలోచితంగా ఆత్మీయుల్ని విసుక్కున్నప్పుడు
చదువుతాను -
మథనపడడమూ, మననం చేసుకోవడమూ
చదవడమే కదా?

భయంతోనూ, నిరాశా నిస్పృహలతోనూ
ముక్కలై పోతున్నట్లుగా అనిపించినపుడు
శక్తి కోసం చదువుతాను -
ఈ ప్రపంచం మీద అమితమైన ఆగ్రహం
కలిగినప్పుడు చదువుతాను -
అంతా సజావుగా ఉన్నప్పుడు కూడా
ప్రశాంతంగా చదువుతాను -

చర్మం, ఎముకలు, చూపులు, భావాలతో మాత్రమే
కాదు గదా నేను రూపొందిందీ?
కోర్కెలతో, ధ్యేయాలతో, మాటలతో కూడా కదా
నేను రూపొందిందీ?
నా హృదయంలో దాగి ఉన్న భావాల్ని, ధ్యేయాల్ని
వ్యక్తీకరించడానికి మాటలు కదా కావాలీ?
మాటలు సజీవం - నేను సజీవం

నేను ఉన్న చోటే మార్పు కోసం నినదిస్తాను
నేను ఉన్న చోటే పిడికిళ్లు బిగిస్తాను
నా మాటలు మాత్రం విశ్వమంతా నినదిస్తాయి
నా మాటలే విశ్వమంతా పిడికిళ్లు బిగిస్తాయి
మాటలు సజీవం-నేనూ సజీవం
జీవాన్ని జీవంతో కలపడానికి చదువుతాను!

నేను ప్రేమించే కథ ఏదైనా కనిపించినపుడు
ఒకే పాట మళ్లీ మళ్లీ పాడుకుంటున్నట్టు..
ఒకే కథ మళ్లీ మళ్లీ చదువుతుంటాను.
ఆ పదాలతోనే నేను, కథలోకి ప్రవేశిస్తాను
ఆ పాత్రల్లో చేరి ఊపిరి పీలుస్తాను
వాటి నిర్వేదాన్ని, నిరాశల్ని నేను అనుభవిస్తాను
అవి ఏదైనా బుద్ధి తక్కువ పని చేయబోతే,
కోపంగా అరుస్తాను..
వాటితో పాటు నేనూ ఏడుస్తాను.
కాసేపటికి వాటితే పాటే మళ్లీ నవ్వుతాను-

చదవడమంటే నాకు -
ఒక మంచి స్నేహితుడితో గడిపినట్టుంటుంది !
పుస్తకం - ఒక మంచి మిత్రుడు!
అయితే ఆ అనుభూతిని ఆ స్థాయిలో
అందించే పుస్తకాలు చాలా ఉండవు!
జాగ్రత్తగా ఎన్నిక చేసుకోవాలి!

- డాక్టర్ దేవరాజు మహారాజు

ఎవరీ ఉత్తరభారత పెరియార్-లలైసింగ్?



డాక్టర్ దేవరాజు మహారాజు

ద్రవిడోద్యమ నాయకుడు, సంఘసంస్కర్త ఇ.వి.రామసామి పెరియార్ 'కీమాయణాన్ని' తొలిసారి 'సచ్చీ రామాయణ్' శీర్షికతో హిందీలోకి అనువదించిన రచయిత లలైసింగ్ యాదవ్. తమిళనాడు, తిరుచురాపల్లి జిల్లా, పోస్ట్ పుత్తూరు-మాలిగాయి గ్రామవాసి "రామాయణ్ పాఠ్ థిరంగల్" అనే పుస్తకం రచించి ప్రచురించారు. ఇది వాల్మీకి రామాయణానికి పెరియార్ రామసామి చేసిన సమీక్ష. దీని ఇంగ్లీషు అనువాదాన్ని "ద రామాయణ ఎ ట్రూ రీడింగ్" శీర్షికతో రేషనలిస్ట్ పబ్లికేషన్, తమిళనాడు-2 వారు 1951లో ప్రచురించారు. దీని ఆధారంగా కాన్పూర్ జిల్లా, పోస్ట్: ఝిఝక్ గ్రామం: కఠారా వాసి చౌదరీ లలైసింగ్ యాదవ్ తొలిసారి హిందీలోకి అనువదించి, 1 అక్టోబర్ 1968 న ప్రచురించాడు. ఇది మూల్ నివాసి ప్రచార్ ప్రసార్ కేంద్రం ప్రచురణగా వెలువడింది. ఆ స్క్రిప్టు చూసి యు.పి. నుండి ఢిల్లీ దాకా ఏ ప్రచురణకర్తా ముందుకు రాలేదు.

> వ్యక్తిగతంగా లలైసింగ్ జీవితాంతం దుఃఖమయమైన జీవితం గడపాల్సి వచ్చింది. 28వ యేట ఆయన భార్య దులారిదేవి చనిపోయింది. అప్పటికి అయనకు ఒక కూతురు-శకుంతల వృద్ధుడైన తండ్రిని చూసుకుంటూ. మరో వైపు చిన్న పిల్లలను పెంచుకుంటూ ఉద్యోగం చేస్తూ పోరాటాలు చేస్తూ ఉడడం ఎంత కష్టమో ఊహకే అందని విషయం! ఆయన 35వ యేట ఏడేళ్ళ కూతురు శకుంతల చనిపోయింది. తండ్రి అంతకు ముందే చనిపోయాడు. ఆ రకంగా కుటుంబంలో ఒంటరి వాడై పోయాడు. మళ్ళీపెళ్ళి చేసుకుని జీవితం పునరుద్ధరించుకోమని బంధుమిత్రులంతా చెప్పారు. కానీ, ఆయన అందుకు సమ్మతించలేదు. దృష్టి సమాజ ఉద్ధరణ మీద, మూఢ నమ్మకాల నిర్మూలన మీద, కొనసాగుతున్న వివక్ష మీద చెయ్యాల్సిన పోరాటాల మీద పెట్టి - జీవితం కొసాగించాడు.


మనువాదులు సృష్టించిన భయం అందుకు కారణం. అప్పుడాయన తన 15 ఎకరాల భూమి అమ్మి ఒక ప్రింటింగ్ ప్రెస్సే ప్రారంభించాడు. అందులో సచ్చీ రామాయణ్ ప్రచురించాడు. అయితే అది గొప్ప సంచలనమయ్యింది. హిందూ ధర్మ పరిరక్షకులమని భావించే వారంతా తమ ధార్మిక భావనలు దెబ్బతిన్నాయని పెద్దఎత్తున రోడ్డెక్కి ప్రదర్శనలిచ్చారు. వారి ఒత్తిడికి తలొగ్గిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, గజెట్ 20 డిసెంబర్ 1961న విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆ పుస్తకం హిందీ, ఇంగ్లీషు ప్రతుల్ని జప్తు చేసుకుంది. న్యాయం కోసం లలైసింగ్ అలహాబాదు హైకోర్టు తలుపు తట్టాడు.

ఈ పుస్తకం అధిక సంఖ్యాకులైన హిందువుల మనోభావాల్ని దెబ్బతీస్తోందనీ, శ్రీరాముడు, సీత జనకుడు వంటి వారంతా హిందూ దేవదేవతలని, వారిని తాము నిత్యం పూజిస్తుంటామని - అలాంటి వారి గురించి ఈ పుస్తకంలో నీచమైన వ్యాఖ్యానాలు ఉన్నాయనీ అందువల్ల, పుస్తకాన్ని నిషేధించడం అవసరమని ప్రభుత్వ లాయరు తన వాదన వినిపించాడు. లలైసింగ్ పక్షాన వాదించిన అడ్వొకేట్ బన్వారీలాల్ యాదవ్ 'సచ్చీ రామాయణ్' ఔన్నత్యాన్ని బలంగా వినిపించి, కేసును నెగ్గించారు. 19 జనవరి 1971న జస్టిస్ ఎ. కీర్తి వెలువరించిన తీర్పు - రెండు మూడు విషయాలు స్పష్టం చేసింది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంది కాబట్టి, మూల రచయిత పెరియార్ రామసామి తన అభిప్రాయాలు తెలియజేశారనీ, ఈ లలైసింగ్ కేవలం పెరియార్ పుస్తకాన్ని అనువదించాడని, ఇది అంత తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదని చెప్పింది. దానితో పాటు జప్తు చేసిన పుస్తకాల ప్రతులు తిరిగి ఇచ్చేయాలనీ, కోర్టు ఖర్చుల కింద లలైసింగ్ యాదవ్‌కు రూ.300 ఇవ్వాలని కూడా తీర్పు చెప్పింది. ఆ రోజుల్లో రూ. 300 పెద్ద మొత్తమే! బహుజన క్రాంతి నాయకుడైన లలైసింగ్ గెలిచి, మనువాదుల నోళ్ళు వారి చేతిలో కీలుబొమ్మగా మారిన ఆనాటి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారి నోరూ మూయించాడు. పెరియార్ ఇ.వి. రామసామి ఆలోచనల్ని జనంలోకి బాగా తీసుకుపోయినందుకు జనం లలైసింగ్‌ను 'ఉత్తర భారత పెరియార్' అని పిలుచుకున్నారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంతటితో ఆగి-తన గౌరవం కాపాడుకుంటే బాగుండేది. కానీ తను తీసుకున్న చర్యలకు విరుద్ధంగా తీర్పు వచ్చినందుకు కేసును మళ్ళీ సుప్రీంకోర్టుకు తీసుకెళ్ళింది. న్యాయమూర్తిని వి.ఆర్.కృష్ణ అయ్యార్ అధ్యక్షతన ముగ్గురు జడ్జీల ధర్మాసనం అక్కడ విచారణ జరిపింది. మిగతా ఇద్దరు పి. ఎన్. భగవతి, సయ్యద్ ముర్తాజా ఫజల్ అలీ. సుప్రీంకోర్టు 16 సెప్టెంబర్ 1976న పుస్తక రచయిత, ప్రచురణకర్త అయిన లలైసింగ్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించిది. అంటే - అలహాబాదు హైకోర్టు ఇచ్చిన తీర్పు సబబుగా ఉందని సుప్రీంకోర్టు అమోదముద్ర వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వాదనను తిప్పి కొట్టింది. పెరియార్ ఇ.వి. రామసామి భావజాలానికి బాగా ఆకర్షితుడైన లలైసింగ్, ఆయన నాయకర్‌ను వదిలేసిన విధంగా - ఈయన కులం గుర్తుగా ఉన్న యాదవ్‌ను వదిలేశాడు. కాన్పూర్ దగ్గర ఏదో ఒక చిన్న ఊళ్ళో ఉండేవాడు. పెద్దపెద్ద కోర్టుల లో ఏళ్ళకేళ్ళు పోరాడి కేసులు గెలుస్తూ, న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా తన చర్యను సమర్థించుకున్నందుకు సమాజం ఉలిక్కిపడింది. బ్రాహ్మణవాద ప్రభావంలో కొట్టుకుపోయి, ఇక అదే ప్రపంచమనుకుంటూ, మూఢనమ్మకాలలో ముక్కి మూలిగే బహుజనులంతా ఒక్కసారి కళ్ళు తెరిచారు. అందరి దృష్టి లలైసింగ్‌పై పడింది. ఎవరీ లలైసింగ్ యాదవ్? ఏమిటీ సచ్చీ రామాయణ్ -అని తెలుసుకోవడం ప్రారంభించాడు. క్రమంగా లలైసింగ్ దళిత, బహుజన నాయకుడిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా ఎదుగుతూ పెరియార్ రామసామి ధోరణిలో రచనలు చేయడం ప్రారంభించాడు. వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ అన్ని విషయాలలో అన్ని వేళలా సంఘర్షించడమే జీవితమన్నట్లుగా గడిపాడు.

చౌధరీ లలైసింగ్ యాదవ్ (1సెప్టెంబర్1911-7 ఫిబ్రవరి 1993) ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ దేహాత్ జిల్లాలో జిజక్ రైల్వే స్టేషన్ సమీపంలో కఠారా గ్రామంలో చౌధరీ గజ్జూసింగ్ యాదవ్, మూలాదేవి దంపతులకు జన్మించాడు. 1911లో దేశం ఒకవైపు బ్రిటీషు పాలనలో ఉంది. మరో వైపు మనువాదుల ఆధిపత్యంలో ఉంది. వీరిది ఆస్థిపాస్తులున్న సంపన్న కుటుంబమే, కానీ బ్రాహ్మణవాద ప్రభావం వల్ల సమాజంలో అణగిమణగి ఉండాల్సి వచ్చేది. శూద్రులయినందువల్ల ఆ గ్రామంలో చదువుకునే అవకాశం ఉండేది కాదు. ఇష్టమైన బట్టలు, వస్తువులు కొనుక్కోవడానికి లేదు. అత్యంత సాధారణ జీవితం గడపాల్సి వచ్చేది. ఆ రోజుల్లో శూద్రుల స్థాయి ఎలా ఉండేదో ఒక సంఘటన చూద్దాం! ఊళ్ళో ఎవరి ఇంట్లో పెళ్ళయినా, మహిళలంతా పెళ్ళి ఇంటికి వెళ్ళి పెండ్లి పనుల్లో సహాయ పడేవారు. ఒకసారి ఒక అగ్రవర్ణం వారి పెండ్లి పనులు చేయడానికి లలైసింగ్ తల్లి మూలాదేవి వెళ్ళింది. బయట ఉండి బయటి పనులు చేయకుండా తనకు వంట బాగా వచ్చు గనక, నేరుగా వంటశాలకు వెళ్ళింది. అక్కడ ఉన్న అగ్రశ్రేణి మహిళలంతా మూలాదేవిని అవహేళన చేశారు. శూద్ర స్థాయి మరిచి. అగ్రవర్ణంలో కలవడానికి వేసిన ఎత్తుగడలని నిందలు వేశారు. నానామాటలు అన్నారు. సున్నిత మనస్కురాలైన మూలాదేవి అవమానం భరించలేక నిలువునా కుప్పగూలింది. అగ్రవర్ణ మహిళలు అక్కడి నుండి వెళ్ళిపోయి నిరసన వ్యక్తం చేశారు. తేరుకున్న మూలాదేవి పరుగు పరుగున ఇంటికి వెళ్ళింది. వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ఆత్మస్థైర్యాన్ని తాము తమ పుత్రుడికివ్వాలని ఆ రోజే ఆ దంపతులు నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత కొంతకాలానికే 1925లో మూలాదేవి గుండె ఆగి చనిపోయింది. అప్పటికి లలైసింగ్ వయసు 14 ఏళ్ళు. తనూ-తండ్రి గజ్జూసింగ్ -ఇంట్లో ఇద్దరు మగవాళ్ళు మాత్రమే మిగిలారు. ఒకరికి తల్లి లేక, మరోకరికి భార్య లేక వారి జీవితాలు దుర్భరమై పొయ్యాయి.

గజ్జూసింగ్ అభ్యుదయ భావాలు గలవాడు గనుక తన కొ



> లలైసింగ్ ఆ పద్ధతిని ఎదిరించాడు. పై అధికారులకు అది క్రమశిక్షణా రాహిత్యంగా అనిపించి సస్పెండ్ చేశారు. పైనున్న ఒక బ్రిటీషు అధికారి అసలు విషయం తెలుసుకుందామని లలైసింగ్‌ను పిలిపించుకుని విచారించాడు. బయట సమాజంలో ఉన్న అమానవీయ విధానాలు పోలీసు - మిలట్రీ శాఖలలో కూడా ఉన్నాయని లలైసింగ్ వివరణ ఇచ్చుకున్నాడు. వివక్ష వికృతత్వాన్ని అర్థం చేసుకున్న ఆ బ్రిటీష్ అధికారి అందరూ సమానులే అని ప్రకటించాడు. పైగా లలైసింగ్ యాదవ్‌కు ప్రమోషన్ ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఇలాంటి అవకతవకల మీదే లలైసింగ్ తర్వాత కాలంలో 'సిపాయి క తబాహీ' అనే చిన్న పుస్తకం రాశాడు. ఉధృతంగా సాగుతున్న భారతదేశ స్వాతంత్ర్యానికి మద్దతు ప్రకటించాడు. బ్రిటీషు ఉద్యోగిగా ఉంటూ అలా చేయడం వల్ల 5 ఏళ్ళు జైలు శిక్ష పడింది. ఆ రకంగా స్వాతంత్ర్యయోధుడిగా చరిత్రలో నిలిచాడు.

డుకు విద్యావంతుడు కావాలనీ, సంఘసంస్కర్తగా మారాలనీ కలలుగనే వాడు. తన పరిధిలో తాను కొన్ని దురాచారాలకు ఎదురు తిరిగేవాడు. ఆ రోజుల్లో శూద్రులయిన గర్భిణీ మహిళలు ప్రసవ సమయంలో ఊరికి కొన్ని మైళ్ళ దూరంలో ప్రసవించి, తల్లీ బిడ్డలు అక్కడే స్నానాలు ముగించుకుని, ఊళ్లోకి రావల్సి వచ్చేది. అంటు, ముట్టు, దోషం గ్రామానికి అరిష్టం - వంటి మాటలు చెప్పి బ్రాహ్మణవాదులు శూద్రుల్ని అలా రాచిరంపాన పెట్టేవారు. బ్రిటీష్ పాలకుల పెత్తనం కన్నా, ఊళ్ళలో వీరి కట్టుబాట్లు పరమ నికృష్టంగా ఉండేవి. అలాంటి నిబంధనపై గజ్జూసింగ్ తిరుగుబాటు చేశాడు. తన లాంటి వారిని కూడగట్టుకుని, దుడ్డకర్రలు సిద్ధంగా పెట్టుకుని, అభ్యంతరం చెప్పడానికి వచ్చిన మనువాదుల్ని బెదిరించి, పరుగెత్తించాడు. ఒక మహిళ హాయిగా ఊళ్ళో తన ఇంట్లో బిడ్డను కనే విధంగా చేయగలిగాడు. అప్పటి నుండి ఆ ఊళ్ళో గర్భిణీ స్త్రీల సమస్య పరిష్కారమైంది. బాల్యంలో ఇలాంటి సంఘటనలు చూసిన లలైసింగ్ సమాజంలో సవరించవల్సిన సమస్యలు చాలా ఉన్నాయని గ్రహిస్తూ వచ్చాడు. తండ్రి ప్రోత్సాహానికి తోడు, తనకు కూడా ఆసక్తి ఉండడం వల్ల శ్రద్ధ వివాహం మీద కాకుండా చదువు మీద పెట్టాడు. దేశంలో బాల్యవివాహాలు ఉధృతంగా జరుగుతున్న రోజులవి. లలైసింగ్, అందరిలా పెండ్లి చేసుకోకుండా 17ఏళ్ళ వయసులో స్కూలు ఫైనల్ పూర్తి చేశాడు. 18వ యేట ఫారెస్ట్ గార్డ్‌గా ఉద్యోగంలో చేరాడు. ఆ తర్వాత 20వ యేట దులారిదేవిని పెండ్లి చేసుకున్నాడు. పెండ్లి చేసుకున్న కొన్ని నెలలకే, గ్వాలియర్‌లో పారామిలట్రీ ఫోర్స్‌లో కానిస్టేబుల్‌గా కొత్త ఉద్యోగంలో చేరాడు. అక్కడ కూడా అసమానతలు, వివక్షా ఉన్న సంగతి గ్రహించి తిరుగుబాటు చేశాడు. ఒకే ఉద్యోగంలో ఉన్నప్పుడు అందరూ సమానులే కదా? కానీ, స్నానం చేసేచోట, భోజనం చేసేచోట ప్రతి విషయంలోనూ మనువాద ఆధిపత్యం కనిపించేది. అగ్రవర్ణాలకి చెందిన కానిస్టేబుళ్ళు పైన స్నానం చేస్తే-వారు స్నానం చేసిన నీరు కిందకి పారినపుడు, ఆ నీళ్ళలో శూద్ర-నిమ్నకులాల కానిస్టేబుళ్ల స్నానాలు చేయాల్సి వచ్చేది.

లలైసింగ్ ఆ పద్ధతిని ఎదిరించాడు. పై అధికారులకు అది క్రమశిక్షణా రాహిత్యంగా అనిపించి సస్పెండ్ చేశారు. పైనున్న ఒక బ్రిటీషు అధికారి అసలు విషయం తెలుసుకుందామని లలైసింగ్‌ను పిలిపించుకుని విచారించాడు. బయట సమాజంలో ఉన్న అమానవీయ విధానాలు పోలీసు - మిలట్రీ శాఖలలో కూడా ఉన్నాయని లలైసింగ్ వివరణ ఇచ్చుకున్నాడు. వివక్ష వికృతత్వాన్ని అర్థం చేసుకున్న ఆ బ్రిటీష్ అధికారి అందరూ సమానులే అని ప్రకటించాడు. పైగా లలైసింగ్ యాదవ్‌కు ప్రమోషన్ ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఇలాంటి అవకతవకల మీదే లలైసింగ్ తర్వాత కాలంలో 'సిపాయి క తబాహీ' అనే చిన్న పుస్తకం రాశాడు. ఉధృతంగా సాగుతున్న భారతదేశ స్వాతంత్ర్యానికి మద్దతు ప్రకటించాడు. బ్రిటీషు ఉద్యోగిగా ఉంటూ అలా చేయడం వల్ల 5 ఏళ్ళు జైలు శిక్ష పడింది. ఆ రకంగా స్వాతంత్ర్యయోధుడిగా చరిత్రలో నిలిచాడు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి లలైసింగ్ శిక్ష ఇంకా సంవత్సరం కూడా పూర్తికాలేదు. మిగతా శిక్ష పూర్తి కాకుండానే స్వతంత్ర భారతంలో విడుదలై బయటికొచ్చాడు. లలైసింగ్ జీవితంలో ఒకే సమయంలో రెండు పోరాటాలు చేశాడు. ఒకటి - బ్రిటీష్ వారితో పోరాటం! మరొకటి పెరియర్ రామసామి. డా.బి.ఆర్. అంబేద్కర్‌ల అనుయాయిగా బ్రాహ్మణవాదులతో పోరాటం!!

వ్యక్తిగతంగా లలైసింగ్ జీవితాంతం దుఃఖమయమైన జీవితం గడపాల్సి వచ్చింది. 28వ యేట ఆయన భార్య దులారిదేవి చనిపోయింది. అప్పటికి అయనకు ఒక కూతురు-శకుంతల వృద్ధుడైన తండ్రిని చూసుకుంటూ మరోవైపు చిన్న పిల్లలను పెంచుకుంటూ ఉద్యోగం చేస్తూ పోరాటాలు చేస్తూ ఉడడం ఎంత కష్టమో ఊహకే అందని విషయం! ఆయన 35వ యేట ఏడేళ్ళ కూతురు శకుంతల చనిపోయింది. తండ్రి అంతకు ముందే చనిపోయాడు. ఆ రకంగా కుటుంబంలో ఒంటరివాడై పోయాడు. మళ్ళీ పెళ్ళి చేసుకుని జీవితం పునరుద్ధరించుకోమని బంధు మిత్రులంతా చెప్పారు. కానీ, ఆయన అందుకు సమ్మతించలేదు. దృష్టి సమాజ ఉద్ధరణ మీద, మూఢ నమ్మకాల నిర్మూలన మీద, కొనసాగుతున్న వివక్ష మీద చెయ్యాల్సిన పోరాటాల మీద పెట్టి- జీవితం కొసాగించాడు. వీటికి అదనంగా "సచ్చీ రామాయణ్ కేసు" హైకోర్టు సుప్రీంకోర్టులలో ఏళ్ళకేళ్లు ఎదుర్కోవడం మామూలు విషయం కాదు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాగ్‌పూర్‌లో 14 అక్టోబర్ 1956 బౌద్ధం స్వీకరించిన రోజునే ఆయనతో పాటుగా తను కూడా బౌద్ధం స్వీకరించాలని లలైసింగ్ అనుకున్నాడు. కానీ, టి.బి వ్యాధి వల్ల ప్రయాణం చేయలేక, ఆ రోజు అక్కడికి చేరుకోలేకపోయాడు. అయితే అంబేద్కర్ ఏ బౌద్ధ బిక్షువుతో దీక్ష తీసుకున్నారో మళ్ళీ అదే బౌద్ధ బిక్షువు భంతే చంద్రమణితో మరి కొంతకాలానికి బౌద్ధం తీసుకుని లలైసింగ్ బౌద్ధగా మారిపోయాడు.

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత,
విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్ నుంచి)

భావ ప్రకటన గొంతునులిమే బిల్లు

భావ ప్రకటనా స్వేచ్ఛను నియంత్రించడానికి, దాని గొంతు నులిమివేయడానికి మోడీ ప్రభుత్వం తీసుకువచ్చినదే బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (నియంత్రణ) బిల్లు, 2023. దీనిపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ ముసాయిదా ప్రతిని 2023 నవంబరులో అందరికీ పంపిణీ చేశారు. దాదాపు మూడు దశాబ్దాలుగా అమలులో వున్న కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ రెగ్యులేషన్ యాక్ట్, 1995 స్థానంలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందుగా, టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023, అంతకు ముందు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మధ్యవర్తి మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నిబంధనావళి) నిబంధనలు, 2021లను ప్రభుత్వం తీసుకువచ్చింది. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందన్న కారణాలతో వీటిల్లో చివరిదానిపై ఇప్పటికే బాంబే, మద్రాసు హైకోర్టులు స్టే విధించాయి. వాస్తవానికి, ఐ.టి నిబంధనలు, 2021 మాదిరిగానే అలాంటి నిబంధనలనే తీసుకురావాలని బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ బిల్లు కూడా కోరుతోంది. ఈ చట్టాలు, నిబంధనలన్నీ కూడా ఒకే ఉమ్మడి అంశంతో రూపొందుతున్నాయి. విస్తరిస్తున్న మీడియా, డిజిటల్ డేటాపై ప్రభుత్వ నియంత్రణను పెంచడం, అస్పష్టంగా నిర్వచించబడే ప్రాతిపదికలపై ప్రసారాలను నిలిపివేయడానికి లేదా శిక్షించడానికి నిరంకుశ అధికారాలను పెంచడమన్నది ఆ ఉమ్మడి అంశం సారాంశంగా వుంది. టెలివిజన్ చానెళ్లు, చిత్రాల నుండి ఒటిటి వేదికలు, స్వతంత్ర యూ ట్యూబ్ చానెళ్ళ వరకు అన్ని రకాల మీడియాపై ప్రభుత్వ అదుపు, నియంత్రణను విస్తరించేందుకు సెన్సార్‌షిప్‌ను అందించే నిబంధనావళిని బ్రాడ్‌కాస్టింగ్ బిల్లు అందిస్తోంది. నియంత్రణా నిబంధనలను క్రమబద్ధీకరిస్తూ, హేతుబద్ధం చేసే పేరుతో అన్ని రకాల ప్రసారాలపై-అది టి.వి లేదా ఇంటర్‌నెట్ ఏదైనా కానీ, నిరంకుశ నియంత్రణా అధికారాల కోసం, శిక్షలు విధించడానికి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించారు.

వాట్సాప్, టెలిగ్రామ్, సిగల్ మెసేజింగ్ సర్వీసెస్ వంటి సామాజిక మాధ్యమాల వేదికలను కూడా కలుపుకునేందుకు సెన్సార్‌షిప్ సరిహద్దులను విస్తరించేందుకు కూడా ఈ బిల్లు ప్రాతిపదిక కల్పిస్తోంది. బిల్లులో అందచేసిన నిర్వచనాలను ఒకసారి పరిశీలించినట్లైతే ఈ బిల్లు ఉద్దేశ్యపూర్వక నిరంకుశ స్వభావం బహిర్గతమవుతున్నది. ఉదాహరణకు, ఏదైనా ఆడియో, విజువల్ లేదా ఆడియో-విజువల్ సమాచారం, సైన్, సిగల్స్, రాతలు, చిత్రాలు బ్రాడ్‌కాస్టింగ్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి ప్రసారమైతే వాటిని 'కార్యక్రమాలు'గా సెక్షన్ 1(డిడి) నిర్వచిస్తోంది. వార్తలైనా, కరెంట్ అఫైర్స్ కార్యక్రమమైనా వాటిమీద కూడా దృష్టి సారిస్తారు. అవి కూడా నిబంధనావళికి కట్టుబడి వుండాల్సిందే. స్మార్ట్‌ఫోన్‌పై సందేశాలు లేదా కార్టూన్‌లు పంపేవారితో సహా అన్ని ఇంటర్‌నెట్, మీడియా వినియోగదారులు ఇందుకు బాధ్యులవుతారు. స్వతంత్ర యూట్యూబ్ జర్నలిస్టులు, వార్తా విశ్లేషకులు, డిజిటల్ వార్తా వెబ్‌సైట్‌లన్నింటికి వ్యతిరేకంగా పనిచేయడానికి ఈ బిల్లు ఒక సాధనంగా మారుతుంది. సైట్‌లు, యూట్యూబ్ చానెళ్ళను సబ్‌స్క్రైబ్ చేసుకునేవారిపై కూడా నిఘా వుంటుంది. సోషల్ మీడియా మధ్యవర్తుల నిర్వచనాలు దాదాపు ఐ.టి రూల్స్‌లో వాటిలాగే వున్నాయి. అన్ని బ్రాడ్‌కాస్టర్లు కూడా తమ సబ్‌స్క్రైబర్ల డేటాను క్రమం తప్పకుండా ప్రభుత్వానికి అందచేయాల్సిన అవసరం వుంది. ఆ రకంగా వారందరి గోప్యత గాలికి ఎగిరిపోయినట్లే. సమాచార సమీక్షా కమిటీ (కంటెంట్ ఎవాల్యుయేషన్ కమిటీ-సిఇసి)తో సమాచారాన్ని ముందుగా సర్టిఫై చేయించుకోవాలని బిల్లు కోరుతోంది. ఈ కమిటీలో ఎంతమంది సభ్యులుంటారు, ఎంత మంది వుంటే కోరం అనేది ప్రభుత్వం నిర్ధారిస్తుంది.

ఈ చట్టం ఉల్లంఘించబడుతోందని ఆథరైజ్డ్ (అధికారం పొందిన) అధికారి ఎవరైనా విశ్వసిస్తే వెంటనే సంబంధిత పరికరాలను స్వాధీనం చేసుకుని, జప్తు చేసుకోవచ్చని బిల్లు పేర్కొంటోంది. అలాగే, దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను, భద్రతను పరిరక్షించేందుకు, ఇతర దేశాలతో స్నేహ సంబంధాలు కాపాడేందుకు, శాంతి భద్రతలు, పరువు మర్యాదలు, నైతికత వంటి వాటిని కాపాడేందుకు ఏ కార్యక్రమం ప్రసారాన్నైనా ఆథరైజ్డ్ అధికారి నిషేధించవచ్చు. ఈ అస్పష్టమైన, ముసుగు కప్పిన అధికారాలతో అడ్డూ అదుపు లేని ప్రభుత్వ సెన్సార్‌షిప్ అమలవుతుంది. అన్నింటికంటే మిన్నగా, కార్యక్రమ నిబంధనావళి, వాణిజ్య నిబంధనావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను విచారించేందుకు, కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు బ్రాడ్‌కాస్టింగ్ అడ్వయిజరీ కౌన్సిల్ (బిఎసి)ని ఏర్పాటు చేయాలని ఈ బిల్లు పేర్కొంటోంది. ఈ కౌన్సిల్‌లో అందరూ ప్రభుత్వం నియమించిన వారే వుంటారు. ఈ ఉన్నత సంస్థ స్వతంత్రంగా పరిశీలన చేస్తుందా, స్వతంత్ర తీర్పు ఇస్తుందా లేదా అన్నది సందేహాస్పదంగా వుంది. పైన పేర్కొన్న రెండు నిబంధనావళులకు అనుగుణంగా లేవని భావించినట్లైతే ఏ కార్యక్రమాన్నయినా కేంద్ర ప్రభుత్వం నియంత్రించవచ్చు లేదా ప్రసారానికి నిషేధించవచ్చని బిల్లు పేర్కొంటోంది. ప్రస్తుతం ఈ నిబంధనావళుల వివరాలు స్పష్టంగా లేవు. భావ ప్రకటనా స్వేచ్ఛకు, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు అతి పెద్ద ముప్పుల్లో ఒకటి కార్పొరేట్ల చేతుల్లో మీడియా కేంద్రీకృతమై పోవడం. ఒకపక్క దీనికి సంబంధించి పూర్తిగా మౌనం పాటిస్తూనే, తమకు ముప్పుగా పరిణమించే సమాచారాన్ని అడ్డుకోవడానికి మాత్రమే ఈ మొత్తం ప్రక్రియ అంతా ఉద్దేశించబడిందనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు.

ఇతర చట్టాల విషయంలో జరిగిన విధంగానే, ఈ ముసాయిదా బిల్లుకు కూడా నిపుణులు, సంబంధిత పక్షాలు, ప్రజలు పంపించే వ్యాఖ్యలను, అభిప్రాయాలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసే అవకాశం వుంది. బిల్లును చట్టంగా మార్చేందుకు అవసరమైన క్రమాన్ని మొదలు పెడతారు. దీని రాజ్యాంగ చెల్లుబాటును కోర్టుల్లో సవాలు చేయడానికి, ఫలితంగా వాటిపై ఆంక్షలు విధించడం లేదా మొత్తంగా రద్దు చేసేందుకు దారి తీసే అవకాశాలు కూడా లేకపోలేదు.




> నిపుణుల, సామాన్య వినియోగదారుల అభిప్రాయాలకు చెవి ఒగ్గి, రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలకు కట్టుబడి ఈ బిల్లును మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకుంటే మంచిది. భిన్నమైన అభిప్రాయాలు, ఆలోచనలు ప్రజాస్వామ్యంలో కీలకమని ఆమోదించడం అవసరం. అయితే, అసమ్మతి వాణి, వైవిధ్యమైన అభిప్రాయాల వల్ల రాజకీయాధికారంపై అది కూడా కొద్ది నెలల వ్యవధిలో సార్వత్రిక ఎన్నికలు వున్న తరుణంలో తనకు గల పట్టు తుడిచిపెట్టుకు పోగలదని పాలక బీజేపీ, మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తోంది. అందువల్లే, బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ బిల్లు వంటి చట్టాలను తీసుకురావడానికే మొగ్గు చూపుతోంది.

నిపుణుల, సామాన్య వినియోగదారుల అభిప్రాయాలకు చెవి ఒగ్గి, రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలకు కట్టుబడి ఈ బిల్లును మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకుంటే మంచిది. భిన్నమైన అభిప్రాయాలు, ఆలోచనలు ప్రజాస్వామ్యంలో కీలకమని ఆమోదించడం అవసరం. అయితే, అసమ్మతి వాణి, వైవిధ్యమైన అభిప్రాయాల వల్ల రాజకీయాధికారంపై అది కూడా కొద్ది నెలల వ్యవధిలో సార్వత్రిక ఎన్నికలు వున్న తరుణంలో తనకు గల పట్టు తుడిచిపెట్టుకుపోగలదని పాలక బీజేపీ, మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తోంది. అందువల్లే, బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ బిల్లు వంటి చట్టాలను తీసుకురావడానికే మొగ్గు చూపుతోంది. ప్రస్తుతమున్న చట్టాలను ఉపయోగించి కూడా స్వతంత్ర మీడియా సంస్థల్లో, కంటెంట్ క్రియేటర్లల్లో ఒక రకమైన భయాందోళనలను ఈ ప్రభుత్వం సృష్టిస్తోంది. అనేకమంది జర్నలిస్టులను జైళ్లలో పెడుతోంది. తప్పుడు కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారి కంటెంట్‌ను ప్రచురించకుండా లేదా ప్రసారం కానివ్వకుండా అడ్డుకుంటోంది. ఈ పాలకపార్టీ దాని హంగుదారులైన సంఘ్‌పరివార్ అనుబంధ సంఘాలు, సత్యం కోసం పోరాడే నిరసనకారుల గొంతులు నొక్కేందుకు వీధిగూండాలుగా, ట్రోలర్లుగా విరుచుకుపడుతున్నాయి. ఈ నిగూఢ శక్తుల విలయ విహారం నేపథ్యంలో చూస్తే నిరసనను, ధిక్కారాన్ని పీక నులిమే క్రూర ప్రయత్నమే ప్రసారబిల్లుని స్పష్టమవుతుంది. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే అన్ని ప్రజాతంత్ర శక్తులు ఏకమై కలిసికట్టుగా దీనిపై పోరాడాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

పుస్తకాల జాతర వచ్చేసింది..



నేటి నుంచి హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్

- 11 రోజులపాటు నిర్వహణ
- 365 స్టాల్స్‌లో 3లక్షల పుస్తకాలు
- కొలువుదీరనున్న వేలాది గ్రంథాలు, కొత్త పుస్తకాలు
- అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పుస్తక ప్రియులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న పుస్తకాల పండుగ వచ్చేసింది. ఇది పుస్తకాల రుతువు. నేటి నుంచి ప్రారంభం కానున్న 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన 11రోజుల పాటు నగరవాసులను అలరించనుంది. వందలాది స్టాళ్లు, లక్షలాది పుస్తకాలు, ఆవిష్కరణలు, ఉపన్యాసాలు, మిత్రుల కరచాలనాలు, నాలుగు మాటలు.. వేడివేడి ఛాయ్ కబుర్లు, ఇది ఈ రుతువు ప్రత్యేకత. సాహిత్యానికి ఎల్లలు లేవు. భక్తి నుంచి విప్లవం దాకా అన్నీ ఆ సముంద్రలోని అలలే. ప్రతి మనిషి తమ అభిరుచి, ఆసక్తి మేరకు పుస్తకాలను ఒకచోట ఎంపిక చేసుకునే అవకాశం ఇది.

హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్ గతం కంటే భిన్నంగా పుస్తక ప్రియులను మరింత ఆకట్టుకునేలా నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 365 స్టాళ్లతో పుస్తక ప్రదర్శన ఉంటుంది. అందులో జనరల్, ఇంగ్లీషుకు సంబంధించి 214, తెలుగు భాషకు సంబంధించి 115, స్టేషనరీ, హిందీ, ప్రభుత్వం, మీడియా స్టాల్స్ 36, రచయితలకు 6 స్టాల్స్ ఉండనున్నాయి. ఈ బుక్ ఫెయిర్‌కు ఢిల్లీ, ముంబయి, మద్రాస్, విజయవాడ తదితర రాజధానుల నుంచి వివిధ పబ్లిషర్స్ ప్రచురించిన అన్ని భాషలలోని పుస్తకాలను ప్రదర్శనకు ఉంచనున్నారు. తెలుగు హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఇంగ్లీష్ తదితర భాషలలో పుస్తకాలు అందుబాటులో ఉంటాయి.

తక్కువ ఖర్చుతో ఆవిష్కరణలకు అవకాశం..

ఈ బుక్ ఫెయిర్‌లో కొత్త రచయితలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకున్నారు. పుస్తక ఆవిష్కరణలకు గతం కంటే తక్కువ ఖర్చుతో వేదికను అందిస్తున్నారు. గతంలో రూ.3 వేలు ఉంటే ఈసారి రూ.1500 తగ్గించడం విశేషం. అలాగే రచయితల ఆర్థిక స్థోమత లేకపోయినా వారి పుస్తకాలను ప్రమోట్ చేయడం, విక్రయించి వారిని ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. ఈ ప్రదర్శనలో చిన్న రచయితలకు పది రోజులకుగాను అతి తక్కువ ఖర్చుతో స్టాల్స్ ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. దేశంలో ఏ పుస్తక ప్రదర్శనలో కూడా ఇలాంటి సౌకర్యం లేదు. అంతేగాక 10తేదీ నుంచి 18 వరకు వివిధ రకాల సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పిల్లల్లో పుస్తక పఠనాభిలాషను పెంపొందించడానికి ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ప్రదర్శన వేళలు ఇలా..

11రోజుల పాటు జరిగే హైదరాబాద్ బుక్ ఫెయిర్ శుక్రవారం నుంచి సోమవారం వరకు రోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు కొనసాగనుంది. శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9గంటల వరకు కొనసాగనుంది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, జర్నలిస్టులకు ప్రవేశం ఉచితం. కాబట్టి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాల తమ విద్యార్థులను ఈ బుక్ ఫెయిర్‌ను సందర్శించే విధంగా చొరవ తీసుకోవాలి.

పుస్తకం జీవిత వికాసం

ఆర్ వాసు, కార్యదర్శి, హైదరాబాద్ బుక్ ఫెయిర్



పుస్తకాలు చదవడం ద్వారా జీవితం వికసిస్తుంది. హైదరాబాద్ బుక్ ఫెయిర్-2024లో భాగస్వాములవుతున్నందుకు సంతోషంగా ఉంది. 36వ జాతీయ పుస్తక ప్రదర్శనకు అంతా సిద్ధం చేశాం. ఈ పుస్తక మహోత్సవాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం సాయంత్రం 5గంటలకు ప్రారంభించనున్నారు. 365కుపైగా స్టాల్స్‌లో తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సుమారు 3లక్షల గ్రంథాలు, పుస్తకాలు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పుస్తకాలు ఈ బుక్ ఫెయిర్‌లో కొలువుదీరనున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, కవులు, రచయితలు, కళాకారులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.పుస్తక ప్రియులకు ఎలాంటి ఇబ్బంది లు లేకుండా తాగునీటి వసతి, ఇతర ఏర్పాట్లు చేశాం. స్టాల్స్ నిర్వహకులకు ప్రతిరోజూ సాయంత్రం స్నాక్స్ అందించనున్నాం. ఈ పుస్తక ప్రదర్శన ప్రాంగణానికి గద్దర్, వేదికకు రవ్వా శ్రీహరి, ద్వారానికి ఉర్దూ దినపత్రిక సియాసత్ మాజీ ఎండీ జహీరొద్దీన్ అలీ ఖాన్, మరో ద్వారానికి ఈనాడు మాజీ విలేకరి నర్సింగ్‌రావు పేరును పెడుతున్నాం. పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో తెలంగాణ అమర వీరుల స్మారకస్థూపాన్ని, గద్దర్ ఫొటోతో సెల్ఫీ దిగేందుకు ఏర్పాట్లు చేశాం.

కేంద్ర బడ్జెట్ పేదలకు మరణ శాసనం

- మసి పూసి మారేడు కాయ చేశారు
- సంక్షేమానికి క్రమంగా నిధులు తగ్గించే కుట్ర : తాత్కాలిక బడ్జెట్, స్వరూప, స్వభావాలుపై రౌండ్ టేబుల్‌లో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

" కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మసి పూసి మారేడు కాయ చేసే విధంగా ఉంది. దీర్ఘకాలంలో ప్రయివేటు రంగానికి పెద్దఎత్తున లబ్ది చేకూర్చడం, క్రమంగా ప్రజాసంక్షేమానికి నిధులు తగ్గించడం లాంటి తీవ్రమైన చర్యలకు పాల్పడ్డారు. పైకి కనపడకుండా పేదలకు మరణ శాసనం రాసే విధంగా ఈ బడ్జెట్‌ను బీజేపీ ప్రభుత్వం తయారు చేసింది" అని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. "కేంద్ర తాత్కాలిక బడ్జెట్ ,స్వరూప స్వభావాలు" అనే అంశంపై గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త పీఎస్ఎన్ రావు మాట్లాడుతూ గతంలో ప్రణాళికా బద్ధంగా, ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి, ప్రజలకు అర్థమయ్యేలా బడ్జెట్ ను రూపొందించే వారని తెలిపారు, బీజేపీ సర్కార్ వచ్చినప్పటి నుంచి బడ్జెట్ అనేది ప్రజలకు అర్థం కాని పదార్థమయిందని అన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడం వల్ల ఇందులో ఎలాంటి పన్నులు గాని, రాయితీలు గాని ఉండవని ఆర్థిక శాఖమంత్రి చెప్పినప్పటికి అంతర్గతంగా పేదలకు అన్యాయం చేసే విధంగా తయారు చేశారని అన్నారు. ఫిజికల్ డెఫ్త్ షీట్ (విత్త లోటును) 5.9గా నిర్ణయించి ఆ తర్వాత 5.8కి తగ్గించారని, ఆర్థిక సంవత్సరం చివరి వరకు దీన్ని 5.1కి తీసుకొచ్చే కుట్ర ఇందులో దాగుందని అన్నారు. క్రమంగా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడమంటే, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అన్ని సంక్షేమ రంగాలకు నిధుల్లో కోత పెట్టడమేనని అన్నారు. అంతర్జాతీయ రుణాల కోసం వారు చెప్పిన ఆర్థిక సంస్కరణలు అమలు చేసేందుకు వీలుగా పేదల కడుపు కొట్టే విధంగా ఈ బడ్జెట్‌ను తయారు చేశారని చెప్పారు. అలాగే రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాలను కేంద్రం అడ్డదార్లలో తగ్గిస్తోందని తెలిపారు. గ్రాస్ టాక్స్, నెట్ టాక్స్ వేస్తే రాష్ట్రాలకు నిర్దేశిత వాటాలు ఇవ్వాల్సి ఉంటుందనీ, సెస్, సర్ చార్జీల రూపేణా పన్నులు వేసి నేరుగా కేంద్రమే వసూలు చేసుకుంటోందని ఆందోళన వ్యక్త చేశారు. జీడీపీ పెరిగింది, పర్ క్యాపిటల్ పెరిగిందని లెక్కలు చెపుతూ, 10 శాతం ప్రజల పెరుగుదలను దేశ సగటు పెరుగుదలగా చూపిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని అన్నారు. వృద్ధి అంటే సమానత్వం, సామాజిక న్యాయం మాత్రమే అని గుర్తుంచుకోవాలని చెప్పారు. సారంపల్లి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో అసాంతం అవాస్తవాలు చెప్పారని అన్నారు. దేశంలో 25 కోట్ల మంది ప్రజలు బీపీఎల్ నుంచి ఏపీఎల్‌కు వచ్చారని అన్న మంత్రి రాబోయే ఐదేండ్ల వరకు దేశంలో ఉండే 80 కోట్ల మంది ప్రలజకు ఉచిత రేషన్ అందిస్తామని అనడాన్ని ఆయన తప్పు పట్టారు.

ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినప్పుడు ఇంతమందికి ఉచిత రేషన్ ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. అవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. అబ్బాస్ మాట్లాడుతూ ప్రయివేటు శక్తులకు మేలు చేసే విదంగా బడ్జెట్‌ను రపొందించారని విమర్శించారు. కార్పొరేట్ పన్నును 30 నుంచి 15 శాతానికి తగ్గించారని అన్నారు. వ్యవసాయ శాస్త్ర వేత్త అరిబండ ప్రసాద్ మాట్లాడుతూ ప్రయివేటు మార్కెట్ శక్తులకు లబ్ది చేకూరుస్తూ, పేదలకు అన్యాయం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. క్రమంగా వ్యవసాయం, విద్య, వైద్యం తదితర సంక్షేమ రంగాలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయకుమార్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్, కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి స్కైలాబు బాబు, తదితరులు పాల్గొన్నారు.

జగన్, చంద్రబాబు, పవన్ ఉద్యమిస్తే ..

- వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఎందుకు ఆగదు? : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ధర్నాలో నేతలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత ఎన్. చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఉద్యమిస్తే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఎందుకు ఆగదో చూద్దామని నేతలు అన్నారు. "విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి. వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణ, ప్రయివేటీకరణ ఆపాలి. ఇనుప ఖనిజం కేటాయించాలి. సెయిల్‌లో వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను విలీనం చేయాలి" అని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ మూడేళ్లుగా ఆందోళన చేస్తున్న కార్మిక వర్గానికి వందనాలు తెలిపారు. ఈ పోరాటం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే పరిమితం కాలేదని, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో భాగమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం శరవేగంగా ప్రయివేటీకరణ చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సష్టించినా పట్టువదలని విక్రమార్కునిలా ఎదురొడ్డి కార్మిక వర్గం పోరాడుతుందని, ఆ పోరాట ఫలితంగానే ఒక్క శాతం కూడా ప్రభుత్వం అమ్మలేకపోయిందని అన్నారు. ప్రాంతీయ వెనుకబాటుతనం, అసమానతలను పారదోలేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని, అందులో భాగంగానే పోరాట ఫలితంగా వెనుకబడిన ఉత్తరాంధ్రకు స్టీల్ ప్లాంట్ వచ్చిందని అన్నారు. అలాంటి స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తే ఎవరూ ఊరుకోరని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వల్లే సామాజిక న్యాయం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, వికలాంగ వర్గాలకు కొద్దోగొప్పో సామాజిక న్యాయం అందుతుందని తెలిపారు.

ఆ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం అమలు కావని అన్నారు. అందుకే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికల్లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను చేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతారా? లేదా? అని రాజకీయ పక్షాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జరిగే ఆందోళనకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం దేశం కోసం జరుగుతుందని, కానీ దేశ సంపదను అదానీకి అప్పగించాలని మోడీ సర్కార్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటానికి మద్దతుగా ఉంటామని అన్నారు.



అక్రమ నియామకాలను రద్దు చేయాలి : పీఆర్టీయూటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలో సీనియార్టీని పరిగణనలోకి తీసుకోకుండా నిబంధనలను పాటించకుండా అక్రమంగా ప్రాంతీయస్థాయి కోఆర్డినేటర్ల (ఆర్ఎల్సీ)ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని పీఆర్టీయూటీఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మైనార్టీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి ఐషా మస్రత్ ఖానంను గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌జీటీఏ అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. సీనియార్టీని పరిగణనలోకి తీసుకోకుండా పది మంది ఆర్ఎల్సీలను నియమించడం సమంజసం కాదని తెలిపారు. ఉమ్మడి సీనియార్టీ జాబితా రూపొందించి ఆ తర్వాత నియామకాలను చేపట్టాలని కోరారు. ఆ సొసైటీ కార్యదర్శి స్పందిస్తూ ఉత్తర్వులను త్వరలోనే సమీక్షించి తగు న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. నూతన నియామకాలకన్నా ముందు పదోన్నతులు, బదిలీలు కల్పించేందుకు, 317 జీవో సమస్యలను పరిష్కరిస్తామంటూ ఆమె సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌జీటీఏ నాయకులు ఉప్పు అశోక్, ఇ శ్రీనివాసాచారి, ఐ నిర్మలానందం, కె రామకృష్ణారెడ్డి, పి విద్యాసాగర్, పి విజయ్‌కుమార్, ఎం నాగేశ్వరరావు, బి హవిలారాణి, జి శైలజ, రేష్మాబేగం, షేక్ సుబాని తదితరులు పాల్గొన్నారు.

16న సమ్మెకు వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు

- ఎన్ఈపీని రద్దు చేయాలని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని వామపక్ష విద్యార్థి సంఘాలు విమర్శించాయి. ఈనెల 16న గ్రామీణ బంద్, సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం టి నాగరాజు (ఎస్ఎఫ్ఐ), పుట్ట లక్ష్మణ్ (ఏఐఎస్ఎఫ్), మహేష్ (పీడీఎస్‌యూ), రామకృష్ణ (పీడీఎస్‌యూ), విజయ్ (పీడీఎస్‌యూవీ), మల్లేష్ (ఏఐడీఎస్‌వో) ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు. విద్యాకాషాయీకరణ, ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తున్నదని తెలిపారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేలా నూతన విద్యావిధానాన్ని (ఎన్ఈపీ) తెచ్చిందని పేర్కొన్నారు. అది లోపాలపుట్ట అని తెలిపారు. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులివ్వకుండా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని పేర్కొన్నారు. ఎన్ఈపీ వల్ల దేశంలో 90 శాతం మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే హక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావ్యాపారీకరణ వల్ల ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ, మైనార్టీ విద్యార్థులు విద్యకు దూరమవుతారని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులుగా హిందూత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఈపీని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రజనీకాంత్, శంకర్, దిలీప్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాలపై కేంద్రం వివక్షత ఆపాలి

- రాష్ట్ర వ్యాప్తంగా కేరళ సంఘీభావ ధర్నాలు, ర్యాలీలు



నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్రాలు, కేరళ వామపక్ష ప్రభుత్వంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం సంఘీభావ కార్యక్రమాలు జరిగాయి. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన ర్యాలీలు తీశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పీఎస్ భవన్ నుంచి ఐబీ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నెహ్రూగంజి హమాలి ఆఫీసు నుంచి కేరళ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఎన్ఐఏ దాడులకు ప్రజాపంథా ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో వీక్షణం సంపాదకులు, రచయిత ఎన్ వేణుగోపాల్‌తోపాటు రవి శర్మ తదితరుల ఇండ్లలో ఎన్ఐఏ దాడులు నిర్వహించడాన్ని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామిక భావనలున్న వారిని, ప్రజా ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వారిని, రచయితలు, మేధావులను వేధించడానికి, నిర్బంధించడానికి ఎన్ఐఏను వాడుకుంటున్నదని తెలిపారు. విద్రోహ, విద్వేష శక్తులకు అండగా ఉంటూ ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం కట్టుబడ్డ వారిపై ఉక్కుపాదం మోపుతున్నదని విమర్శించారు. ఇది అన్యాయమనీ, ఎన్ఐఏ దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

సీఎంను కలిసిన పట్నం దంపతులు

- కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ప్రచారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రజలతో పట్టున్న నేత పట్నం మహేందర్‌రెడ్డి తన సతీమణి వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునితామహేందర్‌రెడ్డితో కలిసి గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో వారు తమ అనుచరులతో త్వరలోనే కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు ప్రచారం కొనసాగుతున్నది. తాండూరు నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని బీఆర్ఎస్ అగ్రనేతలు ప్రోత్సహిస్తూ..తమను తక్కువ చేస్తున్నారంటూ పట్నం దంపతులు మొదటినుంచి అధిష్టానంపై నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌పార్టీలో చేరుతారనే ప్రచారం జరిగింది. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్న ప్రస్తుత తరుణంలోనే పట్నం దంపతులు సీఎంను కలవటం తీవ్ర చర్చనీయాంశమవుతున్నది. మరో వైపు చేవెళ్ల పార్లమెంట్ టికెట్ ఇస్తేనే కాంగ్రెస్‌లో చేరుతానని మహేందర్‌రెడ్డి సీఎంకు చెప్పినట్టు తెలిసింది.

రూ12 వేలతో బతికేదెట్టా?

- కనీస వేతనాల జీవోలలో కొరవడిన శాస్త్రీయత
- 2021లో చెప్పిన బేసిక్ వేతనమే రూ.18,019
- ప్రస్తుత జీవోలలో దానికంటే తగ్గింపు
- వేతనాలకు డీఏ పాయింట్లు కలిపి పెంచినట్టు చిత్రీకరణ
- యాజమాన్యాలకు లబ్దిచేకూరేలా జీవోలు



నాలుగు రాళ్లు వెనుకేసుకోవడం దేవుడెరుగు..పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి అద్దెలు, ఇతరత్రా ఖర్చుల నేపథ్యంలో కోర్కెలన్నీ చంపుకుని ఓ చిన్న కుటుంబం(నలుగురు సభ్యులు) నెలంతా నెట్టుకురావాలంటే తక్కువలో తక్కువ రూ.26 వేలు అవసరం. రాష్ట్ర సర్కారు మాత్రం రూ.12 వేలుంటే చాలంటూ కనీస వేతనాల జీవోల(ప్రాథమిక నోటిఫికేషన్ల)ను విడుదల చేసింది. దాన్ని ప్రతిపాదించిన కార్మిక శాఖ అధికారులుగానీ..ఆమోద ముద్ర వేసిన సర్కారు పెద్దలుగానీ నెల కాదు..ఆ వేతనంతో కనీసం 10 రోజులైనా బతుకగలుగుతారా? అనే ప్రశ్న కార్మికవర్గం నుంచి వినిపిస్తున్నది. కార్మికులు అప్పులు చేసి బతికితే మాకేంటి? తిండి లేక చస్తే మాకేంటి? పరిశ్రమల యాజమాన్యాలకు అధిక లాభాలు గడించిపెట్టడమే తమ లక్ష్యం అన్నట్టుగా రాష్ట్ర సర్కారు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తున్నది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలేవైతేనేం పెట్టుబడి దారీ వర్గ ప్రయోజనాలే ముఖ్యమన్నట్టుగా ముందుకు పోతున్న తరుణంలో కార్మికవర్గం ఐక్యంగా పోరాటాల్లో కదలాల్సిన అవసరం ఆసన్నమైంది.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ ఏడాది జనవరి 29న రాష్ట్రంలో 74 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలకు సంబంధించి 74 ప్రాథమిక నోటిఫికేషన్లను (జీఓ నెం.50 నుండి 123 వరకు) రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. 60 రోజుల్లో తమ అభిప్రాయాలను తెలియజేయాలని కార్మిక సంఘాలకు, కార్మికులకు, యాజమాన్య సంఘాలకు సూచించింది. ఈ నోటిఫికేషన్‌లలో గతంలో ఉన్న వేతనాలకు మించి ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఎక్కడైనా ఉన్నదాని కంటే కొంత అదనంగా పెంచి కొత్తవేతనాలను ప్రతిపాదిస్తారు. ఈ ప్రాథమిక సూత్రాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టింది. ఇప్పటికే 2013, 2015లలో ప్రాథమిక నోటిఫికేషన్లు ఇచ్చి 2021 జూన్ 26, 30 తేదీల్లో ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఐదు రంగాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒకపక్క 2021 జూన్ 30న ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చిన జీ వో నెం. 21,22, 23,24, 25లను ఆరు వారాల్లో గెజిట్ చేయాలని 2022 సెప్టెంబర్ తొమ్మిదో తేదీన హైకోర్టు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినా, ఆ సర్కారు బుట్టదాఖలు చేసింది. కోర్టు ధిక్కరణ నేరం కింద హైకోర్టులో ఆ కేసు నడుస్తున్నది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి కూడా మళ్లీ ప్రాథమిక నోటిఫికేషన్లు విడుదల చేయడం చట్ట విరుద్ధం.

నైపుణ్యాల నిర్ధారణేది?

గతంలో ఇచ్చిన ఐదు నోటిఫికేషన్లలో అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీస్కిల్డ్-1, హైలీస్కిల్డ్-2, హైలీస్కిల్డ్-3, హైలీ స్కిల్డ్- 4 వరకు విభజించి నిర్దిష్టంగా ఏ పని ఏ కేటగిరీ కిందికి వస్తుందో పేర్కొన్నారు. వాటికి సంబంధించి కనీస వేతనాల సలహా మండలిలో చర్చించి 2013, 2017లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి యాజమాన్యాల, కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకొని సుమారు మూడు నాలుగేండ్ల పాటు సాగదీశారు. సుప్రీంకోర్టు తీర్పు, కనీస వేతన చట్టాన్ని పరిగణలోకి తీసుకొని ఉన్న దాంట్లో శాస్త్రీయంగా వేతనాన్ని వీడీఏ రేట్లు నిర్ణయించారు. ఈ 5 నోటిఫికేషన్లలో విడిఎ రేటు పాయింటుకి అన్‌స్కిల్డ్‌కి రూ.12, సెమీస్కిల్డ్ వర్కర్‌కి రూ.14.41 పైసలు, స్కిల్డ్ వర్కర్‌కి రూ.16.28 పైసలు, హైలీస్కిల్డ్‌లో నైపుణ్యాలను బట్టి రూ.18.93 పైసల నుంచి రూ.26.54 పైసలుగా నిర్ణయించారు. కానీ ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్లలో కేవలం అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్, స్కిల్డ్ భాగాలుగానే చూపెట్టారు. హైలీస్కిల్డ్ వేతనాన్ని కొన్ని జీఓలలోనే పేర్కొన్నారు. ప్రస్తుత ప్రాథమిక నోటిఫికేషన్‌లో అన్‌స్కిల్డ్ వర్కర్‌కి వీడీఏ రూ.6-44 పైసల నుంచి హైలీస్కిల్డ్‌కు రూ.8.17 పైసల వరకే నిర్ణయించటం దారుణం.

రూ.26 వేలు లేదు..రూ.18,019లేదు..రూ.12 వేలు చాలంట

ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మికవర్గం పోరాడుతున్నది. 2021 జూన్ 30న ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్‌లో అన్‌స్కిల్డ్ కార్మికుడికి కనీస వేతనాన్ని నెలకు రూ.18,019గా, అత్యధికంగా నెలకు రూ.39,833గా చూపెట్టారు. ఆ జీవో ప్రకారం నేడు అన్‌స్కిల్డ్ వర్కర్‌కి కనీస వేతనం నెలకు రూ.21,223 రావాలి. ఈ రెండున్నరేండ్ల కాలంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి కాబట్టి దాన్ని మరింత పెంచి నోటిఫికేషన్లు విడుదల చేయాలి. కానీ, రాష్ట్ర సర్కారు మాత్రం ఇచ్చిన ప్రాథమిక నోటిఫికేషన్లలో కనీస వేతనం రూ.11 వేల నుంచి రూ.12 వేలనే పేర్కొంది. బేసిక్ వేతనాన్ని పెంచాల్సింది పోయి ఉన్నదానికంటే ఆరేడు వేల రూపాయలను తగ్గించింది.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి : సీఐటీయూ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంచి కార్మికులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ కోరారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారులను సంతృప్తిపరిచే తన వర్గస్వభావాన్ని చాటుకున్నది. కార్మికుల విషయంలో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు తేడా లేదని స్పష్టమవుతున్నది. 2015-16లోనే కనీస బేసిక్ వేతనం రూ.12 వేలు నిర్ణయించారు. ఎనిమిదేండ్ల తర్వాత కూడా అంతే నిర్ణయించడం దారుణం. 2017 తరువాత రూ.18,019 గా నిర్ణయించి ఐదు రంగాలకు ఫైనల్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర సర్కారు ఇచ్చినా..యాజమాన్యాల సంఘాల ఒత్తిడితో గెజిట్ చేయలేదు. వాటిని అమలు చేయాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులనూ తొక్కిపెట్టింది. ఈ ప్రభుత్వం కూడా కోర్టు తీర్పును గానీ, కార్మిక సంఘాల డిమాండ్‌ను గానీ పరిగణలోకి తీసుకోకపోవడం దారుణం. సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రిని కలిసి కనీస వేతనాలపై వినతి పత్రాలు ఇచ్చినప్పుడు సానుకూలంగా స్పందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీనిచ్చారు. కానీ, ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం దాన్ని విస్మరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆఘమేఘాల మీద జారీ చేసిన జీవోల వల్ల 1.20 కోట్ల మంది కార్మికులు నష్టపోనున్నారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన ప్రాథమిక నోటిఫికేషన్ వేతనాలను సవరించి కనీస వేతనాలు పెంచాలి' అని పేర్కొన్నారు. కనీస వేతనాల పెంపు కోసం కార్మికవర్గం పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

సంపన్నులకే ప్రభుత్వాల రాయితీలు

- ఆర్థిక అసమానతలపై ప్రశ్నిస్తే దేశద్రోహులా..?
- సన్నగిల్లుతున్న ప్రజల కొనుగోలు శక్తి
- ప్రజా సమస్యలకు మీడియా అప్రాధాన్యం
- 16న సమ్మెపై మీడియాలో చర్చే లేదు : పారిశ్రామిక సమ్మెపై సెమినార్లో ప్రొఫెసర్ నాగేశ్వర్



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు.. సంపన్నులకు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పెరుగుతుందని పాలకులు బాకాలు ఊదుతున్నా ప్రజల కొనుగోలు శక్తి ఎందుకు క్షీణిస్తుందని ప్రశ్నించారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా పారిశ్రామికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. ప్రజా సమస్యలపై విస్తృత చర్చ జరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 16న నిర్వహించే కార్మిక, కర్షక పారిశ్రామిక సమ్మెపై మీడియాలో చర్చే లేదన్నారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సెమినార్‌లో నాగేశ్వర్ ముఖ్యోపన్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె ఎందుకు చేయాల్సి వస్తుందో వివరించారు. దేశంలో ఆర్థిక అసమానతలు అధికమవుతున్నాయని తెలిపారు. దేశంలో రూ.1.24 లక్షల కోట్ల రాయితీలను పెట్టుబడుల పేరుతో సంపన్నులు పొందుతున్నారని చెప్పారు. పెట్టుబడుల నిమిత్తం ప్రభుత్వాలిచ్చిన రాయితీలను సంపన్నులు సొంత ఖర్చులకు వినియోగిస్తున్నా పాలకులకు పట్టింపు లేదన్నారు. అదానీ రోజు ఆదాయం రూ.1600 కోట్లు ఉంటే దేశంలోని 22 కోట్ల ప్రజల రోజువారీ ఆదాయం రూ.375 మాత్రమే ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్థిక అసమానతలపై ప్రశ్నిస్తే దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం సాగుతోందన్నారు. అత్యధిక ఆదాయం కొద్దిమంది చేతుల్లో ఉండటంతోనే భారత ఆర్థిక వ్యవస్థ జీడీపీ 7.3శాతంగా నమోదైనా సామాన్యుల జీవితాల్లో ఆర్థిక మెరుగుదల లేదన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా పారిశ్రామికవృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రజల సమస్యలు కాకుండా ఇతర అనేక అంశాలు చర్చనీయాంశం అవుతున్నాయన్నారు. మీడియా కూడా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఇతర అంశాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. అతి త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో 16వ తేదీన సమ్మె ఏమిటనే చర్చ ముందుకు రావాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగం, ఉపాధి, సామాన్యుల సమస్యలు ఎజెండాగా ఉండాలి కానీ.. వాటి ప్రస్తావనే లేకపోవడం దురదృష్టకరం అన్నారు. అయోధ్య రామున్ని పెట్టాం.. పాకిస్థాన్‌ను ఓడిస్తాం.. చైనాను తరిమికొడతాం.. పార్లమెంటులో ఏదో చేశామని చెప్పి ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. వీటితో పాటు భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఇండియా కూటమి నుంచి కొందర్ని బయటకు లాగి విపక్ష పార్టీలను బలహీన పరుస్తున్నారని చెప్పారు. రైతులు, కార్మికులు, పేదల సమస్యలను సామూహికంగా సంఘటితంగా దేశం ముందు ఉంచేందుకే కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు ఈ సమ్మెకు పిలుపునిచ్చారని తెలిపారు. ఒక సామూహిక డిమాండ్‌ను అటు పాలకుల దృష్టికి, ఇటు ప్రజలకు వివరించే ప్రయత్నమే ఈ సమ్మెని చెప్పారు. కార్యక్షేత్రంలో పాలకుల విధానాలను వ్యతిరేకించే వారు తిరిగి ఆ పాలకులకే ఓట్లు వేయడం దురదృష్టకరమన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలు ఎజెండాగా సాగేందుకు, పరిష్కారం జరిగేందుకు సమ్మె దోహద పడుతుందన్నారు. కళ్యాణం వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, జి. రామయ్య, ఎండీవై పాషా, నరేష్ మోహన్‌నాయుడు, ఐ.వెంకన్న అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సెమినార్‌లో సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు మాట్లాడారు. ఉపన్యసించారు. రానున్న కాలంలో సమస్యలు ఎజెండాగా సాగేందుకు, పరిష్కారం చూపేందుకు సమ్మె దోహదపడుతుందని తెలిపారు. ఈ సదస్సులో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ నాయకులు రాయల చంద్రశేఖర్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, శింగు నర్సింహారావు, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ పాపాలు ఎన్నెన్నో..

- ప్రాజెక్టు వ్యయం అంచనాలు : 133 శాతం పెంపు
- పూర్తికాకముందే 'సర్టిఫికెట్లు'
- విజిలెన్స్ నివేదికతో నిజాలు బయటకు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం భారీ నీటిపారుదల ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ వ్యయం, కుంగుబాటు గల కారణాలు, అధికారులు వ్యవహరించిన తీరు విజిలెన్స్ నివేదికతో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. విజిలెన్స్, అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టర్ జనరల్ రాజీవ్‌రతన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన ప్రాథమిక నివేదికలో నిర్మాణ లోపాలు, అధికారుల వ్యవహారం,ఫైళ్లు తదితర అంశాలు పొందుపరిచినట్టు తెలిసింది. ప్రాజెక్టు అంచనా వ్యయం దగ్గర నుంచి మొదలు, పనులు కాకముందే కాళేశ్వరం ఈఎన్సీ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇచ్చే వరకు నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్టు ఆ నివేదిక పేర్కొంది. ఇష్టారాజ్యంగా అంచనాలు పెంచడం వెనుక నిర్మాణ కంపెనీతో కుమ్మక్కయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 80,499.71 కోట్లుగా ఉంది. ఇందులో మేడిగడ్డ బ్యారేజీది రూ.1853.32 కోట్లు. అయితే మరో రూ.2591 కోట్లను పెంచేందుకు ప్రభుత్వం జీవో నెంబరు 231 ని విడుదల చేసింది. అంటే దాదాపు 133 శాతం అదనంగా పెంచినట్టు విజిలెన్స్ రిపోర్టు స్పష్టం చేస్తున్నది. ఇదంతా అధికారికంగానే నిర్మాణ సంస్థ ఎల్అంట్‌టీ కి సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేగాక పనులు అవకముందే మూడుసార్లు అత్యుత్సాహంతో పూర్తయినట్టు ధ్రువపత్రాలు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. పనుల పర్యవేక్షణ, నాణ్యత, పరిశీలన, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల తోపాటు ప్రభుత్వానికి నివేదికలు పంపడం తదితర అంశాలపై అనేక అనుమానాలను విజిలెన్స్ నివేదిక వ్యక్తం చేసింది. అసలు ఇంతకు మేడిగడ్డ బ్యారేజీ పూర్తయినట్టా ? లేదా ? అనుమానమూ కలుగుతున్నది. ప్రాజెక్టుకు సంబంధించి నివేదికలు, ఫైళ్లు అధికారుల దగ్గర కాకుండా, నిర్మాణ కంపెనీ ఎల్అండ్‌టీ దగ్గర ఉండటాన్ని బట్టి అవినీతి, అక్రమాలు భారీస్థాయిలో జరిగాయని చెప్పొచ్చు. ఇంజినీర్లు, అధికారులు కుమ్మక్కయ్యారని చెప్పడానికి ఇవే సాక్ష్యాలనే వ్యాఖ్యానాలు వస్తున్నాయి.

16న సమ్మెను జయప్రదం చేయండి

- వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన టీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ రక్షణ, కార్మికోద్యమ పరిరక్షణ కోసం ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ఆర్టీసీ కార్మికులతో పాటు ప్రజలంతా భాగస్వాములు కావాలని టీఎస్‌ఆర్టీసీలోని ఆరు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బస్‌భవన్ వద్ద సమ్మె పిలుపునకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, ఉపాధ్యక్షులు గంగాధర్, ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి, నాయకులు దేవేందర్‌గౌడ్, ఎమ్ఎన్ రావు, ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) అదనపు కార్యదర్శి జీ అబ్రహం, బహుజన వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్, బహుజన కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కే యాదయ్య, కార్మిక పరిషత్ (టీఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి బీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న దేశ కార్మిక వర్గం చేస్తున్న ఒక్కరోజు సమ్మెలో టీఎస్‌ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలని కోరారు. మోటారు వాహనచట్టం-2019కి సవరణలు చేయాలని, ఆర్టీసీలకు భారత రాజ్యాంగం కల్పించిన రక్షణ చాప్టర్‌ను అమలు చేయాలని, టూరిస్ట్ పర్మిట్ల పేరుతో స్టేజి క్యారేజీలుగా నడుపుకునే అవకాశాన్ని ప్రయివేటు బస్సులకు కల్పించరాదని డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. దేశంలో రెండు లక్షల కొత్త బస్సుల్ని ప్రవేశపెట్టాల్సి ఉందనీ, పర్యావరణం పేరుతో వేలకోట్ల సబ్సిడీలు ఇస్తూ ప్రయివేటు ద్వారా విద్యుత్ బస్సుల్ని ప్రవేశపెట్టడాన్ని మానుకోవాలని హితవు పలికారు. కేంద్రమే లక్ష బస్సుల్ని కొని ఆర్టీసీలకు దామాషా పద్ధతిలో ఇవ్వాలని కోరారు. ఆర్టీసీలోని మిగిలిన కార్మిక సంఘాలు కూడా ఈ సమ్మెలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో ఎన్ఐఏ సోదాలు

- 'వీక్షణం' వేణుగోపాల్‌తో సహా మరో ఇద్దరి ఇండ్లలో తనిఖీలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు గురువారం హైదరాబాద్‌లో మూడు చోట్ల సోదాలు నిర్వహించారు. వామపక్ష తీవ్రవాదులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో హిమా యత్‌నగర్‌లోని 'వీక్షణం' ఎడిటర్ వేణుగోపాల్‌తో పాటు ఎల్.బీ నగర్‌లో నివసించే రవివర్మ, అనురాధల నివాసాలలో ఎన్ఐఏ అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు సోదాలు నిర్వహించారు.


ఈ సందర్భంగా వీరి నివాసాలలో అణువణువునా ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించగా.. వెలుపల వారికి స్థానిక పోలీసులు సెక్యూరిటీని కల్పించారు. మావోయిస్టు అగ్రనేత దీపక్‌తో వేణుగోపాల్‌కు సంబంధాలున్నాయనే కోణంలో ఎన్ఐఏ అధికారులు ఆరా సాగినట్టు తెలిసింది. అయితే, దీపక్‌తో తనకు ఎలాంటి సంబంధాలూ లేవని ఎన్ఐఏ ఆరోపణలను వేణుగోపాల్ తోసిపుచ్చినట్టు తెలిసింది. అలాగే, రవి వర్మ అనురాధలు కూడా తమకు నిషేధిత మావోయిస్టులతో ఎలాంటి సంబంధాలూ లేవని చెప్పినట్టు సమాచారం. కాగా, ఈ సోదాలలో కొన్ని పుస్తకాలు, పత్రాలను ఎన్ఐఏ అధికారులు స్వాధీనపర్చుకొని తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.

అవినీతి బాలకృష్ణ అక్రమార్జనపై ఈడీ దృష్టి

- ఆస్తుల వివరాలు తమకివ్వాలని ఏసీబీని కోరిన అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం రేపిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్, రెరా ప్రత్యేక కార్యదర్శి శివబాలకృష్ణ కోట్లాది రూపాయల అక్రమార్జన కేసుపై ఈడీ అధికారులు దృష్టిసారించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలతో పాటు బాలకృష్ణ అక్రమార్జనకు సంబంధించిన ఆస్తుల వివరాలను, స్వాధీనపర్చుకున్న భూలావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని తమకు అందజేయాలని ఈడీ అధికారులు రాష్ట్ర ఏసీబీని కోరారు. ముఖ్యంగా, గత 15 రోజుల్లో బాలకృష్ణ అక్రమార్జనకు సంబంధించి ఏసీబీ జరిపిన దర్యాప్తు వివరాలన్నిటినీ తమకు అందజేయాలని ఈడీ సూచించినట్టు తెలిసింది.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 63,230	-	---
22 క్యారెట్లు	- 58,000	-	---
కిలో వెండి	- 76,000	-	---



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	115
రిటైల్ (లైవ్)	రూ.	137
స్కిన్‌తో	రూ.	199
స్కిన్‌లెస్	రూ.	226

కరెంట్ మీటర్ రీడర్ల సమ్మె

'గృహజ్యోతి' వివరాలు నమోదు చేయం

- 30 రోజులు పని కల్పించాలి
- కనీస వేతనాలు ఇవ్వాలి
- ఆర్టిజన్లుగా గుర్తించాలి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరెంటు మీటర్ రీడర్లు సమ్మె బాట పట్టారు. సుదీర్ఘకాలంగా తమ సమస్యల్ని అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవట్లేదనీ, గత్యంతరం లేకే సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని చెప్తున్నారు. పీస్ రేట్ వర్కర్లుగా పనిచేస్తున్న కరెంటు మీటర్ రీడర్లకు నెలలో కేవలం 15 రోజులు మాత్రమే పని ఉంటుంది. ఒక మీటర్‌కు రీడింగ్ తీస్తే వారికిచ్చేది కేవలం రూ.2.51 పైసలు. దానిలో కాంట్రాక్టర్లు 50 నుంచి 60 పైసలు మినహాయించుకొని మిగిలిన సొమ్మును వారికి చెల్లిస్తున్నారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పనిచేశాక, మిగిలిన రోజుల్లో ఖాళీగా ఉండాల్సి వస్తున్నది. మిగిలిన 15 రోజుల పనికూడా తమకు కల్పించాలని పలుమార్లు విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థల్లోని అనేక విభాగాల్లో వీరి సేవల్ని వినియోగించుకొనే అవకాశాలు ఉన్నా, యాజమాన్యం వారికి పని ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేయట్లేదు. సుదీర్ఘకాలంగా ఈ సమస్యపై వారు పలురూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. 15 రోజులు కరెంటు మీటర్ రీడింగ్ చేస్తే పీస్ రేట్ ప్రకారం వారికి వచ్చే వేతనం కేవలం రూ.5 వేల నుంచి రూ.6 వేల లోపు మాత్రమే. దీనిలోనే రవాణా ఖర్చులు కూడా భరించాలి. రాష్ట్రవ్యాప్తంగా రెండు డిస్కంల్లో దాదాపు 2,200 మంది మీటర్ రీడర్లు కాంట్రాక్టర్ల ద్వారా పనిచేస్తున్నారు. తమకు 30 రోజులు పని కల్పించి, కనీస వేతనాలు ఇస్తూ ఆర్టిజన్లుగా గుర్తించాలనేది వారి ప్రధాన డిమాండ్. అనేక పోరాటాల ఫలితంగా వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించారు. అయితే కాంట్రాక్టర్లు పీఎఫ్ సొమ్మును సక్రమంగా చెల్లించట్లేదు.

'గృహజ్యోతి'తో తిప్పలు

తాజాగా రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మీటర్ రీడింగ్‌తో పాటు వినియోగదారుల ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, ఆహార భద్రతా కార్డు నెంబర్లు (రేషన్‌కార్డు) కూడా నమోదు చేయాలని కాంట్రాక్టర్లు మీటర్ రీడర్లపై ఒత్తిడి తెస్తున్నారు. ఒక్కో మీటర్‌కు సంబంధించి వివరాల నమోదుకు 15 నుంచి 20 నిమిషాల సమయం పడుతున్నదనీ, దీనివల్ల నిర్ణీత గడువులోపు తమకు అప్పగించిన మీటర్ల రీడింగ్ తీయలేకపోతున్నామని వారు చెప్తున్నారు. రీడింగ్ ఆలస్యం అయితే వినియోగదారుల శ్లాబ్ రేట్లు మారిపోయి, కరెంటు బిల్లులు అధికంగా వచ్చే ప్రమాదం ఉంది. ఇదే విషయాన్ని కాంట్రాక్టర్లకు చెప్తే పట్టించుకోవట్లేదు. దీనితో ఈనెల 6, 7 తేదీల్లో మీటర్ రీడర్లు రాష్ట్ర వ్యాప్తంగా తమ వద్ద ఉన్న మీటర్ రీడింగ్ యంత్రాలను కాంట్రాక్టర్లకు అప్పగించేశారు. యాజమాన్యం తో మాట్లాడి తమ సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. అయితే దీనికి కాంట్రాక్టర్లు అంగీకరించలేదు. 'మీ సమస్యలు పరిష్కారమైతే, మా ఆదాయం పోతుంది' అంటూ రీడింగ్ యంత్రాలు స్వాధీనం చేసుకొని సైలెంట్ అయిపోయారు. ఫలితంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆరు గ్యారెంటీల్లో ముఖ్యమైన గృహజ్యోతి, మహాలక్ష్మి స్కీంలకు సంబంధించిన డేటా ఎంట్రీ నిలిచిపోయింది. ఈ రెండు స్కీంలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయనున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ సమస్యల్ని పరిష్కరించాలని మీటర్ రీడర్లు కోరుతున్నారు.




22 ఏండ్లుగా పనిచేస్తున్నాం



ఉన్నత చదువులు చదువుకున్నాం. ఇదే సంస్థను నమ్ముకొని 22 ఏండ్ల నుంచి పని చేస్తున్నాం. మమ్మల్ని పీస్‌రేట్ వర్కర్లుగా చూడొద్దు. నెలకు 30 రోజులు పని కల్పించి, ఆర్టిజన్లుగా గుర్తించాలి. సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన్ని కలిసి మా కష్టాలు చెప్పుకున్నాం. అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మా ఆశలన్నీ ఆయనపైనే.

జీ చిరంజీవి, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ దక్షిణ డిస్కం ప్రధాన కార్యదర్శి

ప్రభుత్వానికి సహకరిస్తాం



సుదీర్ఘకాలంగా చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్నాం. మా సమస్యల్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరించాలి. ప్రభుత్వానికి సహకరించేందుకు మేం సిద్ధం. మమ్మల్ని ఉద్యోగాల్లోంచి తీసేస్తామని కాంట్రాక్టర్లు బెదిరిస్తున్నారు. మాకు 30 రోజులు పని కల్పించండి.

కే శేఖర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

పీస్ రేటైనా... కనీస వేతనం ఇవ్వాల్సిందే



కార్మిక చట్టాల ప్రకారం పీస్‌రేట్ వర్కర్లు అయినా వారికి కనీస వేతనం చెల్లించాల్సిందే. కానీ అది అమలు కావట్లేదు. మీటర్ రీడర్లు చాలాకాలం నుంచి తమ సమస్యల్ని యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్తున్నారు. దీనిపై ఇటీవలే టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీతో చర్చించాం. ఆయన సానుకూలంగా స్పందించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంది.

ఇనుగాల శ్రీధర్, 327 యూనియన్ సెక్రటరీ జనరల్

విద్యార్థినుల ఆత్మహత్య కారకులను వెంటనే శిక్షించాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎస్సీ హాస్టల్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఘటన జరిగి ఆరు రోజులు అవుతున్నా ఆత్మహత్యకు గల కారణాలను సంబంధిత అధికారులు స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో సీసీ కెమెరాలు, శుభ్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలు ఆత్మహత్య చేసుకున్న రూం, పరిసర ప్రాంతాలను చూస్తే చాలా అనుమానాస్పదంగా ఉన్నదన్నారు.

వార్డెన్, పీఈటీ, డ్రైవర్, వంట మనిషి వీరందరిపైనా పోలీసులు, శిశు సంక్షేమశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ నియమించిన ప్రత్యేక విచారణ అధికారి సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థినులకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, కోశాధికారి కల్లూరి నాగమణి, పట్టణ అధ్యక్షులు మాయ రాణి ఉన్నారు.

16న జరిగే సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- 10న రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం : సీఐటీయూ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు భూపాల్, కార్యదర్శి జె.వెంకటేశ్ పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమం జయప్రదం కోసం రాజకీయ పార్టీల మద్దతును కూడగట్టేందుకు పదో తేదీన ఎస్వీకేలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే రాజకీయ పార్టీల నాయకులకు ఆహ్వానపత్రాలు అందజేస్తున్నామన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవికి, టిఆర్ఎస్ భవన్‌లో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డికి, సీపీఐ రాష్ట్ర కార్యా లయంలో రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతికి ఆహ్వాన లేఖలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులుకి, ఎంసీపీఐ, సీపీఐఎంఎల్ ప్రజా పంథా, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలకు కూడా ఆహ్వానాలు పంపామని వారు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరుగుతున్న పెద్ద ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులందరూ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలనీ, అలాగే ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త కార్మికుల సమ్మె – గ్రామీణ బంద్‌కు మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ప్రేమ పేరుతో కిరాతకం

- యువతిని నడిరోడ్డుపై నరికిన యువకుడు
- మరో మహిళ, బాలుడిపై హత్యాయత్నం
- ఘటనా స్థలం నుంచి నిందితుడి పరారీ



(ఫైల్)

నవతెలంగాణ-ఖానాపూర్

యువకుడి కిరాతకానికి ఓ యువతి నిండు ప్రాణం బలైంది. ప్రేమించాలని, పెండ్లి చేసుకోవాలని వేధించాడు. యువతి కాదనడంతో నడిరోడ్డుపై కత్తితో నరికి చంపాడు. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గురువారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ పట్టణం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన శెట్టిపల్లి అలేఖ్య(21)ను అదే కాలనీకి చెందిన జుకింది శ్రీకాంత్ ఐదు సంవత్సరాలుగా ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో యువతి కుటుంబ సభ్యులు నాలుగైదు నెలల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు యువకుడిని పిలిచి మందలించారు. అయినా అతను తీరు మార్చుకోలేదు. గురువారం అలేఖ్య తన వదిన జైశీల, అల్లుడు రియాన్స్‌తో కలిసి టైలరింగ్ షాప్‌కు వెళ్లి వస్తుండగా శివాజీనగర్ మెయిన్ రోడ్డుపై శ్రీకాంత్ కత్తితో అడ్డగించాడు. అలేఖ్యను విచక్షణరహితంగా నరికాడు. అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన జైశీల, రియాన్స్‌పై కూడా కత్తితో దాడి చేశాడు. జైశీల, మూడు సంవత్సరాల బాలుడు రియాన్స్ తలకు తీవ్ర గాయమైంది. నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. అలేఖ్య రక్తపు మడుగులో అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటనతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. జైశీల, ఆమె కుమారుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లింబాద్రి తెలిపారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి.. తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నర్మెట్ట

ఐదేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన జనగామ జిల్లా నర్మెట్ట మండలంలోని మల్కపేట గ్రామంలో గురువారం జరిగింది. మల్కపేట గ్రామంలో ఇంటి ముందు బానోతు బిజన్ అనే ఐదేండ్ల బాలుడు ఆడుకుంటుండగా ఒక్కసారిగా వీధి కుక్కల దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన బాలున్ని తల్లిదండ్రులు వెంటనే జనగామ ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

బీఆర్ఎస్ నేతల అరెస్ట్, రిమాండ్

డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌తో పాటు మరో ముగ్గురి అరెస్ట్

దేవాలయ భూముల నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు

- ఆ శాఖ అధికారుల ఫిర్యాదుతో రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్‌శాఖల విచారణ
- అరెస్టు సందర్భంగా నేలకొండపల్లిలో అర్ధరాత్రి హైడ్రామా... స్టేషన్ ఎదుట ఆందోళన

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ నేలకొండపల్లి/ కూసుమంచి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువు రెవెన్యూలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ భూముల్లో నుంచి అక్రమ మట్టి తవ్వకాలు చేశారనే ఫిర్యాదుపై బీఆర్ఎస్ నేతలను పోలీసులు బుధవారం అర్ధరాత్రి తర్వాత అరెస్టు చేశారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ (ఏ1)తోపాటు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మెన్ చెన్న వెంకన్న (ఏ2), ఆలయ కమిటీ డైరెక్టర్లు కొండ వెంకన్న (ఏ3), చింతలపాటి రామకృష్ణ (ఏ4)ను అదుపులోకి తీసుకున్నట్టు ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి గురువారం తెలిపారు. వీరిపై కూసుమంచి పోలీసుస్టేషన్‌లో క్రైం నం.32/2004 అండర్ సెక్షన్ 120బీ, 409, 420, 447, 379 రెడ్‌విత్ 34 ఐపీసీ అండ్ సెక్షన్స్ 3, 4 ఆఫ్ పీడీపీపీ చట్టం కింద కేసు నమోదు చేశారు. బుధవారం అర్ధరాత్రి వీరిని అదుపులోకి తీసుకుని ముందుగా పాత సీపీ కార్యాలయానికి, అక్కడి నుంచి నేలకొండపల్లి స్టేషన్‌కు తరలించినట్టు తెలిసింది. వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఖమ్మం ప్రత్యేక సంచార న్యాయస్థానం న్యాయమూర్తి ఎదుట వారిని హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించారు.

కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే..

జీళ్లచెరువు గ్రామరెవెన్యూ సర్వే నంబర్ 332, 333, 334, 337, 338, 306 అండ్ 305లో శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవుని మాన్యం భూములున్నాయి.

దీనిలోని 79 ఎకరాలు, 18.25 ఎకరాల చెరువు నుంచి రూ. 61.29 లక్షల విలువైన 3.6 లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించారని, అన్ని ఆధారాలతో దేవా దాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎ.సులోచన ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మైనింగ్, నీటిపారుదల, రెవెన్యూ అధికారులు విచారణ జరిపారు. అనంతరం కేసు నమోదు చేసి నట్టు ఖమ్మం రూరల్ ఏసీపీ తెలిపారు.



స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నేతల ఆందోళన

నేలకొండపల్లికి బీఆర్ఎస్ నేతలను తీసుకొచ్చారని సమాచారమందుకున్న ఆ పార్టీ మండలాధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు బెల్లం వేణు ఆధ్వర్యంలో మూడు మండలాల కార్యకర్తలు స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఒక దశలో స్టేషన్‌లోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు ఆందోళన కొనసాగించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గురువారం ఉదయం పోలీసుస్టేషన్ వద్దకు వచ్చారు. అరెస్టులపై పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్యతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టును ఖండించారు. కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు.

యువత సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పదేండ్లు యువకుల పక్షాన పోరాటం చేశానని, ఇప్పుడు వారి సమస్యలను తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో అబిడ్స్ నుంచి గన్‌పార్కు వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి.. మహిళలతో మాట్లాడారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం, కాంగ్రెస్ రెండు నెలల పాలన గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎదుట గన్‌పార్కు వద్ద అమరవీరు స్థూపానికి నివాళ్లర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. అమర వీరుల ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి వచ్చినట్టు తెలిపారు. విద్యార్థుల పక్షాన చేసిన పోరాటాన్ని గుర్తించి, వారికి ప్రతినిధిగా తనను సభలోకి సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ అగ్రనాయకులు పంపించారని తెలిపారు. ఎప్పటికీ తనది యువత పక్షమే అనీ, విద్యార్థులు, యువకులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి సమస్యనూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సహకరిస్తానన్నారు.

ఆటోలో అసెంబ్లీకి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

- డ్రైవర్ల సమస్యలను తెలుసుకునేందుకే అని వెల్లడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆటోలో వచ్చారు. అయితే, అసెంబ్లీ దగ్గరలో ఆయనను పోలీసులు అడ్డుకుని ఆటోను లోపలికి అనుమతించలేదు. దీంతో పోలీసులు, ఎమ్మెల్యే మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకంతో రాష్ట్ర సర్కార్ ఆటో కార్మికుల పొట్టగొడుతోందని తెలియజేయడానికే ఆటోలో అసెంబ్లీకి వచ్చినట్టు చెప్పారు. ఉచిత ప్రయాణం మహిళలకు మేలు చేస్తున్న పథకమే అయినా.. ఆటో కార్మికుల పొట్ట కొడుతున్నదన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నట్టు వాపోయారు. కార్మికులకు ఓ దారి చూపిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ సర్కార్ ఇస్తానన్న రూ.12 వేల ఆర్థిక సాయం వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన మహ్మద్(22) ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. కుత్బుల్లాపూర్‌లోని వసతి గృహంలో ఉంటున్నాడు. గురువారం హాస్టల్‌లో ఉరేసుకుని మహ్మద్ ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

గురుకులాల్లో బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి

- ఆ తర్వాతే కొత్త నియామకాలు చేపట్టాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- ఐదు సొసైటీల కార్యదర్శులకు టీఎస్‌యూటీఎఫ్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాలయాల సంస్థల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే ప్రకటించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆ తర్వాతే కొత్త నియామకాల ప్రక్రియను చేపట్టాలని కోరారు. గిరిజన, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి కె సీతాలక్ష్మి, మైనార్టీ గురుకుల కార్యదర్శి ఐషా మషరత్ ఖానం, తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శి రమణ కుమార్, బీసీ గురుకులాల కార్యదర్శి మల్లయ్య భట్టును గురువారం హైదరాబాద్‌లో పదోన్నతులు, బదిలీలతోపాటు ఇతర సమస్యలపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. 317 జీవో అంశం కోర్టు పరిధిలో ఉన్నందున ప్రస్తుతానికి అది తేలే వరకు బదిలీలకు ఆటంకంగా మారిందని అధికారులంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం టీజీటీ, పీజీటీ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు పదోన్నతులు పొందలేనట్టయితే వారు సీనియార్టీని కోల్పోయే ప్రమాదముందని తెలిపారు. కార్యదర్శులకు ఈ విషయాలను వివరించగా, వారి కంటే ముందే పదోన్నతులు చేపట్టే అవకాశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. దీంతోపాటు ఉపాధ్యాయుల మెడికల్ పెండింగ్ బిల్లులు, సీపీఎస్ బకాయిలు, స్టాఫ్ నర్స్, ఆర్ట్ టీచర్, హిందీ టీచర్ తదితర పోస్టులన్నింటికీ పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి సత్వరమే సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ వివిధ గురుకుల విభాగాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రాంబాబు, ఎం మహేష్, లివింగ్‌స్టన్, పి నరసింహ, డి సురేందర్, హరిందర్‌రెడ్డి, శైలజ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో వెంచర్

392/91 సర్వే నెంబర్ భూమికి అప్రోవల్

- వెంచర్ చేసింది 312 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో..
- నాగపూర్ బైపాస్ పక్కన ఐదెకరాల భూదందా
- గుడ్డిగా అప్రోవల్ ఇచ్చిన హెచ్‌ఎండీఏ
- ఫిర్యాదు చేసినా పట్టని రెవెన్యూ అధికారులు

ప్రభుత్వం పేదలకిచ్చిన ఇండ్ల స్థలాలు, అసైన్డ్ చేయబడిన ప్రభుత్వ భూముల్ని రెవెన్యూ, హెచ్‌ఎండీఏ అధికారుల నిర్లక్ష్యం వల్ల రియల్టర్లు కాజేస్తున్నారు. ఒక సర్వే నెంబర్‌లోని భూమికి అనుమతి పొంది మరో సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో వెంచర్ చేసినా ఎవరూ పట్టించుకోవట్లేదు. బెంగళూరు -నాగపూర్ బైపాస్ వెంట కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్ని మాయం చేస్తున్న వైనం గుట్టుగా సాగుతోంది.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి చుట్టూ పారిశ్రామికాభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. అక్కడి భూముల విలువ అమాంతం పెరిగింది. ఎకరా ధర నాలుగైదు కోట్లు పలుకుతోంది. ప్రభుత్వ భూముల్ని కాజేయడం, పేదలకిచ్చిన ఇండ్ల స్థలాలు, అసైన్డ్ భూముల్ని నొక్కేసే తంతు గుట్టుగా సాగుతోంది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలిసిపోయిన కంది మండలంలోని పలు గ్రామాల్లో అసైన్డ్, పేదలకు పట్టా లిచ్చిన ఇండ్ల స్థలాల కబ్జా దందా జోరుగా సాగుతోంది. హైదరాబాద్-నాగపూర్ జాతీయ రహదారి నిర్మాణమ య్యాక హైవే వెంట ఉన్న భూముల కబ్జాలు ఎక్కువయ్యాయి.

గణేష్‌గడ్డ నుంచి ఇస్మాయిల్‌ఖాన్‌పేటకు వెళ్లే దారిలో హెచ్‌ఎండీఏ పరిధి కంది మండలంలోని మామిడిపల్లి గ్రామ రెవెన్యూ శివారు 391,392 సర్వే నెంబర్లలో రవి ధరిత్రి రియల్ ఎస్టేట్ సంస్థ ఐదెకరాల భూమిని కొనుగోలు చేసింది. దానికి సరైన దారి లేకపోవడమే కాకుండా బెంగళూరు-నాగపూర్ బైపాస్‌కు దూరంగా ఉన్నది. సదరు సంస్థ భూమిని వెంచర్ వేసి ప్లాట్స్ అమ్ముకునేందుకు అంత అనువైనదిగా లేదు. దీంతో ఆ సంస్థ కండ్లు బెంగళూరు-నాగపూర్ బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న 312 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూములపై పడింది. గతంలో ఇందులో మామిడిపల్లి తండాకు చెందిన భూమి లేని పేదలకు అసైన్డ్ చేశారు. దాన్ని పేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని కొందరు అర్జీ పెట్టుకున్నారు. అందుకు తమ భూముల్ని ఇచ్చేందుకు పలు వురు అసైన్డ్ దారులు అంగీకరించగా.. ప్రొసీడింగ్ నెంబర్ బీ/18276/ 2008 ద్వారా వారి నుంచి 3.12 ఎకరాల భూమిని అప్పటి సంగారెడ్డి తహసీల్దార్ ప్రభుత్వానికి తిరిగి తీసుకున్నారు. ఆ భూమి లోంచి బైపాస్‌కు ఆనుకుని ఉన్న ఎకరం భూమిని రవి ధరిత్రి సంస్థ వారు కబ్జా చేసి వెంచర్ వేశారు. ఇండ్ల స్థలాల భూమి ఎకరంతోపాటు పక్కనే ఉన్న పలువురు అసైన్డ్ దారుల నుంచి మరో 4 ఎకరాలను నామమాత్రం డబ్బు ముట్టజెప్పి చట్ట విరుద్ధంగా కొనుగోలు చేశారు. మొత్తం మీద సొంత భూమిని పక్కన పెట్టి ప్రభుత్వానికి చెందిన ఐదెకరాల విలువైన భూమిలో వెంచర్ చేసి వ్యాపారం చేస్తున్నారు.

రూ.20 కోట్ల విలువచేసే భూములు మాయం

కంది మండలంలోని పలు గ్రామాల్లో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతున్నాయని స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవట్లేదు. అసైన్డ్ చేయబడిన భూములు అమ్మినా కొన్నా చట్టరిత్యా చెల్లదు. కానీ, 312 సర్వే నెంబర్‌లో ఉన్న ఐదెకరాల భూమిని ప్రయివేట్ రియల్ ఎస్టేట్ సంస్థ కాగితాల మీద కొనుగోలు చేసినట్టు మార్పిడి చేసుకుని వెంచర్ చేసి అమ్ముకుంటున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. స్థానికులు కలెక్టర్, తహసీల్దార్‌కు పలుమార్లు ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తామని చెప్పినా పట్టించుకోలేదు.

అనుమతి ఒక చోట వెంచర్ మరోచోట

రవి ధరిత్రి పేరిట చేసిన వెంచర్ అసలు బాగోతం కథ వేరుగా ఉంది. రియల్టర్లు ఎక్కడైనా వెంచర్ చేయాలనుకుంటే తమ భూమి పత్రాలను సమర్పించి అనుమతి కోరుతారు. ఆ పత్రాలను పరిశీలించిన పిదప హెచ్‌ఎండీఏ అధికారులు అప్రోవల్ ఇస్తారు. అదే మాదిరి 391,392 సర్వే నెంబర్లలో రవి ధరిత్రి సంస్థ కొనుగోలు చేసిన ఐదెకరాల భూమిలో వెంచర్ చేయనున్నట్టు అర్జీ పెట్టారు. అర్జీని పరిశీలించిన హెచ్‌ఎండీఏ అధికారులు ఫైల్ నెంబర్31/ఎల్‌ఓపీఎల్‌జీ మెచ్‌ఎండీఏ/2022 ద్వారా అనుమతులు ఇచ్చారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. అసలు లోగుట్టు ఇక్కడే దాగి ఉంది. హెచ్‌ఎండీఏ అప్రోవల్ ఇచ్చి న 392, 391 సర్వే నెంబర్లలోని భూమిలో వెంచర్ చేయకుండా నాగపూర్ బైపాస్‌కు ఆను కున్న ఉన్న 312 సర్వే నెంబర్‌లోని పేద ల ఇండ్ల స్థలాల భూమి, పేదల నుంచి అక్రమ పద్ధతి లో కాజేసిన అసైన్డ్ భూమిలో రవి ధరిత్రి పేరిట వెంచర్ చేశారు. ఐదెక రాల్లో వెంచర్ వేసిన సదరు ప్రయివేట్ సంస్థ ప్లాట్లను విలువైన ధరకు అమ్ముకుని కోట్లు గడిస్తోంది. ఆ ప్రాంతం లో ఎకరం భూమి రూ. 15 నుంచి రూ.20 కోట్ల వరకు ధరలున్నాయి. ఒక చోట అనుమతి పొంది మరో చోట వెంచర్ చేసిన లోగుట్టు గురించి హెచ్‌ఎండీఏ క్షేత్ర పరిశీలన చేసిన పాపాన పోలేదు. కనీసం రెవెన్యూ అధికారులైనా పట్టించుకోవట్లేదు.

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ మహేందర్ రెడ్డిని తప్పించాలి



- అవినీతి ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలి
- విద్యుత్తు సంస్థలో ఆంధ్రా అధికారుల పెత్తనమేంటి? : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ మహేందర్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన్ను తప్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆయనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని సూచించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తెలంగాణ యువతకు ఎలా న్యాయం చేయగలుగుతారని ఆమె ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అనుభవమున్న విశ్రాంత అధికారులను కేసీఆర్ ఆయా పోస్టుల్లో నియమిస్తే ఆ అంశంపై విమర్శలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు అదే పని చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ సభ్యునిగా నియమించిన వై.రామ్మోహన్ రావు తెలంగాణకు చెందిన వ్యక్తి కాదనీ, తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చే సంస్థలో ఆంధ్ర వ్యక్తిని నియమిస్తే సరిగ్గా ఉద్యోగాలు ఇవ్వగలుగుతారా ? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఉన్న వారిని సభ్యులుగా నియమించబోమని చెప్పిన సీఎం, టీడీపీలో పని చేసిన రజని కుమారిని సభ్యురాలిగా ఎలా నియమించారు? అని ప్రశ్నించారు. మహేందర్ రెడ్డి రూ. లక్ష కోట్ల మేర అక్రమార్జన చేశారంటూ అవినీతి ఆరోపణలు వచ్చాయని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌గా ఉన్న ఆయన్ను తక్షణమే తప్పించి జ్యుడిషియల్ విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. త్వరలో తాము ఈ అంశంపై గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందిస్తామని వెల్లడించారు.

మహేందర్ రెడ్డి అవినీతి అధికారి అయితే..

మీ ప్రభుత్వం డీజీపీని ఎలా చేశారు?

కల్వకుంట్ల కవితకు మంత్రి కొండా సురేఖ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవినీతి ఆరోపణల నేపథ్యంలో టీఎస్పీయస్సీ చైర్మెన్ మహేందర్ రెడ్డిని తప్పించి న్యాయవిచారణ జరిపించాలని కోరుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన డిమాండ్‌పై రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. మహేందర్ రెడ్డి అవినీతి అధికారే అయితే...బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీజీపీని ఎలా చేశారని ఆమె ప్రశ్నించారు. పదేండ్లు పాలించి పదవులు, ప్రాజెక్టులు, టెండర్లు ఆంధ్రులకిచ్చిన బీఆర్ఎస్ నాయకులకు రెండు నెలల కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించే అర్హత లేదన్నారు. సింగరేణిలో 30 వేల ఉద్యోగాలిచ్చిందే నిజమైతే 3 శాతం ఓట్లే ఎందుకొచ్చాయని ప్రశ్నించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే అర్హత కవితకు లేదనీ, మెడికల్ బోర్డును దళారీ వ్యవస్థగా మార్చిన చరిత్ర బీఆర్ఎస్ దేనని తెలిపారు. రెండు సార్లు సింగరేణిలో కారు పార్టీని గెలిపిస్తే ధ్వంసం చేశారని తెలిపారు. సింగరేణిలో ఎవరిని అడిగినా కవిత చిట్టా చెబుతారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కాం, టీఎస్‌పీయస్సీ పేపర్ లీకులు, ఒకే రూంలో అందరిని కూర్చొబెట్టి ప్రశ్నాపత్రాలు ఇచ్చి రాయించిన పాలన కేసీఆర్ దేనని తెలిపారు. అడ్వొకేట్ జనరల్ గా రజనీకాంత్ రెడ్డిని నియమిస్తే కవితకు ఉలుకెందుకని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల కోసమే ఈ డ్రామాలని సురేఖ విమర్శించారు.



మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- సమర్పణకు తుది గడువు 22

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతితోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. వాటి సమర్పణకు తుదిగడువు ఈనెల 22 వరకు ఉన్నది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఓసీలు రూ.200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఆరో తరగతిలో 18,781 సీట్లు, ఏడు నుంచి పదో తరగతి వరకు 12,267 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇతర వివరాల కోసం http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

దక్షిణ తెలంగాణ ప్రజల ఆందోళన పట్టించుకోలేదు

- మధుసూదనాచారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ అసెంబ్లీలో చేసిన ప్రసంగం కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో చేసిన ప్రసంగంలా ఉందని అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి విమర్శించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రస్తావనే లేదన్నారు. కేఆర్ఎంబీ విషయంలో దక్షిణ తెలంగాణ ప్రజలు ఆందోళనలో ఉంటే, ప్రభుత్వం వారి ఆందోళనను పట్టించుకోలేదని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రాల్లో అప్పులు చేయని ప్రభుత్వాలు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం రాజీ లేని పోరాటం చేస్తామని తెలిపారు.

ఎన్నికల ముందు, తర్వాతా కాంగ్రెస్‌వి అబద్ధాలే : శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికలకు ముందు, తర్వాత కూడా కాంగ్రెస్ అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మోసం చేస్తున్నదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల గురించి మాట్లాడిస్తారని అనుకున్నామన్నారు. గవర్నర్ స్థాయిని తగ్గించేలా స్పీచ్‌ను సిద్ధం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలపై, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై, తెలంగాణ అప్పులపై ఎక్కడా స్పీచ్‌లో లేదన్నారు. అదే గవర్నర్ ప్రసంగంలో సోనియాగాంధీ గురించి గొప్పలు చెప్పించారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌ను తేదీలతో సహా ఎందుకు ప్రకటించలేదనీ, రుణ మాఫీ ప్రస్తావన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

శంకరమ్మకు రాజ్యసభ ఇవ్వండి : రఘునందన్‌రావు

బీఆర్ఎస్‌కు ఒక రాజ్యసభ సీటు వస్తుందనీ, అది శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఇచ్చి పాపాలను కడుక్కోవాలని బీఆర్ఎస్ నాయకత్వానికి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సూచించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌కు బడుగులు, బలహీనులు, దళితులు గుర్తుకురాలేదని విమర్శించారు. కవితకు ఇప్పుడు పూలే గుర్తుకొచ్చాడా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు ఆరోగ్యం బాగాలేదు కాబట్టి ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా దళితుడైన కడియం శ్రీహరిని నియమించాలని సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనసభలో కేటీఆర్, హరీశ్‌రావు, తెలంగాణ భవన్ లో కేసీఆర్, మండలిలో కవిత మాత్రమే కనిపిస్తారనీ, వాళ్లు తప్ప ఆ పార్టీలో మాట్లాడేవాళ్లే లేరా? అని ప్రశ్నించారు. కొద్ది రోజుల పాటు కేసీఆర్ కుటుంబం మీడియా ముందుకు రాకపోవడమే మంచిదని సూచించారు.

సోదాల పేరుతో దాడులా?

- ఇలాంటి చర్యలు మానుకోవాలి
- ప్రభుత్వానికి నిర్బంధ వ్యతిరేక వేదిక విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, హక్కుల కార్యకర్త రవి నర్ల ఇండ్లపై సోదాల పేరున ఎన్ఐఏ దాడులు చేయటాన్ని నిర్బంధ వ్యతిరేక వేదిక నేతలు ప్రొఫెసర్ జి హరగోపాల్, గడ్డం లక్ష్మణ్, ఎం రాఘవాచారి, కె రవిచందర్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే గంటల తరబడి వారి ఇండ్లల్లో అధికారులు సోదాలు నిర్వహించారని తెలిపారు. ఫోన్లు తీసుకు పోతున్న విషయంపై సుప్రీం కోర్టులో కేసు విచారణలో ఉన్నప్పటికీ వారి దగ్గర నుంచి సెల్ ఫోన్లు తీసుకు పోయారని పేర్కొన్నారు. ఆరేండ్లుగా రాష్ట్రంలోని రచయితలు, ప్రజాస్వామిక వాదులపై ఎన్ఐఏ దాడులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు.ప్రజాప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ హయాంలో కూడా దాడులేమిటని ప్రశ్నించారు. గత సెప్టెంబర్‌లో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఒక అక్రమ కేసును ఎన్ఐఏ చేతిలోకి తీసుకుని ఈ చర్యకు పాల్పడిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులను ఎత్తేయక పోవటం వల్లనే ఈ పరిస్థితి నెలకున్నదని తెలిపారు. ఇప్పటికైనా వాటిని ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

బీజేపీలో చేరిన దాస్యం అభినవ్ భాస్కర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి సమక్షంలో గురువారం ఢిల్లీలో వరంగల్ 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..మోడీ పాలనకు ఆకర్షితులై రాష్ట్రంలోని బీఆర్ఎస్ నేతలు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు.

బిల్ హరికి రెండో స్థానం రాష్ట్రానికే గౌరవం

- మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల దేశ రాజధానిలో జరిగిన దేశవ్యాప్త కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అతి చిన్న వయసులోనే బిల్‌హరి రెండో స్థానం దక్కించుకోవడం తెలంగాణకు గర్వకారణమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇండియన్ కరాటే అంతర్జాతీయ ఛాంపియన్‌కు ఎన్నికైన చిన్నారి హైదరాబాద్‌లోని ఎంఎస్ఆర్ ఐఎక్సీడ్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి బిల్‌హరి, ఆ చిన్నారి తల్లిదండ్రులు ముత్యాల నవీన్ కుమార్ ,ముత్యాల సింధూరి, కోచ్ నవీన్ కుమార్ లకు మంత్రి అభినందనలు తెలిపారు.



హామీ నెరవేర్చిన మంత్రి పొన్నం

అక్కన్నపేట మండలం కపూర్నాయక్ తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని గురువారం నెరవేర్చి తండా వాసుల కల సాకారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి కూడా కపూర్నాయక్ తండాకు బస్సు సౌకర్యం కల్పించలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దష్టికి తీసుకువెళ్లిన వెంటనే సమస్యను పరిష్కరించడం చాలా సంతోషకరమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తండా వాసులంతా కల సాకారం చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల ఐలయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

బీఆర్ఎస్ అంటే కాంగ్రెస్ సర్కార్ కు భయం

- అందుకే సమావేశాలను తొందరగా ముగించేందుకు ప్రయత్నం : కడియం శ్రీహరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 420 హామీలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తుందనే భయంతోనే ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలను తొందరగా ముగించేందుకు ప్రయత్నిస్తోందని ఆ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. గురువారం అసెంబ్లీలో బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెడుతున్నట్టు ప్రభుత్వం చెప్పిందని తెలిపారు. నాలుగు రోజులే సభ నిర్వహించాలనుకుంటున్నట్టు ప్రభుత్వం చెబితే, తాము కనీసం 12 రోజులైనా సభ నిర్వహించాలని కోరినట్టు తెలిపారు. దానికి ప్రభుత్వం, అవసరమైతే 13న మరోసారి బీఏసీ నిర్వహిస్తామని బదులిచ్చిందని తెలిపారు. బడ్జెట్‌ను తొందరగా ఆమోదించేందుకు ప్రభుత్వం భావిస్తోందనీ, దీంతో ప్రజా సమస్యలు ప్రస్తావించే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అవసరమైతే ఉద్యమం

ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా రెచ్చిపోతున్నారని కడియం శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రోటోకాల్ పాటించకుండా వారు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని విమర్శించారు. ఈ క్రమంలో ప్రోటోకాల్ అమలయ్యేలా చూడాలని స్పీకర్‌ను కోరినట్టు తెలిపారు. ఈ అంశంపై అవసరమైతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అదీ..ఇదీ కాదు.. నాకు హోం శాఖే కావాలి..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- కేటీఆర్‌తో సరదా సంభాషణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన మనసులోని మాటను పరోక్షంగా బయటపెట్టుకున్నారు. తనకు ఆ శాఖ.. ఈ శాఖ కాదు.. ఏకంగా హోం శాఖే కావాలంటూ వ్యాఖ్యానించారు. గురువారం అసెంబ్లీ లాబీల్లో ఆయనకు మాజీ మంత్రి కేటీఆర్ తారసపడ్డారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...'అన్నా.. మీ అమ్మాయి, అబ్బాయి.. ఇద్దరిలో ఎవరికి ఎంపీ టిక్కెట్ అడుగుతున్నావన్నా..? ఇంతకీ నీకు మంత్రి పదవి దక్కుతుందా..? లేదా...?' అంటూ ఆటపట్టించారు. దానికి రాజగోపాల్‌రెడ్డి బదులిస్తూ...'ఎంపీ టిక్కెట్‌కు సంబంధించి నన్ను వివాదాల్లోకి లాగొద్దు..ఇక మంత్రి పదవి గురించి మాట్లాడాల్సి వస్తే, మా కుటుంబంలో ఒకరి(కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి)కి ఇప్పటికే మంత్రి పదవినిచ్చారు కదా...?' అంటూ చెప్పుకొచ్చారు. కేటీఆర్ అక్కడి నుంచి నిష్క్రమించాక, రాజగోపాల్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... తాను కేసీఆర్‌ను గద్దె దింపేందుకే కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చానని అన్నారు. ఆయనతోపాటు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోశ్‌కుమార్, జగదీశ్‌రెడ్డి జైలుకెళ్లటం ఖాయమని హెచ్చరించారు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే...నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో ఏదో ఒక సీటు నుంచి పోటీ చేయటానికి తమ కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉన్నారని వివరించారు.



కేటీఆర్ ఇమ్మంటేనే డబ్బులిచ్చాం

- ఆర్థికశాఖకు చెప్పలేదు
- హెచ్ఎమ్‌డీఏ నుంచి ఇమ్మన్నారు : ఫార్ములా రేస్ చెల్లింపులపై ప్రభుత్వానికి ఐఏఎస్ అర్వింద్‌కుమార్ రిప్లయ్?



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఫార్ములా ఈ-రేసింగ్ వ్యవహారంలో అప్పటి మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) హెచ్ఎండిఏ నుంచి డబ్బులు చెల్లించమని చెప్తేనే ఇచ్చామని ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ ప్రభుత్వానికి సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని ఆర్థిక శాఖకు చెప్పలేదనీ, మంత్రి మౌఖిక ఆదేశంతోనే రూ.55 కోట్లు ఇచ్చామని తెలిపారు. దీనితో ఫార్ములా రేస్ ఉచ్చు మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకుంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేసింగ్‌ను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆర్థికశాఖకు సమాచారం లేకుండా నిర్వహణ సంస్థకు ముందస్తుగా రూ.55 కోట్లు చెల్లించడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అప్పటి హెచ్ఎండిఏ కమిషనర్ అర్వింద్‌కుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనితో ఆయన పై విధంగా సమాధానం పంపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయసలహాను కోరింది. మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు అర్వింద్‌కుమార్‌పై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసే దిశగా అడుగులు పడుతున్నట్టు తెలుస్తున్నది.





అర్వింద్‌కుమార్ చెప్పిందిదీ...

విశ్వసనీయ సమాచారం మేరకు ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి నాలుగు సీజన్ల కోసం 2023 అక్టోబరు 22న ఏస్ నెక్స్ట్ జెన్, ఫార్ములా-ఈ కంపెనీ, ప్రభుత్వానికి మధ్య ఒప్పందం జరిగింది. ప్రభుత్వం తరపున హెచ్ఎండీఏ రూ.20 కోట్లు పెట్టి ట్రాక్ వేసింది. హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.35 కోట్లు ఖర్చు చేసింది. ఆ తర్వాత త్రైపాక్షిక ఒప్పందాన్ని మార్చుకున్నారు. స్పాన్సర్ షిప్ ఇస్తామని చెప్పిన గ్రీన్ కో కంపెనీ వైదొలిగింది. దీంతో ఖర్చు అంతా తెలంగాణ ప్రభుత్వంపై పడింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఫార్ములా-ఈ కంపెనీకి అప్పటి పురపాలక, పట్టణాభివద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ రూ.55 కోట్లు చెల్లించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన రేవంత్‌రెడ్డి సర్కార్ సదరు కంపెనీని వివరణ కోరగా, ప్రభుత్వమే మరో రూ.55 కోట్లను కట్టాలంటూ ఆ కంపెనీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. లేకుంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో వాస్తవాలు వెల్లడవుతున్నాయి. దీనికి సంబంధించి అర్వింద్‌కుమార్ ప్రభుత్వానికి సుదీర్ఘ వివరణే ఇచ్చారు. దానిలో మంత్రి హోదాలో కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే డబ్బు చెల్లింపులు చేశామని చెప్పుకొచ్చారు. రేస్ నిర్వహణకు సంబంధించిన పూర్తి అథారిటీ మంత్రి కేటీఆర్ మాత్రమేనని అర్వింద్‌కుమార్ తేల్చిచెప్పారు. ఈ వివరణపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయసలహా రాగానే చర్యలు తీసుకొనే అవకాశాలు ఉన్నాయి.

కేసీఆర్ 'ఛాంబర్'పై రగడ..

- అసెంబ్లీ ఇన్నర్ లాబీల నుంచి ఔటర్ లాబీలకు మార్పు : బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు అసెంబ్లీ లాబీల్లో కేటాయించిన ఛాంబర్‌ను ప్రభుత్వం వేరే దగ్గరకు మార్చింది. చంద్రబాబు, జానారెడ్డి, భట్టి విక్రమార్క ప్రధాన ప్రతిపక్ష నేతలుగా ఉన్నప్పుడు అసెంబ్లీ ఇన్నర్ లాబీలో, స్పీకర్ ఛాంబర్ పక్కన ఛాంబర్‌ను కేటాయించారు. ఇప్పుడు దాన్ని ఔటర్ లాబీలోకి మార్చటంతో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ నేత కేసీఆర్‌పై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందనీ, అందుకే పట్టుమని పది మంది కూర్చోవటానికి కూడా వీల్లేని విధంగా ఉన్న ఒక సాధారణ ఛాంబర్‌ను కేటాయించారని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. ఈ విషయమై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తమ పార్టీ తరపున ఫిర్యాదు చేశామని తెలిపారు.



రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకుల డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ అధ్యక్షతన హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్‌లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వీరనారి ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్‌పై పెట్టాలన్నారు. ప్రభుత్వ సంస్థల వృత్తి కాంట్రాక్టు జీవో, నెం 102 కు గైడ్‌లైన్స్ రూపొందించి వృత్తిదారులకు ఉపాధి కల్పించాలని, రజక ఫెడరేషన్‌కు వెంటనే పాలకవర్గాన్ని నియమించాలని కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీబంధు పథకానికి దరఖాస్తు చేసుకున్న వృత్తిదారులకు వెంటనే లక్ష ఆర్థిక సహకారాన్ని మంజూరు చేయాలని, ఆ పథకాన్ని కొనసాగించాలని అన్నారు. మోడ్రన్ దోబీఘాట్లు ప్రతి మండల కేంద్రం, జిల్లా కేంద్రంలో నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రజకులపై, దౌర్జన్యాలను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యం.బాలకృష్ణ, సి.మల్లేష్, ఏదునూరి, మదారు, అన్నారపు వెంకటేశ్వర్లు, పాయిరాల రాములు, ఎం.గోపాల్, ఎస్ సుభద్ర, ముదిగొండ రాంబాబు, పెద్దాపురం భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఏపీలో ఆశావర్కర్లపై ఉక్కుపాదం

- ఈడ్చుకెళ్లిన పోలీసులు

అమరావతి: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ చేరుకున్న ఏపీ ఆశా వర్కర్ల పట్ల జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విజయవాడ, మంగళగిరి తదితర ప్రాంతాలకు చేరుకున్న వారిని పోలీసులు అరెస్టు చేశారు. దౌర్జన్యంగా రోడ్లపై ఈడ్చుకుంటూ వాహనాల్లో పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. పలువురు ఆశా వర్కర్లకు గాయాలయ్యాయి.

వడ్డేశ్వరంలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సుమారు 100 మందిని పోలీసులు నిర్బంధించారు. కాజా టోల్‌గేట్ వద్ద 15 మంది అరెస్ట్ చేశారు. పోలీసుల వైఖరిని ఆశావర్కర్లతో పాటు ఏపీ సీఐటీయూ నేతలు తీవ్రంగా ఖండించారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జగన్ సర్కార్ ను హెచ్చరించారు. కనీస వేతనం అమలు, పనిభారం తగ్గింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాలపై వారు గతకొంతకాలంగా ఆందోళన కొనసాగిస్తున్నారు.

ఉద్రిక్తతకు దారి తీసిన నిరుద్యోగుల 'చలో అసెంబ్లీ'..

మెగా డీఎస్సీ ప్రకటించాలంటూ నిరుద్యోగులు చేపట్టిన 'చలో అసెంబ్లీ' ఉద్రిక్తతకు దారి తీసింది. విజయవాడలో విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. నిర్బంధాలతో తమ పోరాటాన్ని ఆపలేరని నిరుద్యోగులు మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి సాగనంపుతామన్నారు.



కాంగ్రెస్ పార్టీ

రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకట్ ప్రసాద్



నవతెలంగాణ - ఎల్బీనగర్

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్‌కు చెందిన రుద్రగౌని వెంకట్ ప్రసాద్ నియామకమయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ ఆదేశాల మేరకు వెంకట్‌ప్రసాద్‌కు గురువారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ ప్రసాద్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బాలికపై లైంగిక వేధింపులు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నాదర్‌గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న ఓ బాలికపై ఆ పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న ప్రకాశ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఓ మైనర్ విద్యార్థినిపై ఆ పాఠశాలలో పీఈటిగా పనిచేస్తున్న ప్రకాశ్ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని తెలిసింది. ఆ విద్యార్థినితో ప్రతి రోజూ పాఠశాలలో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు ఫోన్ చేసి మరి వేధిస్తున్నట్టు కుటుంబ సభ్యులు ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెల క్రితమే స్కూల్‌కు పీఈటీ ప్రకాష్ వచ్చినట్టు తెలిసింది.. అతను మైనర్ విద్యార్థినిని వేధింపులకు గురిచేసిన విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నట్టు బాధితురాలి తల్లీదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

లింగోజీగూడలో

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - ఎల్బీనగర్

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

లింగోజిగూడ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ.1కోటీ 27లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీన్ పార్క్ కాలనీ రోడ్డు నెంబర్ 1 నుంచి 17 వరకు 30 ఫీట్ల సీసీ రోడ్డు మరమ్మతు పనులకు 92 లక్షల రూపాయలు, శ్రీరాంనగర్ కాలనీ నందు నూతన కమ్యూనిటీ హాల్ పనులకు 35 లక్షలతో శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. గ్రీన్ పార్క్ కాలనీ యొక్క ఎఫ్.టీ.ఎల్. సమస్యలు గత వారం కిందట కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో చర్చించినట్టు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, తిలక్ రావు, రాకేష్, ఆశిష్, వెంకట్ రెడ్డి, కాలనీ వాసులు జగన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, మధుసూదన్, అంజయ్య గౌడ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

'వోల్టా రైడ్'

హైదరాబాద్ ఆటో డ్రైవర్లకు ఓ వరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ రైడ్ షేరింగ్ స్టార్టప్ సంస్థ 'వోల్టా రైడ్' తమకు వరంగా మారిందని హైదరాబాద్ ఆటో డ్రైవర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పెరిగిన ఖర్చుల కారణంగా ప్రజలు ఆటో ఎక్కడమే గగనమైందని, ఒకవేళ ఆటో ఎక్కినా ఇతర రైడ్ షేరింగ్ సంస్థలకు ప్రతీ రైడ్‌కు కమిషన్‌లు చెల్లించడం తమకు భారంగా మారిందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వోల్టా రైడ్ సంస్థ జీరో కమిషన్ మోడల్‌తో కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుందని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

షేరింగ్ సేవల్ని అందుబాటులోకి తెచ్చిన వోల్టా రైడ్

నగరంలో ఆటో డ్రైవర్ల సంక్షేమమే ధ్యేయంగా వోల్టా రైడ్ సంస్థ రైడ్ షేరింగ్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఈఓ రాజా విక్రమ్, ప్రెసిడెంట్ శశికాంత్‌లు ఉప్పల్ నియోజకవర్గంలో ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీరో కమిషన్ మోడల్‌పై వోల్టా రైడ్ నిబద్ధత ఎలాంటిదో ఆ సంస్థ మరో సారి చాటి చెప్పింది. అనంతరం కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు వోల్టా రైడ్ యాప్‌పై సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా జీరో కమిషన్ కాన్సెప్ట్ కొత్తగా ఉండడమే కాకుండా తమకు మరింత లాభదాయకంగా మారిందని డ్రైవర్ల సంఘం

● కష్టానికి తగిన ప్రతిఫలం

అధ్యక్షులు మారయ్య, నగేష్‌లు వారి అనుభవాల్ని పంచుకున్నారు. అనంతరం వోల్టా రైడ్ సీఈఓ రాజా విక్రమ్ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే డ్రైవర్లు తమ సంస్థపై చూపుతున్న



ఆదరాభిమానాల్ని మరిచిపోలేమని అన్నారు. వోల్టా రైడ్‌కు వెన్నుదన్నుగా నిలిచే డ్రైవర్‌లకు తగిన గుర్తింపు పొందే లక్ష్యంతో పనిచేస్తామని అన్నారు. 'హైదరాబాద్‌లోనే వోల్టా రైడ్ తన కార్యకలాపాల్ని ప్రారంభించింది. అందుకే వోల్టాని 'హైదరాబాద్ కా యాప్' అని చెప్పేందుకు గర్వపడుతున్నామని వెల్లడించారు. డ్రైవర్లకు ఉపాధి, కస్టమర్ల సంతృప్తి ముఖ్యమని, కాబట్టే రైడర్‌లకు పారదర్శకమైన ధరలను అందిస్తున్నామని, రద్దీ సమయంలో ఎలాంటి అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని వోల్టారైడ్ యాజమాన్యం సూచించింది.

తెలంగాణ రాష్ట్ర క్యారమ్ చాంపియన్ ఆదిత్యకు సన్మానం



నవతెలంగాణ - చైతన్యపురి

నేషనల్ క్యారమ్ ఛాంపియన్‌ను ఓడించిన తెలంగాణ రాష్ట్ర క్యారమ్ ఛాంపియన్ యస్. ఆదిత్యను గురువారం సన్మానించారు. రామకృష్ణపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి భవన్‌లో గత వారం కిందట ఎస్ఆర్ మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో 12వ జాతీయ స్థాయి ఓపెన్ క్యారమ్ టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ పోటీలలో నేషనల్ ఛాంపియన్ కె. శ్రీనివాస్‌పై తెలంగాణ రాష్ట్ర క్యారమ్ ఛాంపియన్ యస్.ఆదిత్య విజయం సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆదిత్యను అభినందించి, జ్ఞాపికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ సుధాకర్ చారి, భరద్వాజ, రామ చంద్రారెడ్డి, రాజ గోపాల్, వినయ్, విజయ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, పగిళ్ల పురుషోత్తం, విప్లవ్, సంతోష్, ప్రభ, రాము తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు సహకరించాలి

ఆర్టీఓ రఘునందన్ గౌడ్



నవతెలంగాణ-తుర్కయంజాల్

వివిధ పనుల నిమిత్తం ఆర్టీఏ కార్యాలయానికి వచ్చే వినియోగదారులు ఆర్టీఏ సిబ్బందికి సహకరించాలని ఇబ్రహీంపట్నం ఆర్టీఓ రఘునందన్ గౌడ్ కోరారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్టీఏ కార్యాలయం కిరాయి భవనంలో నడిచిందని, ప్రస్తుతం మన్నెగూడలో ఆధునాతన హంగులతో దాదాపు ఆరు ఎకరాలలో నూతన ఆర్టీఏ కార్యాలయాన్ని నిర్మించామని అన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం షెడ్ నిర్మించామని, దాతల సహాయంతో ఆర్వో వాటర్ ప్లాంట్, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. క్రషర్ మిషన్ల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధిక లోడ్లు, దుమ్ము ధూళితో ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ప్రజల నుంచి అధిక ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. క్రషర్ మిషన్ల యాజమాన్యాలకు ఇప్పటికే సెక్షన్ 199(1),(2)కింద నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. క్రషర్ యాజమాన్యాలను గతం నుంచి హెచ్చరిస్తున్నా పద్ధతి మార్చుకోవడంలేదని మండిపడ్డారు. ఇకపై అధిక లోడ్‌తో వెహికిల్స్ పట్టుబడితే వెంటనే సీజ్ చేసి, కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

మహిళలను

పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● బీజేపీ ఉమెన్స్ పాలసీస్ అండ్ రీసెర్చ్ జాతీయ ఇన్‌చార్జి కరుణా గోపాల్ వర్తకవి

నవతెలంగాణ-నాగోల్

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని బీజేపీ ఉమెన్స్ పాలసీస్ అండ్ రీసెర్చ్ జాతీయ ఇంచార్జి కరుణా గోపాల్ వర్తకవి అన్నారు. నాగోలు డివిజన్‌లోని జి.ఎస్ సిద్దేంద్ర నిలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం స్థాయి మహిళలకు వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, పరిశ్రమల సందర్శనలపై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారంలో పలు సూచనలు, సలహాలు, ప్రభుత్వ పథకాలను ఎలా పొందాలో వనరులు, ప్రోత్సాహం కరువై వ్యాపారాలలో రాణించలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు కూడా వ్యాపారాలలో రాణించి, ఎదగాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు ప్రత్యేకంగా ఎన్నో అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా మహిళల్లో ఉన్న భయాన్ని తొలగించి, వ్యాపారాల వైపు మళ్లించాలనే దిశగా ఈ సదస్సులను నిర్వహించి, కోవే సంస్థ ద్వారా తగిన ఆర్థిక ప్రోత్సాహన్ని అందిస్తున్నట్లు కరుణ గోపాల్ తెలిపారు. తూప్రాన్ లో మహిళలు నిర్వహిస్తున్న పరిశ్రమలకు తీసుకెళ్లి మరి



వివరించారు. ప్రతీ మహిళ తన మేధాశక్తితో పనిచేస్తూ వ్యాపారంలో ముందుకెళ్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని అన్నారు. మహిళలకు వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ...వారికి తగిన ఆర్థిక అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో కోవే సంస్థ జాతీయ సభ్యులు జోత్స్న, కల్పనా శర్మ, లయ, వీణ, శ్యామల, సుజాత, హరిబాబు, చంద్రశేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

సౌత్ జోన్ ఆర్టీఏ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్ సేఫ్టీపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోడ్డు భద్రత నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు ఆస్కారమే ఉండదని సౌత్ జోన్ ఆర్టీవో జి.సదానందం అన్నారు. జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఫలక్‌నుమా డిపోలోని ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్ భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవర్లకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఆర్టీవో సదానందం ఆధ్వర్యంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రోడ్డు నిబంధనలు, ప్రమాదాలకు కారణాలు, నివారణపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. బస్సులో ప్రయాణించేవారి ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయన్నది మరిచిపోరాదని, సిగ్నల్స్ వద్ద స్టాప్ గీతలు దాటరాదని ఈ సందర్భంగా ఆర్టీవో సదానందం సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమని ఆయన తెలిపారు.



కార్పొరేటర్‌కు ఎలాంటి సంబంధం లేదు



● ఏజీఆర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-బడంగ్ పేట్

హెచ్ఎండీఏ డైరెక్టర్ శివ బాలకృష్ణపై వచ్చిన ఆరోపణలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ సర్వేనెంబర్ 148కి కార్పొరేటర్ స్వప్న జంగారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని ఏజీఆర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అన్నారు. బడంగ్‌పేట్ ఏజీఆర్ కాలనీలో కాలనీ వాసులు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బడంగ్‌పేట్‌లోని సర్వేనెంబర్ 148, 149లో 22 ఎకరాల భూమిలో 1987లోనే వెంచర్ చేయడం జరిగిందన్నారు. 1990లోనే నిర్మాణాలకు గ్రామ పంచాయతీ అనుమతి తీసుకొని, ఇంటి నిర్మాణాలను ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ఆ ఇండ్లకు ఇంటి పన్ను లు చెల్లిస్తున్నారని తెలిపారు. 2008లో హెచ్ఎండీఏ ఎల్ఆర్ఎస్ కట్ట పోవడంతో అధిక హెచ్ఎండీ అధికారులు ఎలాంటి సర్వే చేయకుండానే మా కాలనీలోని స్థలాన్ని మాస్టర్ ప్లాన్ లో ఓపెన్ జోన్ గా చూపించారని తెలిపారు. 2013లో నగర పంచాయతీగా ఏర్పడినప్పుడు ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోవడంతో ఆ సమయంలో ఉన్న హెచ్ఎండీఏ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినట్టు గుర్తుచేశారు. 2018లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మా కాలనీకి న్యాయం చేయాలని కోరగా..ఆమె స్పందించి స్థానిక కార్పొరేటర్ స్వప్న జంగారెడ్డి సహకారంతో మున్సిపల్ కమిషనర్ ఎంఆర్ఓ ఆర్డిఓ సర్వే చేసి, కలెక్టర్‌కు రిపోర్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. గత సంవత్సరం 5-2-2023న మున్సిపల్ శాఖ నుండి గెజిట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఓపెన్ స్పేస్ నుండి రెసిడెన్సి జోన్ గా మార్చడంలో కార్పొరేటర్ స్వప్న జంగారెడ్డి మానవత దృక్పథంతో పని చేశారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, నాయకులు బి.రామ్మూర్తి, వి.నరసింహాచారి, జి. రామకృష్ణ, బీ.సవేష్, భలే డానియల్ పాల్గొన్నారు.

'కోక్లియర్ ఇంప్లాంట్' చికిత్స విజయవంతం

● ఆరు నెలల్లో 10 మందికిపైగా ట్రీట్‌మెంట్ నిర్వహించిన 'మెడికవర్ హాస్పిటల్స్' వైద్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పుట్టుకతో వచ్చే లోతైన వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారులకి కోక్లియర్ ఇంప్లాంట్ ద్వారా మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు నూతన జీవితాన్ని అందించారు. హాస్పిటల్‌లోని ఓటోలారిన్జాలజీ విభాగంలో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సంపూర్ణ ఘోష్ వినికిడి లోపంతో బాధపడే అనేక మంది పిల్లలు, పెద్దలకు ఆరు నెలల్లో 10 మందికి పైగా కోక్లియర్ ఇంప్లాంట్‌లను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటోలారిన్జాలజీ విభాగంలో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సంపూర్ణ ఘోష్ మాట్లాడుతూ చాలా మంది చెవుడు ఉన్నకానీ నలుగురిలో చెప్పుకోవడానికి ఇష్టపడరు.. కానీ వారు చెప్పకపోయినా చెప్పేవారికి, చూసే వారికి అర్థం అవుతుందన్నారు. ఇప్పుడున్న అత్యాధునిక చికిత్స ద్వారా మనం సాధ్యమైనంత వరకు వారికీ నూతన జీవితాన్ని అందించవచ్చు అని తెలిపారు. ఈ చిన్నారుల జీవితాల్లో మార్పును కండ్లారా చూడగలిగినందుకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రతి కోక్లియర్ ఇంప్లాంట్ పిల్లల జీవితంలో ఒక లోతైన పరివర్తనను సూచిస్తుంది. వారికి ధ్వని, ప్రసంగం అవకాశాలతో నిండిన భవిష్యత్‌ను అందిస్తుంది" అని డాక్టర్ ఘోష్ చెప్పారు. "వారి ప్రయాణంలో భాగం కావడం, వారి ఆనందాన్ని, వారి కుటుంబాలకు ఉపశమనం కలిగించడం ఒక గౌరవం' అని అన్నారు.

పనితీరు ఇలా..

కోక్లియర్ ఇంప్లాంట్లు బాధితులు తరచుగా కమ్యూనికేషన్, సామాజిక ఏకీకరణలో ముఖ్యమైన సవాళ్లను ఎదురుకుంటున్నారు. ఈ అవసరాన్ని గుర్తించి, మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థిక ఇబ్బందులతో సంబంధం లేకుండా అవసరమైన పిల్లలకు జీవితాన్ని మార్చే శస్త్రచికిత్సలను అందించడానికి ముందుకొచ్చింది. కోక్లియర్ ఇంప్లాంట్ అనేది ఒక పరికరం శస్త్రచికిత్స ఇంప్లాంటేషన్‌ను కలిగి ఉంటుంది. ఇది వినలేని వ్యక్తికి వినికిడిని అనుమతిస్తుంది. ఇది తీవ్రమైన వినికిడి లోపం ఉన్న వారికి సహాయపడుతుంది. వినికిడి సహాయంతో సమానం కాదు. లోపలి చెవిలో, కోక్లియా శ్రవణ (వినికిడి) నాడి ద్వారా ధ్వని ప్రకంపనలను విద్యుత్ ప్రేరణలుగా మారుస్తుంది. ఈ ప్రేరణలు మెదడు ద్వారా వినగల శబ్దాలుగా అనువదించబడతాయి. ధ్వనిని గ్రహించడంలో కోక్లియర్ ఇంప్లాంట్ సహాయపడుతుంది. ఇది సాధారణ వినికిడిని పునరుద్ధరించదు. అయినప్పటికీ, పరిసరాల్లోని పదాలు, శబ్దాలను అర్థం చేసుకోవడంలో ఇది ఒక వ్యక్తికి సహాయపడుతుంది.



10

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com

ప్రేమ్ కుమార్ మృతి..నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని సాయి నగర్‌కు చెందిన ప్రేమ్ కుమార్ అకాల మరణం చెందారు. గురువారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, అజీద్, విఠల్, పవన్, శివ తదితరులు ప్రేమ్ కుమార్ భౌతికకాయనికి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన మృతి వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.

సీఐ సందీప్ కుమార్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ సీఐ సందీప్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురు వారం మర్యాదపూర్వకంగా కలిశారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు, 137వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మోమిన్ భాష ఆధ్వర్యంలో సీఐకి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ, నరసింహగౌడ్, గిరి యాదవ్, రహీం, వెంకటేష్ గౌడ్, గౌసియా, చైనారాణి, చైతన్య, భాగ్యలక్ష్మీ, మంజుల, అంకుష్, శ్రావణ్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి దోహదపడతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రామాంతపూర్ డివిజన్‌లోని పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్‌లో గడ్డం సాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్, స్పోర్ట్స్ ఈవెంట్ ఇనాగ్రేషన్ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వళన వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడారంగంలో నేర్చుకున్న పాఠాలు ఎవరినైనా జీవితంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా నిర్వాహకులు గడ్డం సాయి కిరణ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, గంథం నాగేశ్వరావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ చారి , కాలేరు జై నవీన్, సోమనారాయణ రెడ్డి, సురం శంకర్, బోసాని పవన్ ,ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'దీపదాస్ మున్షి' ని కలిసిన చెన్నారెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి 'దీపదాస్ మున్షి'ని గురువారం వారి నివాసంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఇన్‌చార్జిగా దీపదాస్‌మున్షి నియమితులు కావడం సంతోషకరమన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక సీట్లు గెలవకోవడం ఖాయమనిధీమా వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. గురువారం డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్య లు, పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలా నిర్మాణ పనులు, గాంధీపార్క్‌లో గాంధీ విగ్రహం, ఎస్‌పీ నగర్ లోని సర్దార్ పటేల్ విగ్రహం చుట్టూ గ్రీనరీ ఏర్పాటు, లైటింగ్ తదితర పనులపై కార్పొరేటర్, అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో డీఈ మహేష్, ఏఈ దీపక్ పాల్గొన్నారు.

రామంతాపూర్‌ను మురుగు రహితంగా చేస్తా



- కార్పొరేటర్ బండారు శ్రీవాణి

నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ డివిజన్‌ను మురికి వాడలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ బండారు శ్రీవాణి అన్నారు. గురువారం డివిజన్‌లోని పలు కాలనీల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జీహెచ్ఎంసీ మురికివాడల అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నెహ్రూ నగర్‌ను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. దీంతో నెహ్రూ నగర్‌లో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ నాగమణి, ఏఈ శ్వేత, శ్రీధర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కుమార స్వామి, ఉలుగొండ నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీని త్వరగా ప్రారంభించాలి : బండారి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ హయాంలో రూ.32 కోట్ల వ్యయంతో హెచ్ఎంటీ పెద్ద చెరువపై నిర్మించిన 17.5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్టీపీని త్వరగా ప్రారంభించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో గత ప్రభుత్వం ప్రారంభించలేకపోయిందని, ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్‌శేఖర్‌తో పాటు అధికారులతో కలిసి ఎస్టీపీని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎస్టీపీ మొత్తం 27.5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు ప్రారంభిస్తే హెచ్ఎంటీ నగర్ చెరువులోకి వచ్చే కలుషిత నీటిని శుద్ధి చేయడానికి వీలుందన్నారు. దీంతో చెరువులో గుర్రపు డెక్క పెరగడం తగ్గుతుందని, చుట్టుపక్కల ప్రాంతాల్లో దోమల బెడద తగ్గుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సుబ్రహ్మణ్యం, డీజీఎం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, హెచ్ఎంటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సరస్వతీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నకల్ పుషప్స్‌లో చింతల కృష్ణారెడ్డి వరల్డ్ రికార్డ్



నవతెలంగాణ-ఘట్కేసర్

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, అంకుషాపూంకు చెందిన చింతల కృష్ణారెడ్డి ఒక్క నిమిషంలో 133 నకల్ పుషప్స్ చేసి ప్రపంచ రికార్డ్ సాధించారు. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు కృష్ణారెడ్డికి ప్రశంసా పత్రంతో పాటు మోడల్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమిషంలో 133 నకల్ పుషప్స్ చేయడంతో ఈ గౌరవం దక్కిందని తెలిపారు. త్వరలో గిన్నీస్ బుక్‌లో స్థానం సం పాదిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు.

మల్కాజిగిరిలో జోరుగా అక్రమ నిర్మాణాలు

- చక్రం తిప్పుతున్న చైన్‌మెన్‌లు
- అక్రమ నిర్మాణాలకు అధికారులే అండ దండ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్, నేరేడ్‌మెట్, మౌలాలి డివిజన్లలోని సాయినాథపురంలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతి ఒకలా తీసుకుని, నిర్మాణం మరో విధంగా చేపడుతున్నా చర్యలు తీసుకోక పోగా, నిర్మాణదారులతోనే కుమ్మక్కువుతున్నారు.

చిన్న చిన్న బిల్డింగ్‌లకు అనుమతులు లేవంటూ కూల్చి వేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, బహుళ అంతస్థుల నిర్మాణాలపై ప్రేమ చూపుతూ నామ మాత్రంగా ఇటుకలు తొలగిస్తున్నారని మల్కా జిగిరిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక్కడ అధికారులు మౌనం వహించడానికి కారణం కింది స్థాయిలో సెటిల్‌మెంట్ పనులు చూసే 'చైన్‌మెన్'లు మాత్రమేనన్నది బహిరంగ విషయమే. అనుమతులు లేకున్నా సెల్లర్ జీప్లస్-5 నిర్మాణం చేసినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి సరిపెడుతున్నారంటే వారికి నిర్మాణదారుల నుంచి చైన్‌మెన్‌ల ద్వారా భారీ మొత్తంలో ముడుపులు ముట్టడుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

చక్రం తిప్పుతున్న చైన్‌మెన్‌లు..

కనీసం 100 గజాల స్థలం లేక పోయినా ఆ స్థలంలో సెల్లార్ తవ్వకాలు జరిగాయి. ఓ చిన్న పెంట్‌హౌస్ వేసుకుంటే చైన్‌మెన్‌లు ఆ ఇంటి దగ్గరకు వెళ్లి నిర్మాణదారులను భయభ్రాంతులకు గురి చేస్తూ మా ఆఫీసర్ సార్ రమ్మన్నారు..అంటూ ఇంటి యజమాని లేని సమయంలో ఒంటరిగా ఉన్న ఆడవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధిత మహిళలు వాపోయారు. చైన్‌మెన్‌లు ఆడింది ఆటగా..పాడింది పాటగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు నియంత్రిం చకుండా చైన్‌మెన్‌లు చెప్పిందే వేదంలా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహారించడంతో జీహెచ్ఎంసీకి రావాల్సిన ఆదాయం రాకుండా పోతుంది. అధికారులు చైన్‌మెన్‌లతో కుమ్మక్కై లక్షల రూపాయలు దండుకుంటున్నారని మల్కాజిగిరిలో బహిరంగంగానే ఆరోపణలు వినపడుతున్నాయి. ఇకనైనా మల్కాజిగిరి సర్కిల్‌లో పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలుస్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం



నాలుగు, ఐదు పర్మిషన్ లేని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చాం. ఇంకా ఏమైనా తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్‌యాదవ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్

బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి



- పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కవు
- శ్రీకాంత్ యాదవ్, శంకర్‌గౌడ్
- బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ హెచ్చరించారు. రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్, వికలాంగుల కాలనీ చౌరస్తాలో కార్పొరేటర్ కారింగుల నిహారిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ.10లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ.500 ఏడాదికి 5 గ్యాస్ సిలిండర్ల పంపిణీ లాంటి పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేని బాల్క సుమన్ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పినా మార్పు రాలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కారింగుల శంకర్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్, 28వ డివిజన్ నాయకులు చంద్రశేఖర్, ఐలయ్య, కోట్ల చెన్నారెడ్డి, రాజు యాదవ్, దయాకర్ చారి, యాకాచారి, అశోక్, దేవేందర్, భరత్, రాములు, వెంకన్న, వీరస్వామి, సుజాత, ఆదిలక్ష్మీ ఉమారాణి, గంగ, స్వరూప, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

డీసీఎం వ్యాన్ ఢీకొని బాలుడు మృతి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లో ఓ డీసీఎం వ్యాన్ బీభత్సం సృష్టించింది. డీసీఎం అదుపు తప్పి రోడ్డుపై వెళ్తున్న బాలుడిని ఢీకొట్టడంతో బాలుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరాగాంధీ చౌరస్తా సమీపంలో గల రిలయన్స్ స్మార్ట్‌కు సరుకులు తెచ్చిన వ్యాన్ అదుపుతప్పి రోడ్డుపై వెళ్తున్న పాదచారులను ఢీ కొట్టింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు తల్లితో పాటు వెళ్తున్న బాలుడు తిరుపాల్ (9)ని, అతడి తల్లిని ఢీకొట్టడంతో తల్లికి గాయాలు కాగా, బాలుడు మృతి చెందాడు. డీసీఎం నంబర్ TS12UD 2964 గల వాహనానికి హ్యాండ్ బ్రేక్ వేయకపోవడంతో ప్రమాదం జరిగింది. డ్రైవర్ పరారీ అయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అల్వాల్ పోలీసులు తెలిపారు.

శ్రీదర్శిని హెూటల్‌లో అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని శ్రీదర్శిని హెూటల్‌లో మంగళవారం ఆహారంలో బొద్దింక వచ్చిన విషయం తెలిసిందే. కాగా వివిధ వార్తా పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన మేడ్చల్ మున్సిపల్ అధికారులు గురువారం శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీదర్శిని హెూటల్‌లోని వంట గది, ఇతర పరిసరాలను పరిశీలించి నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు దృష్ట్యా ఇబ్బడి ముబ్బడిగా హెూటల్, రెస్టారెంట్‌లు వెలుస్తున్నాయి. వీటికి కనీస మౌలిక సదుపాయాలైన టాయిలెట్స్, సరైన పార్కింగ్ స్థలం కూడా లేకపోవడం గమనార్హం. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు కొరవడంతో ఇష్టారాజ్యంగా హెూటల్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామీణ బంద్ సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 16వ తేదీన జరుగనున్న పారిశ్రామిక గ్రామీణ బంద్ పోస్టర్‌ను అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినాయకనగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి శోభారాణి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన లేబర్ కోడ్‌లను తీసుకురావడంతో దేశంలో కోట్లాది మంది స్కీమ్ వర్కర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక పని భారంతో, చాలీ చాలని వేతనాలతో కుటుంబాలు గడవక మానసిక ఒత్తిడిని ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేక, అద్దె భవనాలకు అద్దె చెల్లించలేక టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రాలను నడపటమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే సేవలను కూడా అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్నారని తెలిపారు. ఓ పక్క అధికారుల ఒత్తిడితో పాటు రాజకీయ వేధింపులు భరించలేక మానసికంగా చితికిపోతున్నారని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ టీచరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సొంత భవనాలు నిర్మించాలని, ఆరోగ్య భద్రత, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌లో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళలు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రమా, రాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

సత్య హరిశ్చంద్ర నాటకం రసభరితం



నవతెలంగాణ-కల్చరల్

బలిజేపల్లి లక్ష్మీకాంతం రచించిన సత్య హరిశ్చంద్ర నాటకం డాక్టర్ శూల పాణి నిర్వహణలో రస రమ్యంగా ప్రదర్శించారు. శ్రీ త్యాగరాయ గానసభలోని లలిత కళా వేదికపై గాన సభ నిర్వహణలో విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ కే.వీ రమణ జన్మదిన సందర్భంగా జరుగుతున్న కళా సప్తాహమ్‌లో భాగంగా సత్య హరిశ్చంద్ర నాటకంలోని ఘట్టాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ పాల్గొని కళాకారులను అభినందించారు. గాయకుడు త్రినాథరావు, గానసభ పాలక మండలి సభ్యులు బండి శ్రీనివాస్ ద్రావిడలు పాల్గొనగా, గానసభకు అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించారు.

బొద్దింకలు, పురుగులు పడ్డ ఆహారం తిని..

మల్లారెడ్డి కళాశాల విద్యార్థులకు అస్వస్థత





బొద్దింక పడిన ఆహారం

నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తీరు నిత్యం వివాదాస్పదంగా మారుతోం ది. ఫీజు చెల్లించలేదనే నెపంతో యాజమాన్యం వేధింపులు భరించలేక ఓ విద్యార్థిని యూనివర్సిటీ హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే బుధవారం రాత్రి యూనివర్సిటీ హాస్టల్‌లో బొద్దింకలు, పురుగులు ఉన్న ఆహారం తిని సుమారు 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా ముగ్గురు విద్యార్థులకు పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.

మల్లారెడ్డి యూనివర్సిటీ ముందు విద్యార్థి సంఘాలు ఆందోళన

కళాశాల యాజమాన్య నిర్లక్ష్యపు వైఖరితో మల్లారెడ్డి యూనివర్సిటీలోని విద్యార్థినిలు యూనివర్సిటీ ముందు ఆహారంలో బొద్దింకలు పడి పలువురు అస్వస్థకు గురైనా పట్టించుకోక పోగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆందోళనకు దిగారు. ఇన్‌చార్జి ప్రవీణ్ రెడ్డి పరోక్షంగా విద్యార్థినిలను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. మల్లారెడ్డి యూనివర్సిటీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు యూనివర్సిటీ ముందు విద్యార్థినులకు మద్దతుగా ఆందోళనకు దిగారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థకు గురైన వారికి కనీసం ప్రథమ చికిత్స అందించలేదన్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘంటసాలకు గాయకుల స్వర నీరాజనం



నవతెలంగాణ-కల్చరల్

విఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు మరణించి ఐదు దశాబ్దాలు కావస్తున్నా ఆయన పాడిన పాటలు నేటికీ జన సామాన్యంలో నిలిచే ఉన్నాయని పలువురు ప్రముఖులు కొనియాడారు. శ్రీత్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ రామ సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో పాడుతా తీయగా శీర్షికన ఘంటసాల పాటల జ్ఞాపకాలను గాయనీ గాయకులు మధురంగా ఆలపించారు. వినోద్‌బాబు, సురేఖ, బాల కామేశ్వరరావు వై.ఎస్.రామకష్ణ, ప్రభాకర్,హేంవతి, అభిజ్ఞ, శశికళ తదితరులు సోలో యుగళ గీతాలను గానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారి వెంకట్ గరికపాటి మాట్లాడుతూ.. విఖ్యాత తెలుగు నటులకు ఘంటసాల గళం వారి నటనకు దోహదపడి వారి సినిమాలు విజయవంతం అయ్యాయని పేర్కొన్నారు. వంశీ రామరాజు మాట్లాడుతూ నిర్వాహకుడు చంద్ర శేఖర్, బాలు అభిమాని అని అంకిత భావంతో కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రశంసించారు. గొర్తి చంద్ర శేఖర్ స్వాగతం పలికారు.

కాలనీ అభివృద్ధిలో నా మద్దతు ఉంటుంది



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కాలనీ అభివృద్ధిలో నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద్ అన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లికి చెందిన ఏబీఆర్ ప్రణవ్ ఆంటిలియా నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నియమితులైన జి.మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. నాగేశ్వర్ రావులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అమెజాన్ ఫ్యాషన్‌తో.. ప్రతీ క్షణం ఫ్యాషనబుల్..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న వాలంటైన్స్ డే సందర్భంగా ప్రేమికులు, భార్యాభర్తలు, ఇతరులు తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేయడానికి అమేజాన్ ఫ్యాషన్ ఒక పరిపూర్ణమైన కాన్వాస్‌గా వచ్చింది. ఈ సందర్భంలో అర్థవంతమైన బహుమతులు ఇచ్చే అనుభవాన్ని పెంచడానికి, అమేజాన్ ఫ్యాషన్, పరిపూర్ణ మైన గమ్యస్థానం, 1200పైగా బ్రాండ్స్ నుంచి 45 లక్షలపైగా స్టైల్స్ తో స్టైలిష్ ఎంపికల విభిన్నమైన శ్రేణిని తీసుకొచ్చింది. అమెజాన్ ఫ్యాషన్ వివిధ అభిరుచులు, ప్రాధాన్యతలకు సేవలు అందించే కలక్షన్‌ను రూపొందించింది.

బస్ డిపో, మెడికల్ కళాశాల సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుంది..



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో బస్ డిపో, మెడికల్ కళాశాల ఏర్పాటు కొరకు, రహదారుల విస్తరణ సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్ ప్రభుత్వాల పనితీరును ఎండగట్టారు. ఆయా వసతుల కొరకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష గురువారం నాటికి మూడవ రోజు చేరిన సందర్భంగా ఆయన పాల్గొని, సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి ఎం.సహదేవ్ రెడ్డి అధ్యక్షత వహించగా దీక్షలో బాబు, రాములు, సోమయ్య, ఆశయ్యలకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. సీపీఐ నిర్వహిస్తున్న పోరాటం వల్ల జగద్గిరిగుట్ట ప్రజలు, నియోజకవర్గ ప్రజల్లో కూడా మంచి స్పందన వచ్చిందని పలువురు అభినందనలు తెల్పటంతో పాటు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి సాధించుకోవాలని తెలుపుతున్నారన్నారు. పై డిమాండ్లను సాదించేంత వరకు ఉద్యమాన్ని అనేక పోరాట రూపాల్లో కొనసాగిస్తామని హెచ్చరించారు. జగద్గిరిగుట్ట ప్రజలందరూ కూడా వసతుల కల్పన కోసం భాగస్వాములు కావాలని కోరారు. సీపీఐ చేసే పోరాటాలు ఎన్నికల్లో మెప్పు పొందడానికి కాదని ప్రజల కోసమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మైక్ వెంకటేష్, మున్సిపల్ అధ్యక్షులు చర్లపల్లి రాములు, ఏఐవైఎఫ్ నాయకులు రాజు, బాబు, సామెల్, ఇమామ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై అవగాహన



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్ వారి సౌజన్యంతో (ఎమ్మెస్ ఎంఎంఈ) మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ హైదరాబాద్ ఎస్.సుమతి, సిఎస్ఐఆర్ - సిఎస్ఎప్టి ఆర్ఐ రిసోర్స్ సెంటర్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ పి.జి ప్రభాకర్‌లు హాజరయ్యారు. ఉపాధి అవకాశాలను ఫుడ్డు ప్రాసెసింగ్ రంగలో ఉన్న అవకాశాలను చక్కగా వివరించారు. డాక్టర్ వి. కిరణ్ కుమార్, చీఫ్ మేనేజర్ టెక్నికల్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్, ప్లాస్టిక్ రంగంలో ఎంఎస్ఎంఈ అందిస్తున్న ప్రోత్సాహాలు గురించి చక్కగా వివరించారు. ప్యాకింగ్ రంగంలో ఉన్న అవకాశాలు మరి ప్రోత్సాహాలు ఎన్ .నటరాజ్, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ , వారు చక్కటి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ మూడో డివిజన్ కార్పొరేటర్ బి.వెంకట రామయ్య పాల్గొని ఎంఎస్ఎం ఈ అందిస్తున్న ప్రోత్సాహాలు గ0 అందరూ అవగాహన కలిగి మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆయన ఆశించారు. అదేవిధంగా లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. సుందరయ్య భవన్ నిర్వహణ కమిటీ కన్వీనర్ మల్లయ్య చారి మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరెన్నో జరగాలని అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలకి సుందరయ్య భవన్ నిర్వహణ కమిటీ ఎప్పుడూ ముందుంటుందని అని తెలియపరిచారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి వ్యాపారానికి సంబంధించి అవగాహన కార్యక్రమాలు అనేకం ఇంకా నిర్వహిస్తామని తెలియపరిచారు. ఇలాంటి అవకాశాన్ని అందరూ వినియోగించుకొని చక్కటి వ్యాపారవేత్తలుగా ఎదగాలని కోరారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన ప్రతి కార్యక్రమాలకి సహకరిస్తున్న ప్రగతి నగర్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి దళిత ఐక్యవేదిక అధ్యక్షులు మేకల నగేష్, మిక్కి తెలంగాణ ప్రధాన కార్యదర్శి బక్క నరసింహ వారి బృందం, జెవివి ప్రగతినగర్ అధ్యక్షులు శంకర్ రావు, ఆటో కార్మికుల సంఘం నాయకులు సభ్యులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, యువతి యువకులు, ఔత్సాహిక వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ప్రజా అవసరాలకే చెందాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, సీపీఐ నాయకులు వంగాల శ్రీనివాస్
- డీసీకి సీపీఐ, కాంగ్రెస్ నేతల వినతి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్‌ల్లోని కొన్ని ప్రాంతాల్లో గల ప్రభుత్వ స్థలాలపై అక్రమార్కులు పంజా విసురుతున్నారని, ప్రజాప్రతినిధుల అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ స్థలం ప్రజా అవసరాలకే చెందాలని ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి, సీపీఐ నాయకులు వంగాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోని గురుమూర్తి నగర్ బస్తీలో గత కొన్నేండ్ల క్రితం కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ మరుగుదొడ్ల స్థలం అధికారులు స్వాధీనం చేసుకొని స్థానిక బస్తీ వాసులకు ఉపయోగపడే విధంగా అవసరాలకు వాడాలని తెలిపారు. దీనిపై కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు గతంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి సర్కిల్ అధికారులు వివరణ ఇవ్వాలని, భూకబ్జాలు ఆపాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన ఉప కమిషనర్ నరసింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ నరసింహ మాట్లాడుతూ కబ్జాకు గురైన స్థలంపై తక్షణమే విచారణ జరిపి, ఈ స్థలం ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్, ఆరిఫ్, పాల్గొన్న వారిలో ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం వివిధ కాలనీలకు చెందిన పలువురు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను తన నివాసం వద్ద కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. మరికొందరు కాలనీలోని అసంపూర్తిగా మిగిలిపోయిన పనులపై ఎమ్మెల్యేకి వినతిపత్రాలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లా ఓటర్లు 28,75,907

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి
- తుది ఓటర్ జాబితా విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 ప్రకారం నమోదులు, తొలగింపులు అనంతరం జిల్లాలో 28,75,907 మంది ఓటర్లుగా నమోదైనట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించి జిల్లాలో తుది ప్రచురణ షెడ్యూల్ సవరించిన ఓటర్ జాబితాను విడుదల చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్వో హరిప్రియతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటర్ జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 10,264 మంది యువత కొత్తగా ఓటర్ జాబితాలో చేరినట్టు తెలిపారు. ఇందులో సర్వీస్ ఓటర్లు 715 మంది, వికలాంగులు 26,207, పురుషులు 14,83,448 మంది, స్త్రీలు 13,92,074 మంది, ట్రాన్స్ జెండర్స్ 385 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. 80 ఏండ్లకు పైబడిన వయోవద్ధులు, వికలాంగులు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకుంటే వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. మరణించిన వారి ఓట్లను జాబితా నుంచి తొలగించాలని పార్టీ ప్రతినిధులు కోరగా.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం తొలగిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్‌లో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును అదనపు కలెక్టర్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మెదడుకు పదును పెడితే నిపుణులౌతారు



- మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయకుమారి
- నవజ్యోతి పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫియస్టా 2024 ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుండే మెదడుకు పదును పెడితే భావితరాలు గర్వించే నిపుణులౌతారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ.విజయకుమారి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ పట్వారి నగర్ నవజ్యోతి పాఠశాలలో 8,9 రెండు రోజులపాటు జరగనున్న వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫియస్టా 2024) కార్యక్రమాన్ని గురువారం మండల విద్యాశాఖాధికారి వి.ఆంజనేయులు, నవజ్యోతి విద్యా సంస్థల చైర్మెన్ మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, క్రీడలు, శాస్త్రసాంకేతిక రంగాలలో రాణించి మన ప్రాంత, జిల్లా, రాష్ట్ర, దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయాలని విద్యార్థులను ఆకాంక్షించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పలు అంశాలతో కూడిన ఆకృతులను తయారుచేసిన విద్యార్థులను ప్రశంసించారు. ప్రధానం గా పాఠశాల క్యాంపస్‌లో గత వారం రోజులపాటు విద్యార్థులు, అధ్యాపకులు శ్రమించి భారతదేశ చిత్రపటాన్ని వేసి అందులో రాష్ట్రాలను ఆయా పట్టణ ప్రాంతాల్లో ప్రసిద్ధికెక్కిన కట్టడాల కళారూపాలతో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తి కొనసాగించి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖాధికారి వి.ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో నవజ్యోతి పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులకు ఎంపిక కావడం హర్షణీయమని ఈ ప్రాంతానికే తలమానికంగా నిలిచారని అందుకు పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల చైర్మెన్ ఎం.ఇందిరా రెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మూడున్నర దశాబ్దాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దామన్నారు. అనంతరం చిన్నారి విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు ఆదిత్య కృష్ణ,రూపాంజలి,గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాములు,సంఘ సేవకులు కృష్ణారెడ్డి, మాధవరెడ్డి ఎంఎల్‌ఓ. రమేష్, ఎం.ఆర్.పి, ఏ.ఆర్.సి.బాబు, తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సోనాలికా 'హెవీ డ్యూటీ ట్రాక్టర్స్' ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోనాలికా 40-75 హెచ్‌పీలో 10 టైగర్ అధునాతన హెవీ డ్యూటీ ట్రాక్టర్లతో 2024ని ప్రారంభించింది. ఇప్పుడు ఇది భారతీయ రైతులకు అందుబాటులో ఉంది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ 'భారతదేశంలో వ్యవసాయం ఎంపికలతో నిండి ఉన్నది. టైగర్ సిరీస్ భారతీయ రైతుల అవసరాలు, వారి ప్రాంతీయ వైవిధ్యంతో బాగా ప్రాచీణ్యం ఉన్నందున, ఈ కొత్త సిరీస్ అత్యంత శక్తివంతమైనదిగా ఉంటుందని భావిస్తున్నాం' అనితెలిపారు.

సీసీ రోడ్డు పనులను పరివేక్షించిన భరత సింహారెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో ఏరోనాటికల్ కాలనీలో నూతనంగా మంజూరై నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి స్థానికులతో కలిసి గురువారం పరివేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లోపించకూడదన్నారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు లాభాపేక్షతో కాకుండా సేవాభావంతో మన్నికగా ఉండేలా పనిచేయాలన్నారు. రెండు మూడు రోజులపాటు స్థానికులకు రాకపోకలకు ఇబ్బంది కలిగిన వారు సహకరించాలని కోరారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ అధికారులకు, కాంట్రాక్టర్లకు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కనకయ్య, ప్రసాద్ శర్మ, ముకుందం, సాంబయ్య, యేశోధ, పద్మ లక్ష్మి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

బస్తీ వాసులను కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఉదయం 8 గంటల నుంచి మహంకాళి నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి 500.501 బూత్ నెంబర్లలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, గావ్ చలో ఇన్‌చార్జి డాక్టర్ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా పలు బస్తీల్లో ప్రజలను కలిసి గత రెండు పర్యాయాలుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మణి భూషణ్, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, అసెంబ్లీ ప్రబారి నరేందర్ రెడ్డి, నేషనల్ కోనేటర్ కుమార్ యాదవ్, జిల్లా సెక్రెటరీ మాజీ కేశవరావు, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

నూతన సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ వికర్ సెక్షన్ కాలనీ, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అభినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్ కాలనీ అసోసియేషన్ వాసులు, కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారా లు ఎల్లవేళలా ఉంటాయనీ, ఏ చిన్న సమస్య ఉన్నా కార్పొరేటర్ దృష్టికి గాని, తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచే సారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నగర్ వికర్ సెక్షన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కె.కొండల్ రావు, ఉపాధ్యక్షులు కె.నాగార్జున చారి, రాజశేఖర్, కార్యదర్శులు వినయ్, పోతురాజు, కోశాధికారి బాలలింగం, మునేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, కిషన్, తానారాం గోపీనాథ్ సూరి కాలనీ వాసులు సూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు పీఆర్‌టీయూటీఎస్ డైరీల బహుకరణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

గురువారం రోజున ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్‌టీయూటీఎస్) కూకట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సీనియర్ సంఘ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు రాజమౌళి సౌజన్యంతో, నేమ్ ప్లేట్స్ సంఘం పక్షాన యూనియన్ డైరీలను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంషీగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజమౌళి మాట్లాడుతూ.. నేమ్ ప్లేట్ అనేది వృత్తి గౌరవాన్ని, హెూదాను పెంచి ఉద్యోగి మరింత బాగా పనిచేసే విధంగా ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్, పర్మగళ్ళ నరసింహులు మాట్లాడుతూ.. సంఘ పక్షాన ఇచ్చిన డైరీ ఉద్యోగ ఉపాధ్యాయులకు హక్కులు, విధులు తెలియజేయడంతో పాటు ఉద్యోగులకు అవసరమగు సమగ్ర సమాచారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సంఘ పక్షాన నేమ్ ప్లేట్స్ బహూకరించిన రాజమౌళిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు సమస్యలను సంఘానికి వదిలిపెట్టి విద్యార్థుల అభ్యసన అభివృద్ధికై పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నరసింహులు, కిషన్ సంఘ రాష్ట్ర బాధ్యులు నరేందర్ రెడ్డి, సిద్దయ్య, విట్టల్, రమేష్ చంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు ప్రతిష్టాత్మక పురస్కారం

గోల్డెన్ పీకాక్ నేషనల్ ట్రైనింగ్ అవార్డుకు ఎంపిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరానికి చెందిన ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు ప్రతిష్టాత్మక పురస్కారం వరించింది. ఈఏడాది గోల్డెన్ పీకాక్ నేషనల్ ట్రైనింగ్ అవార్డుకు ఎంపికైనందుకు గర్విస్తున్నట్టు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జీవి రామేశ్వర్ రావు ప్రకటించారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కమిషన్ ఆఫ్ కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియా రిఫామ్స్ మాజీ చైర్మన్ జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య అవార్డుల ఎంపికకు జ్యూరీగా వ్యవహరించారని తెలిపారు. యుఏఇ, అబూదాబిలోని హెూటల్ గ్రాండ్ హయత్‌లో వచ్చేనెల 5న అవార్డు ప్రదానం చేయనున్నట్టు నిర్వాహకులు ఆహ్వానం పంపినట్టు డాక్టర్ జి.రామేశ్వర్ రావు తెలిపారు. తమ సంస్థ యొక్క బ్రాండ్ ఇమేజ్ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క ఉద్యోగికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పార్క్‌ను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

టీఆర్‌టీ పార్కును గురువారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కు పచ్చదనానికి కృషి చేస్తున్నామని, కాలనీ వాసులు సాయంత్రం వేళ కూర్చోవడా నికి బెంచులు ఏర్పాటు చేస్తున్నామని,. త్వరలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే ఎమ్మెల్యే పద్మారావు మంజూరు చేయించారని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని ఇంది రానగర్, టీఆర్‌టీ పార్క్‌లో ఓపెన్‌జిమ్ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేకర్, తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మసబ్ ట్యాంక్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా సీహెచ్ గంగాధర్ బాధ్యతలు చేపట్టారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో వాద నలు జరుగుతున్న కీలక సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటుచేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, మాదిగ, మాదిగ ఉప కులాల విద్యార్థుల తరపున ధన్య వాదాలు చెప్పారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ ఓయూ కాం గ్రెస్ విద్యార్థి నాయకుడు ఆధ్వర్యంలో గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాల మూడు దశాబ్దాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ కోసం దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనంలో ఎస్సీ వర్గీకరణపై వాదనలు జరుగుతున్న కీలక సందర్భంలో, ఎల్లప్పుడూ మాదిగలకు, ఎస్సీ వర్గీకరణ పోరాటాలకు బాసటగా నిలిచి, తెలంగాణలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చి దానికి అనుగుణంగా సుప్రీంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించడానికి మాజీ సోలిసీటర్ జనరల్ ప్రముఖ న్యాయవాది వివేక్ కృష్ణ దన్నుని ఏర్పాటుచేసిన సీఎం రేవంత్‌రెడ్డికి మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థుల మేధావుల పక్షాన నరసింహ కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు అంబేద్కర్ ,సురేష్ ,క్రాం తి ప్రశాంత్, విజయ్ ,మంద రాజు, హరి ,సంజు సాయి, పార్థు, పుట్ట రంజిత్ ,అనిల్ ,జింక రాజు ,కొండారెడ్డిపల్లి శేఖర్ ,నక్క వెంకటేష్ , రవితేజ పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తా



- త్రికాల మనోజ్‌కుమార్

నవతెలంగాణ-బేగంపేట

ముదిరాజ్ సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ(ఎ)బ్లాక్ అధ్యక్షులుగా త్రికాల మనోజ్ కుమార్‌ని ఎన్నికున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ పదవీ బాధ్యతల్ని ఇచ్చినం దుకుగాను కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డికు, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.అనిల్ కుమార్ యాదవ్‌కు, పీసీసీ ప్రధాన కార్యదర్శి సనత్‌నగర్ నియోజకవర్గ, ఇన్‌చార్జి కోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ సనత్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న వివిధ సమస్య లపైన అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని, రాబోయే సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మరింత పటిష్ట పరిచి అందరు కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని ముందుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం, ఆరు గ్యారెంటీ స్కీంలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తానని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు



- ఎన్ఐఎం ఎస్ఎంఈ, డాక్టర్ శ్రీకాంత్‌శర్మ

నవతెలంగాణ-బంజారాహిల్స్

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రోస్మాండ్ మీడియా ఎంటర్‌ప్రైజేస్, హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో నిమ్స్ మే క్యాంపస్‌ను ఈనెల 15 16 తేదీల్లో శాస్త్రీయ తేనెటీగ పెంపకంపై రెండు రోజుల జాతీయ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిమ్స్ మే ఫ్యాకల్టీ డాక్టర్ శ్రీకాంత్ శర్మ తెలిపారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫ్యాకల్టీలు కులకర్ణి శ్రీనివాసులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వారు మాటాడుతూ అంతర్జాతీయ స్థాయిలో విపరీతమైన డిమాండ్ ఉన్న తేనే రాయల్ జల్లియన్ బాల్స్ వాక్స్‌ప్రొపోలిస్ వేనం వంటి హనీబీ ఉత్పత్తులను పెంచేందుకు గ్రామీణ ప్రాంత రైతులకు, నిరుద్యోగులు చదువుకున్న యువతకు ప్రోత్సాహకం అందించేందుకు ఈ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ బిబోర్డు అధికారులు సైంటిస్టులు తేనెటీగల పెం పకంపై అనుభవం ఉన్న నిపుణులు ఈ సదస్సులో పాల్గొని వారి సమస్యలను నివృత్తి చేసి ప్రసం గించనున్నట్లు తెలిపారు. జాతీయ వ్యవసాయ అధికారులు హార్టికల్చర్ అధికారులు ఫారెస్ట్ అగ్రి కల్చర్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సులో ప్రదర్శనలను ప్రదర్శించి ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ బీబిఆర్ఎస్ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మే యర్ బాబా ఫసివుద్దీన్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి కాం గ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు సమాచారం. గురువారం బీఆర్ఎస్ పార్టీ సభ్య త్వానికి, మీడియా స్పోక్ పర్సన్ సభ్యత్వానికి రాజీనామా చేసి మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాబా లేఖలో తన ఆవేదనను వెలిబుచ్చినట్లు తెలిపారు. 22 సంవత్సరాలుగా బీఆర్ఎస్ జండా గుండెల నిండా పెట్టుకుని స్టూ డెంట్ నాయకుడుగా ఉద్యమంలో పాల్గొని, లాటి దెబ్బలు తిని బిఆర్ఎస్ పార్టీ కి అండగా ఉన్నా నని, అలా ంటి నన్ను గత నాలుగు సంవత్సరాలుగా సొంత పార్టీలో ఉన్న నాయకులు ఎదగనీయకుండా అడ్డుపడి నాకు రాజకీయ భవి ష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నించారని, నన్ను భౌతికంగా కూడా నష్టం జరపాలని చూశారని అలాంటి నాయకులపై ఎన్నిసార్లు అధిష్టానానికి ఫిర్యాదు చేసిన నాకు న్యాయం చేయలేదని, అందుకే మనస్థాపంతో బీఆర్ఎస్‌కి రాజీనామా చేశానని తెలిపారు. విలువలు లేకుండా పార్టీలో కొన సాగించలేని త్వరలో బోరబండ డివిజన్ ప్రజలతో చర్చించి నా కార్యాచరణ కొనసాగిస్తానని అన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్ల సిబ్బంది ధర్నా

- పని భారం పెరిగిందని ఆందోళన
- రీడింగ్ పనులను నిలిపివేసిన రీడర్స్





నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడింగ్ సిబ్బంది నిరసన గలమెత్తారు.వారి సమస్యల పరిష్కార సాధన కోసం గురువారం ఆ శాఖ యూనియన్ ద్వారా మీటర్ రీడింగ్ సిబ్బంది తిరుమలగిరి గన్‌రాక్ ఎస్సీ కార్యా ల యం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠా యించి వెంటనే ఈ సమస్యలను ప్రభుత్వం పరి ష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన మీటర్ రీడర్స్ సిబ్బంది పాల్గొని వారి బాధలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గురువారం నుంచి ఇంటింటికి తిరిగి బిల్లింగ్ రీడి ంగ్‌తో పాటు రేషన్‌కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నెంబర్ ఎం ట్రీ చేయాలని, మీటర్ రీడర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.అయితే సర్కారు ఆదేశాలపై మీటర్ రీడర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమకు పనిభారం పెరుగుతుందని, అదనంగా డబ్బులు చెల్లిస్తేనే పనిచేస్తా మని మీటర్ రీడర్లు తెలిపారని, వారికి పనికి తగ్గ వేతనం చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పష్ట మైన హామీ వచ్చేవరకు రీడింగ్ తీసేది లేదని తెగేసిచెబు తున్నారు.ఈనేపథ్యంలో గృహజ్యోతి పథకం అమలుపై సందిగ్ధ త నెల కొందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.మీటర్ రీడర్ల డిమాండ్‌పై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.



నవతెలంగాణ-కల్చరల్

విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ కేవీ రమణ 72వ జన్మ దినసందర్భంలో ఆయన స్వగృహ కార్యాలయంలో ఎందరో సాహితీవేత్తలు కళాకారులు సాంస్కృతిక సంస్థల ప్రముఖులు జర్నలిస్టు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర గీతం గుర్తింపు పొందిన జయ జయ తెలంగాణ గీత రచయిత అందెశ్రీ రమణకు శుభాకాంక్షలు తెలుపగా డాక్టర్ రమణ శాలువా తో సత్కరించి అందెశ్రీ నీ అభినందించారు. టీ వీ.సీరియల్స్ దర్శక నిర్మాత నాగబాల సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణలోని ప్రైవేట్ యూనివర్సిటీలో ఫీజుల నియంత్రణ చట్టం తెచ్చి ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అఖిల భారత సాంకేతిక విద్య మండలిలో అధికారులను కలిసి ఫిర్యాదు చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ యూనివర్సిటీలో ఫీజులు నియంత్రణ లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్టు ఫీజులు వసూలు చేస్తున్నారని, అంతే కాకుండా ప్రయివేట్ యూనివర్సిటీలో రూల్‌ఆఫ్ రిజర్వేషన్ అమలుపరచాలని యూజీసీ నిర్ణయించినా తెలంగాణలోని ప్రైవేట్ యూనివర్సిటీలో రిజర్వేషన్ అమలు చేయడం లేదన్నారు. వర్సిటీలో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వలన ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు విద్య అనేది అందని ద్రాక్షగా మారింది.రాష్ట్రంలోని ప్రైవేట్ వర్సిటీలో విద్యా ర్థులకు సరైన మౌలిక వసతులు అర్హతలు ఉన్న సిబ్బంది లేకుండానే విద్యను అందిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో ప్రైవేట్ యూనివర్సిటీలు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ అడ్మిషన్ల దగ్గర నుంచి ఫీజుల ఖరారు పరీక్షలు నిర్వహణ వంటి అనేక అంశాలు సొంత షెడ్యూల్ ని అమలు చేస్తూ పేదవానికి విద్యను అందని ద్రాక్షగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని విద్యార్థులకు న్యాయం జరిగేలా రూల్ ఆఫ్ రిజర్వే షన్లు అమలు చేసి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో మహేశ్ యాదవ్, వంశీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి



- సంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ-బంజారాహిల్స్

లంబాడీల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ జయంతి రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని సంగా రాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దారావత్ గణేశ్ నాయక్ అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఆ వర్గాలు పండుగలా జరుపుకుంటాయనీ అత్యధిక గిరిజన జనా భా కలిగిన రాష్ట్రంలో వారు ఆరాదీంచే సేవాలాల్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. గతంలోనే కాంగ్రెస్ పార్టీ తమకు హామీ ఇచ్చిందని, పండుగ దగ్గర పడుతున్న తరుణంలో నేటి వరకు ఎలాంటి స్పందన లేదు 12వ తేదీ సాయంత్రం 6గంటలలోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని, లేని పక్షంలో 13న అసెంబ్లీని, ఆయన నివాసాన్ని ముట్టడిస్తా మని, పోడియం వద్దకు వెళ్లి లేదంటే 15న సీఎం ఇంటి ముందే బోగ్‌బండార్ వేడుకలను నిర్వహించి నిరసన తెలుపుతామన్నారు. వెంటనే సీఎం తన వైఖరిని ప్రకటిం చాలి, పార్లమెంట్ ఎన్నిల్లో మూడు ఎంపీస్థానాలు కేటా యించి రాష్ట్ర కేబినేట్‌లో లంబాడీలకు మంత్రి పదవీ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలోనే సంఘం నూతన జాతీయ, రాష్ట్రకమిటీలను ప్రకటించారు. సంగారాభేరీ లంబాడ హక్కుల పోరాటసమితి జాతీయ అధ్యక్షులుగా పి.శ్రీనివాస్‌నాయక ఉపాధ్యక్షులు ఎస్.బాలునాయక్, ప్రధాన కార్యదర్శులుగా కృష్ణా జాదవ్, దేశానాయక్, రాష్ట్ర అధ్యక్షులుగా దారావత్ గణేశ్ నాయ క్, రాష్ట్ర ఇన్ చార్జిగా బానోత్ రంజిత్నాయక్, ప్రధాన కార్యద ర్శులుగా జలందర్ నాయక్. బి.సుధీర్ చక్రవరి, ఉపాధ్యక్షులుగా నేనావత్ రాజు నాయక్, మహిళా అధ్యక్షురాలిగా అజ్మీరా సుశీలానయక్, రాష్ట్రఇన్‌చార్జిగా దేవిబాయి ఎన్నుకున్నారు.

మానవతకు చిరునామా రమణాచారి



- ప్రముఖుల ప్రశంస

నవతెలంగాణ-కల్చరల్

కళల పట్ల ఆసక్తి కళాకారుల పై ఆప్యాయత చూపే రమణా చారి మానవత కు చిరునామా అని ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై యువ కళా వాహిని సత్కలభారతి, తెలంగాణ రాష్ట్ర జానపద కళా కారుల సంఘం నిర్వహణలో విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి డాక్టర్ కె వి రమణ జన్మ దిన సందర్భంలో సతీ సమేతంగా ఆయనకు ఘన సన్మానం చేశారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు సాహితీ వేత్తలు అయన పై ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్య అతిథిగా అక్కినేని నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు మాట్లాడుతూ ఎొక వ్యక్తి జన్మ దినం పదిరోజుల పైగా నిర్వహించటం అరుదనీ కేవలం అది రమణాచారి విషయం లోనే ప్రతి ఏటా జరుగుతోంది అని అన్నారు అధ్యక్షత వహించిన సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికష్ణ మాట్లాడుతూ ప్రతి కళాకారుడు కళ్ళలో వెలుగు నింపాలని కోరుకునే రమణాచారి నిలువెత్తు మానవతా మూర్తి అన్నారు. సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ రమణ ఎన్ని అధికార పదవులు చేపట్టినా ప్రజల సేవే పరమావధి పనిచేశారని వివ రించారు. సమైఖ్య భారతి స్థాపకు డు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అధికార పార్టీ కీ వారధిలా కాకుండా ప్రజల కు ప్రభుత్వానికి వారధిలా రమణాచారి పని చేశారని అందుకే అయన అజాత శత్రువు అన్నారు. యువ కళావాహిని అధ్యక్షుడులంక లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. వంగా శ్రీనివాస్‌గౌడ్ నిర్వహణలో జానపద కళాప్రదర్శనలు చైతన్య కళాభారతి వారిచే స్వప్నం రాల్చిన అమతం నాటిక ఆకట్టుకున్నాయి.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ

- లేకుంటే చలో అసెంబ్లీకి నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయిం చాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం నిజాం కళాశాల విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశమయ్యారు. అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా విగ్నేష్, అభి మన్యుని ఎన్నుకున్నారు.ముఖ్య అతిథి నిజాం కళాశాల ప్రొఫెసర్ జానకిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సినిమాల ప్రభావంతో చాలామంది విద్యా ర్థులు నష్టపోతున్నారని, సినిమాలో హీరోలాగా ఉండా లని నేటితరం ఆలోచిస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నా రు. దేశం కోసం.. విద్యార్థి లోకం కోసం పనిచేసి జీవి తాన్ని త్యాగం చేసిన భగత్ సింగ్ లాంటి నాయకులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు.

హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగానికి 2014 నుంచి 2023 వరకు క్రమంగా బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గాయని, ప్రతియేటా తగ్గుతున్న ఈ కేటాయింపులతో సర్కారు బడులు అంపశయ్యకు దగ్గరవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి బడ్జెట్‌లో విద్యా రంగానికి 10.89 శాతం నిధులు కేటాయిస్తే.. 2023 రాష్ట్ర బడ్జెట్లో 6.57 శాతానికి నిధులు పడిపోయాయని గుర్తుచేశారు. ఈ కేటాయిస్తున్న నిధులూ కేవలం జీతాల కోసం తప్ప అభివృద్ధికి ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. కనీసం 20 శాతం నిధులైన రాష్ట్రాల స్థాయిలో కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్న. తెలంగాణలో మాత్రం పాలకులు ప్రతియేటా నిధులు తగ్గించడం శోచనీయమన్నారు. ఈ బడ్జెట్‌లో విద్యా రంగానికి సరైన నిధులు కేటాయించకపోతే అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తామని ఆశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమాన్ నాయక్, నాయకులు శశాంక్, స్టాలిన్, నవీన్, అఖిల్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే విజయం సాధిస్తారు

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు కష్టపడి చదివితే విజయం సాధిస్తారని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని ఎన్‌బీటీ నగర్‌లోని ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడ పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ టాలెంట్ లేకున్నా పట్టుదల, కష్టపడే తత్వం మీలో ఉంటే పరీక్షల్లో విజయం సాధించవచ్చును అన్నారు. టాలెంట్ ఉండి కష్టపడే తత్వం లేకుంటే మీరు అనుకున్నది సాధించలేరని అన్నారు. పదవ తరగతి అనేది టర్నింగ్ పాయింట్ అని, దీనిని తేలికగా తీసుకోవద్దని అన్నారు. మీరు కష్టపడి చదివి విజయం సాధిస్తే అది మీ తల్లిదండ్రులకు గౌరవం తెస్తుందని, మీ విజయం మీ ఊరిలోని వారందరూ గొప్పగా భావిస్తారని, మీ తర్వాత వారికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ పరీక్షల సమయంలో ఆరోగ్యంగా ఉండాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని స్లిప్పు టెస్టులు, మాక్ టెస్ట్ లు ఎక్కువగా





ప్రాక్టీస్ చేయాలని అప్పుడే మీకు పరీక్షల ఫోబియా పోతుందని అన్నారు. మీకు మీరే స్వతంత్రంగా టెస్టులు పెట్టుకోవాలని మీరు ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నా రో దానిపై ఎక్కువ దృష్టి పెట్టి చదవాలని సూచించారు. పరీక్షల్లో ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలను ఏది వదిలిపెట్టకుండా పూరించాలని సూచించారు. పదవ తరగతి మెమో నీ వెంటే తప్పకుండా ఉంటుందని అన్నారు. ఇంకా 45 రోజుల సమయం ఉందని మీరు బాగా ప్రిపేర్ అవ్వాలని బట్టీ కొట్టకుండా అర్థం చేసుకొని చదవాలని అప్పుడే మీరు విజయం సాధిస్తారన్నారు. మీరందరూ బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్టుపై బోధించారు. బ్లాక్ బోర్డుపై పిల్లలకు బేసిక్ ప్రిన్సిపుల్స్ బోధిస్తూ ఇవి తెలిసి ఉంటే ఎలాంటి సమస్యనైనా అర్థం చేసుకొని తేలికగా పరీక్షలు రాయగలరని అన్నారు. కలెక్టర్ ఉపాధ్యాయుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని వారికి కొన్ని సూచనలు చేశారు. బేసిక్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. తరగతులకు హాజరు కానీ పిల్లల తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారిని పిలిపించి వారి పిల్లల పరిస్థితిని వివరిం చాలని అన్నారు. ప్రతీ సోమవారం పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని సూచించారు.

అనంతరం వెస్ట్ మారేడ్ పల్లి మహేంద్ర హిల్స్ లో ని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీ నీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కులు తెచ్చుకుంటే మంచి యూనివర్సిటీలో సీటు వస్తుందని జీవితంలో మంచిగా స్థిరపడతారని అన్నారు. అందరూ కష్టపడి చదవాలని, అందరికీ సమాన అవకా శాలు ఉన్నాయని, ఎవరు న్యూనత భావంతో ఉండకూడదని అన్నారు. నీట్, జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ పరీక్షలకు బాగా కష్టపడి చదివి మంచి యూనివర్సిటీలో చేరాలని అప్పుడే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ పరీక్షలతో పాటు పోటీ పరీక్షలకు కూడా ప్రిపేర్ అవ్వాలని కలెక్టర్ సూచించారు. మంచి ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు. గురుకుల జూనియర్ కాలేజీలోని వివిధ విభా గాలను కలెక్టర్ పరిశీలిం చారు. అక్కడ ఉన్న డార్మిటరీ సందర్శించి పిల్లలతో కలిసి భోజనం చేశారు .అక్కడ ఉన్న వసతి భోజన సౌక ర్యాలపై సంతృప్తిని వ్యక్త పరిచారు. ప్రిన్సిపల్, అధ్యాపకులు అక్కడ ఉన్న సమస్యలపై వివరించగా వాటిని త్వరలోనే పరిష్క రిస్తా మని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యాదయ్య, సికింద్రా బాద్ ఆర్డీవో రవి కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR
MVOP. 111 OF 2023

BETWEEN:
Pathlavath Savithri ...Petitioner
AND
ECOS (India) Mobility &Hospitality Pvt. Ltd &Others ...Respondents

To
1. M/s. ECOS(INDIA) MOBILITY & HOSPITALITY PVT LTD (R1) Rep.by. Sri Ramanandan, Flat No.302, Plot no.81 Donepudi Residency, Shilpahills Izzathnagar, Serilingampally, Hitech City Madhapur, Hyderabad, Telangana State –(Regd. Owner of Car bearing No. TS 07 UH5820)
2. Syed Naseer Ali, S/o.Syed Hameed (R3)Aged about 38 yrs, Occ: Car Driver R/o.H.No.19-2-239/a/10/3,Ranmasthpura, VTC Bahadurpura, Hyderabad.
(Driver of Car bearing No. TS 07UH 5820)

COURT NOTICE

Take notice that the above petition is filed by the Petitioner against you for Compensation under MV Act 1988, inspite of the efforts put forth by the petitioner could not able to serve service of summons to both of you who is respondent No.1 &3 in the above case as such the court has ordered summons through publication in the Nava Telangana Daily News Paper in its order Dt: 11-01-2024 and the matter stands posted to 11-03-2024 for your appearance either in person or through an Advocate in case you failed to appear before this Hon'ble Court the matter will be decided ex-parte.

// BY THE ORDER OF THE COURT //
A.JAGAN MOHAN REDDY
V.Y.KRISHNA SAINATH, LL.B
ADVOCATE
10-4-99/32, Althaf Nagar Bairamalguda, RR District Advocates Telangana -500079 Ph. 7386005205

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST., AT: L.B.NAGARI
OS.NO: 102 OF 2023

BETWEEN:
Union Bank Of India, Gayathrinagar Branch, Jillelguda Village, Saroornagar Revenue Mandal, RR Dist., ... Plaintiff
AND
Mr. Kunsothu Srinivas
To,
Mr. Kunsothu Srinivas
H.No.3-16-112/27/2 Ram Reddy Nagar,Ramanthapur, Amberpet, Hyderabad,T.S-500013. ....Defendant

Whereas the above mentioned plaintiff has instituted as suit against you for Recovery of money you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of February 2024 at 10-30 O' clock, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defense And to produce on the said day all documents in your possession or power upon Which you base your defense.

Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence. GIVEN under my hand seal of this court this 11 th Day of January, 2024

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.NO. 1449 OF 2023
IN
O.S. NO. 842 OF 2015

BETWEEN:
Sri Teli Satyanarayana & other ...Petitioners/Plaintiffs
AND
Sri Banaru Maheshwar & Ors. ...Respondents/Defendants

NOTICE

To
R3-Kumari B.Vaahila D/o.Bandaru Maheshwar. H.No.1-8-396, 397, & 398, Chikkadpally, Hyderabad
R4-Kumari B.Tejaswi D/o.Bandaru Maheshwar, H.No.1-8-396, 397, & 398, Chikkadpally, Hyderabad

Take notice that my client, Late Sri Teli Satyanarayana filed a Suit for Specific Performance, to execute and register the sale deed in favour of the Plaintiffs vide O.S No. 842 of 2015 pending on the file of the Hon'ble III Additional Chief Judge, City Civil Court. That the LR's of the Plaintiffs in the above suit have filed an amendment petition vide I.A No. 1449 of 2023 in O.S No. 842 of 2015, to amend the Prayer by adding an alternate relief in main Suit, same is pending on the file of the Hon'ble Court. The above suit has been posted for your appearance/Counter if any on 29.02.2024 at 10.30 am before Hon'ble III Additional Chief Judge, City Civil Court at Hyderabad for filing objections if any, failing which the matter will be decided on merits.

(BY THE ORDER OF THE COURT)
M/s.CHANDRASEN LAW OFFICES
ADVOCATES
3-6-305/8, 1 st Floor, Avanthinagar,Basheerbagh, Hyderabad-29, Cell: 9000111106

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE,At: L.B.Nagar
OS. No. 237 of 2023

Between
UBI Gayathrinagar Branch .... Plaintiff
And
Mr. Mudavath Varma
To,
Mr. Mudavath Varma
R/o. Plot No.227, Shiva Ganga Hills,Meerpet, Hyderabad, Telangana-500097. .... Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of Money you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of February 2024 at 10-30 O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence.
Take notice that in default of your appearance and to file your written Statement within 30days the suit will be heard and determined in your absence.GIVEN under my hand seal of this court this 05 th Day of December 2023

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: AT: RAJENDRANAGAR. R.R. DISTRICT.
O.S.NO. 445 OF 2009

BETWEEN:
Jitender Kumar Gupta and another ...Plaintiff
AND
Vikarunnisa and others ...Defendant

To,
3.Abdul Moiz Khan S/o.Abdul Mateen Khan Aged about 23 years Occ: Business R/o.10-2-385/3, Vijaynagar Colony, Hyderabad
4.Syed Akber Hussain S/o.Jameel Ur Rahmen Aged about 50 years Occ: Business R/o.10-3-74, Humayun Nagar, Hyderabad.
5.Mr.Mujeeb Ur Rehman, S/o Tanzeem Ur Rehman Aged about 38 years, Occupation: Business, R/o.H.No.12-2-823/C/33, SBI Colony, Humayun Nagar, Mehdipatnam, Hyderabad.
6.Mr.Syed Haseebuddin Ahmed, S/o.Syed Fakruddin Ahmed, Aged about 43 years, Occ: Business, R/o.H.No.22-4-409/10, Hussaini Mohalla, Balsetti Keth, Hyderabad.
7.Mr.Abood Bin Jaffar, S/o.Jaffar Bin Salam, Aged about 48 years, Occ: Business, R/o.H.No.22-2-800, Noor Khan Bazar, Hyderabad. ...Defendants

NOTICE

Please take notice that the above-named petitioner/plaintiff has filed application vide IA.No.629/2023 in O.S.No. 445/2009 in the above said Suit on the file of the Addl.Junior Civil Judge: At: Rajendra Nagar, R. R.District. In the above said Suit No.3 to 7 is arrayed as Defendants. That the above said IA along with Suit is posted **on 14-02-2024** in the above said Court. Therefore, you are hereby directed to appear before the Court either in person or through your Counsel to put forth your defense **on 14-02-2024 at 10.30 am,** otherwise, matter shall be decided based on the material available on record.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/S.SURESH SHIV SAGAR
ADVOCATE
#Premises No.5-9-58, Gupta Estates, Ground Floor, Basheer bagh 'X'Roads,Hyderabad, Mobile: 9240526650

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE VI ADDL JUNIOR CIVIL JUDGE,At: L.B.Nagar
OS. No. 104 of 2023

Between
UBI Gayathrinagar Branch .... Plaintiff
And
Mr. Vadthya Laxman
R/o . H.No.80,Sri Ramana Colony, Bhupesha Gupta Nagar,Near Setup Bakery, Jillelguda, Saroornagar,Rangareddy, Hydearabad, T.S-500079. .... Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of Money. you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 15 th day of February 2024 at 10-30 O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence. Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.
GIVEN under my hand seal of this court this 24 th Day of January 2024

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE VI ADDL JUNIOR CIVIL JUDGE,At: L.B.Nagar
OS. No. 239 of 2023

Between
UBI Gayathrinagar Branch .... Plaintiff
And
Mr. Vadthya Laxman R/o . H.No.80, Sri Ramana Colony, Bhupesha Gupta Nagar,Near Setup Bakery, Jillelguda, Saroornagar, Rangareddy, Hydearabad, T.S-500079. .... Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of Money. you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 15 th day of February 2024 at 10-30 O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence.
Take notice that in default of your appearance and to file your written Statement within 30days the suit will be heard and determined in your absence.GIVEN under my hand seal of this court this 24 th Day of January 2024

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST., AT: L.B.NAGARI
OS.NO: 109 OF 2023

BETWEEN:
Union Bank Of India, Gayathrinagar Branch, Jillelguda Village, Saroornagar Revenue Mandal, RR Dist., ... Plaintiff
AND
Mr. Chanuvally Rajender
To,
Mr. Chanuvally Rajender
S/o Laxmaiah Chanuvally, H.No. 4-9-2, SSN, 237, Shiridi Sai Nagar Hayathnagar, Hyderabad, T.S-501505. ....Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of money you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of February 2024 at 10-30 O' clock, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defense And to produce on the said day all documents in your possession or power upon Which you base your defense.
Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence. GIVEN under my hand seal of this court this 05 th Day of December, 2023

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO. 175 OF 2024

BETWEEN:
Farhath Begum and others ...Plaintiffs
And
Iqbal Jahan Begum and others ...Defendants

To.
1.The Tahsildar, Musheerabad Mandal, Musheerabad, Hyderabad
2. All Concerned

WHEREAS The above named plaintiff filed the above suit for the relief of declaring the plaintiffs as the only legal heirs of the deceased Mohd.Jameel Ahmed, as such anybody has got any objection or claim may appear before the Hon'ble X Junior civil judge at Hyderabad **on 15-02-2024 at 10.30 am** either in person or through pleader, otherwise the matter will be decided exparte.

I.V.RADHAKRISHNA MURTHY
Flat No. 412, Jagadamba Gandhinagar, Hyderabad Mobile: 0948884190

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR
MVOP. 112 OF 2023

BETWEEN:
Pathlavath Charan ...Petitioner
AND
ECOS (India) Mobility &Hospitality Pvt. Ltd &Others ...Respondents

To
Syed Naseer Ali, S/o.Syed Hameed (R3)Aged about 38 yrs, Occ: Car Driver R/o.H.No.19-2-239/a/10/3 Ranmasthpura, VTC Bahadurpura, Hyderabad.(Driver of Car bearing No. TS 07UH 5820)

COURT NOTICE

Take notice that the above petition is filed by the Petitioner against you for Compensation under MV Act 1988, inspite of the efforts put forth by the petitioner could not able to serve service of summons to you who is respondent No.3 in the above case as such the court has ordered summons through publication in the Nava Telangana Daily News Paper in its order Dt: 11-01-2024 and the matter stands posted to 11-03-2024 for your appearance either in person or through an Advocate in case you failed to appear before this Hon'ble Court the matter will be decided ex-parte.

// BY THE ORDER OF THE COURT //
A.JAGAN MOHAN REDDY
V.Y.KRISHNA SAINATH, LL.B
ADVOCATE
10-4-99/32, Althaf Nagar Bairamalguda, RR District Advocates Telangana -500079 Ph. 7386005205

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST., AT: L.B.NAGARI
OS.NO: 106 OF 2023

BETWEEN:
Union Bank Of India, Gayathri nagar Branch,Jillelguda Village, Saroornagar Revenue Mandal, RR Dist., ... Plaintiff
AND
Mr. Katrothu Saikumar
To,
Mr. Katrothu Saikumar H.No. Plot No. 171, Sharada Nagar, Vanasthalipuram, Ranga Reddy Dist,Telangana-500070. ....Defendant

Whereas the above mentioned plaintiff has instituted as suit against you for Recovery of money you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of February 2024 at 10-30 O' clock, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defense And to produce on the said day all documents in your possession or power upon Which you base your defense.
Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.
GIVEN under my hand seal of this court this 13 th Day of December, 2023

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

PUBLIC NOTICE (DOCUMENT LOST)

The general public are hereby informed that on 01.02.2024 my clients, M/s. Jinendra Agro Industries Private Limited represented by its Managing Directors Mr. Arihant Jain, Mr. Sunil Kumar Jain, Mr. Veerel Surana and Mr. Sarthak Surana and Mr. Arihant Jain S/o Mr. Sunil Kumar Jain, Mr. Veerel Surana S/o Mr. Vijay Kumar Jain and Mr. Sarthak Surana S/o Mr. Suresh Surana, have lost the original Link documents i.e.,(i) Document No.1883 of 2000, (ii) Document No.1905 of 2000, (iii) Sale Deed Document No.6387 of 2005 (iv) Document No. 4771 of 2002 (v) Document No. 5011 of 2002 (vi) Document No.4768 of 2002 (vii) Document No.5013 of 2002(viii)Document No.1497 of 2008 all documents registered in the office of Sub Registrar, Gajwel in respect of land admeasuring Acres 06-13 Guntas in Survey Nos188, 207, 208 and 210 of Yavapur Village, Toopran Mandal, Gajwel District, Telangana State. That my client lost the said documents along with other papers while he was travelling from their house to there office.Hence, the general public are hereby requested that if anyone finds the said original document kindly contact the undersigned so that arrangements would be made for collecting the said document.

Advocate,
K.VISHWESWAR REDDY,
1st Floor SVSKL Mansions, 3-6-369/A/18, Street No.1, Himayatnagar,Hyd-500 029 Mob: 90009 88829
Hyderabad
Dated:08-02-2024

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO.649 OF 2023

BETWEEN:
Ranga Swarupa Rani and others ...PLAINTIFFS
Vs
The Branch Manager, Canara Bank and another ...DEFENDANTS

NOTICE

To whomsoever it may concern, the above named Plaintiffs filed the above Suit to declare them as absolute owner and possessor of suit schedule A to D properties and also to declare them as legal heirs of deceased Ranga Rajalingam who died **on15.12.2018**. The above said suit stands posted **to 12.02.2024** for objections if any.

In case anybody has got any objection in the above matter, they may appear **at 10.30 A.M on 12.02.2024** in the above mentioned Court either in person or through an authorized representative or an Advocate with their objections if any.

(BY ORDER OF THE COURT)
SRINIVAS CHERUFKU
ADVOCATE
1st Floor, Satyapratap Nilayam H.No.1-7-59, Plot.No.82, Satyapratap Nilayam, Chaitanya puri, Dilshuknagar, Hyd-60, Counsel for Plaintiffs

---

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE,At: L.B.Nagar
OS. No. 235 of 2023

Between
UBI Gayathrinagar Branch .... Plaintiff
And
Mr. Kunsothu Srinivas
To,
Mr. Kunsothu Srinivas
H.No. 3-16-112/27/1, Ram Reddy Nagar,Ramanthapur, Amberpet, Hyderabad T.S-500013. .... Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of Money. you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of February 2024 at 10-30 O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence. Take notice that in default of your appearance and to file your written Statement within 30days the suit will be heard and determined in your absence. GIVEN under my hand seal of this court this 05 th Day of December, 2023

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S. NO. 32 OF 2022

Between:
Paryada Jyothi ...Plaintiff
AND
Nallavalli Jagan Reddy & Others ...Defendants

NOTICE

To
1. P.Ananya Reddy S/o. Vinay kumar Reddy Aged about 38 yrs, Occ: Business R/o. Plot no. 15, Flat no. 12 Royalenclave, Bowenpally, Secundarabad,
2. G.Gehini Reddy D/o. Chandra shekar Reddy. Aged about 34 yrs, Occ: Business, R/o. H.No. 85, Park View enclave, Bowenpally Secundrabad.

Whereas the plaintiff filed the suit for patition and separate possession in respect of suit schedule properties against you and others. The cases stands posted on 20-02-2024 for your appearance either in person through an advocate before the said court on the said date at 10:30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORCER OF THE COURT//
V.MANJULA REDDY
Advocate, Sangareddy Cell: 8522944746

కోర్టు నోటీసు ప్రకటన
తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ హైదరాబాద్
F.A.I.A. No156/2024
IN
F. A. No.390/2023
IN
కన్స్యూమర కేసు నెం 04/2021
ఆఫ్ కోదాడ మండలమ్, నలగొండ జిల్లా వినియోగదారుల వివాదాల కమీషన్ 1. ఓరియంటల్ భీమా సంస్థ, హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ ..పిటీషనర్/అపీలుదారు/
మరియు
కట్టా రేణుకమ్మా మరియు భర్తా కీ.శే. పోతురాజు హిందువు, వయసు సుమారు 55 సం.లు గృహిణి నివాసమ్ ఇంటి నేం 1-174, చినకల్లేపల్లి విలేజ్, ప్రస్తుతము నివాసి లక్ష్మవరమ్ విలేజ్ కోదాడ మండలమ్ నలగొండ జిల్లా, పైన తెలిపిన రాష్ట్రవినియోగదారుల అప్పీల్ కోర్టు లో అపీలదారులు దాఖలు చేసిన అపీల నెం390/2023 లో మీరు నోటీసులు తీసుకోనక కోర్టు వారినీ ఇబ్బంది పెట్టుట చేత, ఇందు మూలంగా మీకు తెలియ చేయునది ఏమనగా మేరు పైన తెలిపిన రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ నందు తేది 14.03.2024 న ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని మరియు మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలను తెలియపరచవలేను. అట్లు రాని యెడల పైన చేప్పబడిన తగాదా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడ మైనది.

పై అపీల్ కోర్టు వారి అనుమతి తో
యస్. సత్యానందరావ్
అడ్వకేటు
1.2.597/36, ఫ్లాట్ నేం 208, బీ బ్లాక్ , ఏస్. వీ. ఏస్. ఏస్. సంకల్ప అపార్టమేంట్ లోవర్ ట్యాంకబండ్ రోడ్, గాంధీనగర్, హైదరాబాద్, 500080
సేల్ నేం : 849410727

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST., AT: L.B.NAGARI
OS.NO: 236 OF 2023

BETWEEN:
Union Bank Of India, Gayathrinagar Branch,Jillelguda Village, Saroornagar Revenue Mandal, RR Dist., ... Plaintiff
AND
Mr. Chanuvally Rajender
To,
Mr. Chanuvally Rajender
S/o Laxmaiah Chanuvally, H.No. 4-9-2, SSN, 237, Shiridi Sai Nagar Hayathnagar, Hyderabad, T.S-501505. ....Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of money you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **12 th day of February 2024 at 10-30 O'** clock, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defense And to produce on the said day all documents in your possession or power upon Which you base your defense.

Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.GIVEN under my hand seal of this court this 05 th Day of December, 2023

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: RAJENDRANAGAR
O.S.NO.665 OF 2023

BETWEEN:
Posa Goverdhan Reddy & Others ...Plaintiffs
And
The Tahsildhar, Rajendranagar Mandal & Another ...Defendants

NOTICE

To
All Concerned
(Defendant No.2)

Please take notice that the above named plaintiffs filed the above suit for declaration declaring them as legal heirs of deceased Posa Tirupathi Reddy and the same is posted **on 27-02-2024** for appearance. So any body is having any interest or objections in whatsoever manner in the above suit are hereby requested to appear personally or through Advocate before the Hon'ble Court **on 27-02-2024 at 10:30 a.m.** failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
B.SUDARSHAN REDDY
ADVOCATE
Flat.No.402, Sai Bhavana Heights, Bandlaguda Road, Nagole Hyd-68.Ph: 9441038189

IN THE COURT OF THE HON'BLE VII ADDL. DISTRICT JUDGE. R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.17 OF 2021
IN
O.S.NO.485 OF 2012

BETWEEN:
Sri.Tummala Sathish Kumar ...Petitioner/Plaintiff
AND
Smt.D.Krishna Kumari & Others ...Respondents/Defendants

To,
1.D.Krishna Kumari W/o.Sri.Papa Rao. Aged about 44 years, Occ: Real Estate agent. R/o.Vamsi Sadan Apartments, First Floor. Plot No.265 & 266, Kamalapuri Colony. Phase II, Hyderabad-73.
2.Ch.Sivaji Raju, S/o.Late Rama Raju. Aged about 52 years, Occ: Business. R/o.D-50, Madhura Nagar, S.R.Nagar Post.Hyd ...Respondents /Defendants Nos.1 & 2

NOTICE

Please take notice that the above suit filed the by the Petitioner/ Plaintiff for declaration against you and others. The Hon'ble Court was pleased to granted preliminary decree in favour of the Petitioner/ Plaintiff and the Petitioner/Plaintiff filed the I.A.No.17/2021 for passing final decree and the same is posted **on 22-02-2024 at 10-30.a.m.** for your appearance and counter, if any. before the VIII Addl. District Judge, Ranga Reddy District at L.B.Nagar. In spite of this clear notice, if you failed to appear before this Hon'ble Court the matter will be decided in your absence. Hence, this Notice.

(BY ORDER OF THE COURT)
V.THRIMURTHULU
ADVOCATE.

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE,At: L.B.Nagar
OS. No. 145 of 2023

Between
UBI Gayathrinagar Branch .... Plaintiff
And
Mr. Mudavath Varma
To,
Mr. Mudavath Varma R/o. Plot No.227, Shiva Ganga Hills, Meerpet, Hyd, Telangana-500097. .... Defendant

Whereas the above mentioned Plaintiff has instituted as suit against you for Recovery of Money. you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of February 2024 at 10-30 O' clocks, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence.
Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.GIVEN under my hand seal of this court this 05 th Day of December 2023

JUDGE

NOTICE: 1) Should you appeared your witness will not attend on their own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses.
2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030484458

హైదరాబాద్ జిల్లా ఓటరు జాబితా విడుదల


ఫైల్ ఫోటో

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా హైదరాబాద్ జిల్లా తుది ఓటరు జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ గురువారం ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో ముషీరాబాద్, మలక్‌పేట్, అంబర్‌పేట్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సంతోష్‌నగర్, సనత్‌నగర్, నాంపల్లి, కార్వాన్, గోషామహల్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, బహద్దూర్‌పురా, సికింద్రాబాద్, కంటోన్మెంట్ 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 45 లక్షల 70, 138 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వీరిలో 23 లక్షల 30 వేల 574 మంది పురుష ఓటర్లు ఉండగా, 22 లక్షల 39 వేల 240 మంది మహిళా ఓటర్లు, 324 మంది థర్డ్ జెండర్స్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. మొత్తం 45లక్షల 70వేల 138 మంది ఓటర్లున్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-బంజారాహిల్స్

మద్యానికి బానిసై ఆర్థికంగా చితికిపోయి కుటుంబ సభ్యులతో తరుచూ గొడవ పాడుతూ మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రానకల్లు గ్రామానికి చెందిన అశోక్ (33) భార్య సౌజన్య ఇద్దరు ఆడపిల్లలతో కలిసి జీవనోపాధి కోసం నగరానికి వచ్చాడు. ఓ ప్రయివేటు ఆస్పత్రిలో వార్డు బాయిగా పనిచేస్తున్న అశోక్ మద్యానికి బానిసయ్యాడు. దాంతో ఆర్థిక సమస్యలు తలెత్తడంతో తరచూ కుటుంబ సభ్యులతో గొడవలు జరిగాయి. భార్య ప్రయివేటు సంస్థలో హౌస్ కీపింగ్ విధులు నిర్వహిస్తున్నది. గురువారం పిల్లలు స్కూల్‌కు వెళ్లగా మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో అశోక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పేదల దహన సంస్కారాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-అంబర్‌పేట

చనిపోయిన నిరుపేద దహన సంస్కారాల కోసం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన సొంత డబ్బును ఖర్చు చేస్తూ అండగా నిలుస్తున్నారు. వివిధ రకాల కారణాలతో మృతి చెందిన నిరుపేద కుటుంబాలు అంత్యక్రియలు చెయ్యలేని దిక్కుతోచని స్థితిలో ఉంటే ఆ కుటుంబాలకు తానున్నానంటూ ముందుకొచ్చి ఆదుకుంటున్నారు. గత నెల రోజులుగా 40 మంది నిరుపేదల దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల చెక్కును హిందూ స్మశాన వాటిక కార్యదర్శి శ్రీ కుమార్‌కు గోల్నాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అంత్యక్రియల కోసం ఒక్కరికి రూ.5000 చొప్పున చెల్లిస్తున్నట్టు చెప్పారు. ఈ డబ్బులు నెలకొకసారి చెక్కు రూపంలో అందజేస్తున్నట్టు వివరించారు.



హామీలను కాంగ్రెస్ సర్కారు నెరవేరుస్తుంది

- టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మెన్ కట్టెల సుభాష్
- ప్రొ. కోదండరామ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-అంబర్‌పేట

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని కచ్చితంగా సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ సర్కార్ నెరవేరుస్తారని టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మెన్ కట్టెల సుభాష్ అన్నారు. గురువారం నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెఏసి చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరాం ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టెల సుభాష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కట్టెల సుభాష్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి,ధనార్ధన్ రెడ్డి,విజితా రెడ్డి ప్రభుదాస్,మహేష్ యాదవ్,నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్,పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

- బీజేవైఎం నగర పూర్వ అధ్యక్షులు ఎ.వినయ్ కుమార్

నవతెలంగాణ - ముషీరాబాద్

ఇండ్లు కోల్పోయిన బాధితులను వారం రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు చేర్పించకపోతే నిరసన ఉదతం చేసి భారీ యెత్తున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని బీజేవైఎం నగర పూర్వ అధ్యక్షులు ఎ.వినయ్ కుమార్ హెచ్చరించారు. అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చేసిన గాంధినగర్ డివిజన్‌లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ ఇండ్ల వాసులు గత 11 రోజులుగా చేస్తున్న నిరసన దీక్షకు వినయ్ కుమార్ మద్దతు పలికి బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 11 రోజులుగా కొనగుతున్న బాధితుల నిరసన దీక్షకు తాము మొదటి నుంచి సంఘీభావం తెలుపుతున్నామని, కానీ ఇంతవరకు ఏ ప్రభుత్వ అధికారి బాధితులను పట్టించుకోకపోవడమే కాక వారికి ఇంతవరకు పునరావాసం కల్పించక పోవడం పై తీవ్రంగా ధ్వజమెత్తారు. వెంటనే బాధితులను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి చేర్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనను ఉధృతం చేస్తామని, న్యాయం జరిగే వరకు బాధితులకు అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల బాధితులు ఎంటి కష్ణ, గ్యానేశ్వర్,ఆనంద్ రావు,వసంత్,తిలక్, సాయి, భారతి, కన్యాకుమారి, సువర్ణ, భాగ్యలక్ష్మి, ఇందు, పూజారేఖ, పలువురు పాల్గొన్నారు.

పుస్తకం మనిషి జీవితకాల నేస్తం


- జీవితానుభవాల సారం సాహిత్యం
- సాహిత్యానికి ఎల్లలు లేవు

నవతెలంగాణ-ముషీరాబాద్

చినిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అని కవులు ఊరికే అనలేదు ప్రతి మనిషికి ఒక పుస్తకం 100 మంది స్నేహితులతో సమానం. ప్రతీ పుస్తకం ఒక అద్భుతమైన జ్ఞానబండాగారం అలాంటి పుస్తకాలను కొనడం చదవడం అంటే జ్ఞానాన్ని సంపాదించుకోవడమే పుస్తకాలు జీవితాన్ని ఇస్తాయి అంతకంటే కష్టాలలో ఉన్న సమయంలో భరోసాని కల్పిస్తాయి.

పుస్తక ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో బుక్ ఫెయిర్ పుస్తకాల జాతర నేటి(శుక్రవారం) నుంచి మొదలు కానుంది. పుస్తక ప్రియులను ఎంతగానో ఆకర్షించే ఈ పుస్తక ప్రదర్శనలో 365 స్టాళ్లు ఏర్పాటు చేశారు. బుక్ ఫేర్ ప్రాంగణానికి ప్రజా యుద్ధ నౌక గద్దర్, సాహిత్య రంగానికి విస్తృత సేవలు అందించిన రవ్వ శ్రీహరి పేరున వేదికలు సిద్ధం చేశారు. ఈ పుస్తక నిలయంలో దాదాపు 10 లక్షల పుస్తకాలు అందు బాటులో ఉండనున్నాయి. తెలుగు హిందీ ఉర్దూ సంస్కృతం ఇంగ్లీష్ ఇతర భారతీయ భాషలు పుస్తకాలు అందుబాటులో ఉంచుతారు. బాల సాహిత్యం అభ్యుదయ సాహిత్యం శాస్త్రీయ సాహిత్యం నవలలు సైన్స్ అండ్ టెక్నాలజీ సంబంధించిన కథల పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్ర సంబం ధించిన పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యా ర్థులకు స్టడీ మెటీరియల్ వివిధ





ప్రాచీరలు వాటి మెటీరియల్స్ కూడా బుక్ ఫెయిర్ లో అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా నవతెలంగాణ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై స్టాల్స్ పుస్తక ప్రియులను ప్రజలను విశేషంగా ఆకర్షించనున్నాయి.

అసలు పుస్తకాలు ఎందుకు చదవాలి....

'అసలు పుస్తకం ఎందుకు చదవాలి' అనే ప్రశ్న వేసేవారు మనలో చాలా మంది ఉంటారు. విద్యార్థి దశలో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగంలోనో, వ్యాపారంలోనో స్థిరపడిపోయిన తరువాత 'ఇక చదువుతో మాకేం పని' అనుకొనే తెలుగువారు కూడా ఎక్కువే. అప్పటి దాకా తెలివిని పంచిన పుస్తకాలు వయసు పెరిగాక ఎలా పనికి రాకుండా పోయాయో అర్థం కాని ప్రశ్నయే. నిజానికి పుస్తకం జీవితకాల నేస్తం. ఆ విషయం చదువుతుంటేనే అవగాహనలోకి వస్తుంది. విద్యాబుద్ధులు నేర్పిన పుస్తకాలు జీవితంలో ఎదురయ్యే చిక్కులకు కూడా పరిష్కారం చూపుతాయి. ఎందరో జీవితానుభవాల సారం సాహిత్యం. చదవడం వలన కూర్చున్న చోటి నుంచే ప్రపంచాన్ని దర్శించవచ్చు. నిత్య పఠనం జీవితాన్ని వికసింపజేస్తుంది. చీకటి దారులలో వెలుగులను పంచుతుంది. వ్యక్తిగా సంస్కరించబడి నిజాయితీ, సహనశీలత ఒంటబడుతుంది. ద్రోహ చింతన, వస్తువ్యామోహం,ఈర్ష్యా ద్వేషాల నుంచి విముక్తి లభిస్తుంది. బౌద్ధిక శుద్ధికి, మానసిక ప్రశాంతతకు పఠనమే చికిత్స. సాహిత్యం ఏ మాధ్యమంలో, ఏ రూపంలో దొరికినా కాగితంపై వచ్చే అక్షరమే అన్ని విధాలా శ్రేయస్కరం. అందుకే, సాహిత్యానికి పుస్తక ముద్రణే శాశ్వత రూపం. శరీరానికి నీరు, ఆహారం మాదిరే మెదడు చురుకుదనానికి పఠనమే ఆధారం.

సాహిత్యానికి ఎల్లలు లేవు

సాహిత్యానికి ఎల్లలు లేవు. భక్తి నుంచి విప్లవం దాకా అన్నీ ఆ సముద్రంలోని అలలే. ప్రతీ మనిషి తమ అభిరుచి, ఆసక్తి మేరకు పుస్తకాలు లభ్యమవుతాయి. నచ్చిన అంశాలపై పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవచ్చు. ఇన్ని ప్రయోజ నాలు ఉన్నాక కూడా 'తెలుగువాడు పుస్తకాలు కొనడు..చదువడు' అనే నిందని మోసే బదులు ప్రతి ఒక్కరూ ఈ నెల తమ ఆదాయంలోంచి పది శాతం బుక్ ఫెయిర్ లో పుస్తకాలు కొనుగోలుకు కేటాయించండి.

బుక్ ఫెయిర్ సందర్శకులందరూ కనీసం వెయ్యి రూపాయల పుస్తకాలు కొనాల్సిందే అని తీర్మానించుకోండి. పుస్తకం చదివి బావుంటే లేదా నచ్చకపోతే నాలుగు మాటలు రచయితతో పంచుకోండి. తెలుగు పుస్తకాన్ని బతికించడం రచయితల చేతిలో కాదు, పాఠకుల ఆదరణతో ఉంది. అందుకే చెయ్యెత్తి పుస్తకాన్ని జై కొట్టండి సాహిత్యాన్ని పెంపొందించుకోండి

పుస్తకాలు చదివితేనే

జ్ఞానం పెంపొందించుకోగలం

పుస్తకం అమ్మ వంటిది. పుస్తకాలు చదివితేనే జ్ఞానం సంపాదించగలం, కొత్తది నేర్చుకోగలం, రాయగలం, మన చరిత్రను తెలుసుకోగలం.. కాపాడుకోగలం. సామాజిక పరిణామ క్రమం తెలియాలంటే సాహిత్యాన్ని చదువాలి. పుస్తక పఠనం విలువను రేపటి పౌరులకు తెలియజేయడంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ కీలకపాత్ర పోషిస్తుంది. రాబోయే తరానికి భవిష్యత్తు సమాజానికి పుస్తకం సాహిత్యం వంతెనలుగా ఉత్తమ సమాజ నిర్మితమై కొనసాగుతుంది. ప్రతి ఒక్కరు హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను సందర్శించి సాహిత్య జ్ఞానాన్ని పొందాలి.

– నవతెలంగాణ బుక్ హౌస్ జనరల్ మేనేజర్, బుక్ ఫెయిర్ ప్రతినిధి వాసు

కనీస వేతనాలు అమలు చేయాలి

- ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు
- సెంట్రల్ రీజనల్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులుకు వినతిపత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, కార్మికుల ఉద్యోగుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కష్ణ అధ్యక్షతన మజూర్ అదికార్ సంఘర్ష అభియాన్, ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపు మేరకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంట్రల్ రీజనల్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల



కష్టార్జితం, కార్మిక వర్గం శ్రమశక్తితో నిర్మించబడి లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటీకరించడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారుచౌకగా స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ అ వ్యవస్థల్ని క్రమంగా రద్దు చేయాలని వారి కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. తక్షణమే వలస కార్మికులకు ఉన్న చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, వివిధ అనుబంధ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జే సీతారామయ్య, ఎండీ రాశుద్దిన్. జి అనురాధ, కె విశ్వనాథ్, వరదయ్య, శ్రీధర్, శివ బాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య
- జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్ హంసరాజ్ గంగారాంకు వినతి పత్రం



నవతెలంగాణ - ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రూ. 2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య కోరారు. గురువారం జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్ హంసరాజ్ గంగారాంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు రూ. 2150 కోట్లు కేటాయించి 56 శాతం జనాభాను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ రూ. 47 కోట్ల 65 లక్షల 768 కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం రూ. 2150 వేల కోట్లు కేటాయించారన్నారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బీసీ అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారని.. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారని.. వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. ప్రత్యేక హాస్టళ్ళు - విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కుల వత్తుల వారు వత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారన్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతీ కుటుంబానికి రూ. 10 లక్షల నుండి రూ. 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మెన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కష్ణ, లాల్ కష్ణ, గవ్వల భరత్,పితాని ప్రసాద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

'మందు పాతరలను అన్ని దేశాలు నివారించాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మానవ వినాశక మందు పాతరలు, మందుగుండు సామాగ్రి వినియోగం వల్ల జరిగే నష్టాలను అన్ని దేశాలు నివారించాలని నవభారత్ నిర్మాణ సంఘ్, భారతీయ శాంతి పర్యావరణ పరిరక్షణ సంస్థల ప్రతినిధులు కోరారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థల ప్రతినిధులు డాక్టర్ బాలకృష్ణ, నవభారత్ నిర్మాణ సంఘ్ ప్రతినిధి సూరేపల్లి రవికుమార్, సుధాకర్ రావు, సహదేవ్ తదితరులు మాట్లాడుతూ 1997లో కెనడా దేశంలో జరిగిన ప్రపంచ దేశాల సదస్సులో 95 శాతం దేశాలు మందు పాతర్ల వినాశనానికి ఒప్పంద పత్రాలపై తమ అంగీకారాన్ని తెలియజేశాయని వారు చెప్పారు. ఈ మందు పాతర్ల వల్ల నోరు లేని మూగ జీవాలు వందల సంఖ్యలో చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూరప్ వంటి దేశాలు ఇప్పటికే మానవ వినాశకర మందు పాతర్ల విధ్వంసం నివారించడానికి అంగీకారాలను తెలిపాయని గుర్తు చేశారు.భారతదేశం మాత్రం చుట్టూ ఉన్న పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద ప్రేరేపిత దేశాల కారణంగా వీటి విధ్వంసానికి ముందడుగు వేయలేకపోతున్నదన్నారు. యుద్ధాలలో విరివిగా వాడే ఈ క్లమోర్ మైన్ ల కారణంగా అమాయకులు సైతం బలైపోతున్నారనే విషయం తమ సర్వేల్లో తేలిందని వారు పేర్కొన్నారు.కావున ఈ వినాశకర విధ్వంసకర క్లేమోర్ మైన్ రకానికి చెందిన మందు పాతరులను సమూలంగా అరికట్టవలసిన అవసరం అన్ని దేశాలపై ఉందని వారు సూచించారు.

బిలీఫ్ హాస్పిటల్ ఎండీని వెంటనే అరెస్టు చేయాలి

- బాధితుడు కోరళ్ల కృష్ణారెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ల్యాండ్ మాఫియాతో కుమ్మక్కై నగరంలో అరాచకాలు సృష్టిస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన బిలీఫ్ హాస్పిటల్ ఎండీని వెంటనే అరెస్టు చేయాలని బాధితుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోరళ్ల కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిలీఫ్ హాస్పిటల్ ఎండీ నుంచి తన ప్రాణాలను కాపాడాలని, ఇందుకు తగిన రక్షణ కల్పించాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరారు.వెంటనే ఆమెను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆమెకు కొమ్ము కాస్తున్న పాహాడిషరీఫ్ ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనకు సంబంధించిన పది అడుగుల భూమి విషయంలో హాస్పిటల్ ఎండి, ఆమె అనుచరులు 30 మంది గుండాలతో కలిసి మారణా యుధాలతో బుధవారం పాహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బానగూడ తండా వద్ద తనపై దాడి చేశారని ఆరోపించారు. అయితే తాను ప్రాణాలతో బతికి బయటపడ్డానని చెప్పారు.ఆమె అనుచర గుండాలు రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుచరులమని బెదిరించారని, ఈ విషయంలో అజయ్ కుమార్ వెంటనే స్పందించాలన్నారు. పాహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ పూర్తిగా ఎండీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. తీవ్రంగా గాయపడిన తాను ముందుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లానని, పోలీసులు ఆస్పత్రికి వెళ్ళమని చెప్పారే తప్పా ఇప్పటి వరకు దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాను అపోల ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ప్రాణాలను కాపాడుకున్నానని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎస్ఐ అండదండలతో ఆస్పత్రి ఎండీ మహేశ్వరం ఏరియాలలో భూ దందాలు చేస్తూ అడ్డొచ్చిన వారిపై భౌతిక దాడులు చేస్తూ ఆర్థిక అరాచకశక్తిగా రాజ్యమేలుతున్నదని ఆరోపించారు. తనపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

హైటెక్స్‌లో జీఎస్ఐ ఎక్స్‌పో 2024 ప్రదర్శన ప్రారంభం

- మూడు రోజుల పాటు ప్రదర్శన
- జాతీయ అంతర్జాతీయ ఉత్పత్తుల వేదికగా ఎక్స్‌పో



నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ కేంద్రంగా కార్పొరేట్ గిఫ్టింగ్ ఇండస్ట్రీ గణనీయమైన ప్రగతి సాధిస్తోందని తెలంగాణ టీఎఫ్ఎంసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ పేర్కొన్నారు. హైటెక్స్‌లో గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఇండియా ఎక్స్‌పో 2024 మూడు రోజుల ప్రదర్శన గురు వారం ప్రారంభమైంది. తెలంగాణ సాంప్రదాయ ఒగ్గుడోలు కళాకారుల డప్పుల మోతలతో హైటెక్స్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో 500లకు పైగా ఐటీ కంపెనీలు, వందలాది ఎంఎన్‌సీ కంపెనీలతో పాటు 2400 ఫార్మా కంపెనీలు ఉండడంతో గిఫ్టింగ్ సంస్కృతి పెరిగిందన్నారు. వీటితో పాటు బ్యాంకింగ్, ఫార్మా , అగ్రికల్చర్ బిజినెస్ పురోగాభివృద్ధిలో ఉందన్నారు. వరల్డ్ తెలుగు ఐటీ సెల్ ప్రెసిడెంట్ సందీప్ మాట్లాడుతూ కార్పొరేట్ ఇండస్ట్రీలో ఎంప్లాయిస్‌కు గిఫ్టింగ్ సంస్కృతి పెరిగిందన్నారు. ఇది ఐటీ రంగంలోని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంపొంది స్తుందని తెలిపారు. ఫలితంగానే రాష్ట్రంలో ప్రతి ఏటా ఐటి ఎక్స్‌పోర్ట్స్ పెరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు వర్క్‌ఫ్రమ్ హోం నుంచి బ్యాక్ టు ఆఫీస్ పెరుగుతున్న క్రమంలో ఐటీ ఉద్యోగులకు గిఫ్టింగ్ గణనీయంగా పెరుగుతోందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్లొమాటిక్ క్లబ్ డీజీ ఎం డాక్టర్ ఉషా ఎనమంద్రా, హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయవంత్ నాయు డు, ఎడ్యుకేషనలిస్ట్ చిన్నంరెడ్డి,ఎక్స్‌పో గైలాక్సీయా ప్రతినిధి రాఖీ ముఖర్జీ, పలు ఐటీ, ఫార్మా, అగ్రి, ఇండస్ట్రీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ అంతర్జాతీయ ఉత్పత్తుల వేదికగా ఎక్స్‌పో

జీఎస్ఐఎక్స్‌పో 2024కు హైదరాబాద్ వేదిక అయింది. ఎక్స్‌పో గెలాక్సియా ఆధ్వర్యంలో హైటెక్స్‌లో గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఇండియా 2024 పేరుతో ప్రత్యేక ప్రదర్శన ప్రారంభమైంది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో గురువారం ప్రారంభమైన ఎక్స్‌పో శనివారం వరకు జాతీయ అంతర్జాతీయ బ్రాండింగ్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఎక్స్‌పో ఇన్‌చార్జ్ రాఖీ ముఖర్జీ తెలిపారు. ప్రతీ ఏటా రూ.4వేల కోట్ల విలువల ఇండియన్ స్టేషనీ ఇండస్ట్రీలో వచ్చిన విప్లవాత్మకమైన ప్రాడక్ట్‌లు, కొత్త బ్రాండ్‌లన్నింటినీ ఒక వేదిక మీదికి తీసుకువచ్చి ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనలో బ్రాండింగ్ మిషనరీలు, కెమెరాలు, హ్యాండీ క్రాఫ్ట్, నావెల్టీస్, ఫోటో ఫ్రేమ్స్, కంప్యూటర్, మొబైల్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, డ్రై ఫ్రూట్స్ , గిఫ్ట్ హ్యాంపర్స్, డెకోరేటివ్ ఐటమ్స్, కాస్ట్యూమ్స్, స్కూల్, కాలేజీలు, ఆఫీస్‌లకు సంబంధించిన స్టేషన్‌లతో పాటు జర్నల్స్, ఆన్‌లైన్ పోర్టల్స్ ప్రదర్శనలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనకు ఐటీ, ఫార్మా అగ్రి తదితర రంగాల ఉద్యోగులు, ప్రతినిధులు ఉచితంగా పాల్గొంటు న్నారని వివరించారు.



ఎన్ గౌతమ్ రావు బస్తీ బాట కార్యక్రమం

నవతెలంగాణ-అంబర్‌పేట

బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కాశీరాం జీర, బసంత్ కాలనీ, కాచిగూడలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ అధిష్టానం మేరకు నిర్వహిస్తున్న బస్తీ బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, నాయకులు సూర్య ప్రకాష్ సింగ్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, ప్రవీణ్, భీమ్ రాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

అండర్ ఆర్మ్స్ సమస్యకు...

దార్క్ అండర్ ఆర్మ్స్ తరచుగా ఇబ్బంది పెడుతూ అసౌకర్యాన్ని కలిగిస్తుంటాయి. హైపర్ పిగ్మెంటేషన్, హార్మోన్ల మార్పులు, విపరీతమైన చెమట పట్టడం, బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం, శుభ్రత పాటించకపోవడం వంటి కారణాల వల్ల అండర్ ఆర్మ్స్ నల్లబడుతుంటాయి. ముఖ్యంగా స్లీవ్‌లెస్ దుస్తులు నైట్‌వేర్ డ్రెస్‌లలో చేయి పైకి ఎత్తడానికి తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. షేవింగ్, బాడీ వాష్, దుర్వాసన రాకుండా డియోడరెంట్ వంటివి ఉపయోగిస్తూ జాగ్రత్తగా చూసుకున్నప్పటికీ ఈ సమస్య పూర్తిగా తొలగిపోదు. ఇందుకు ఏమేం చేయాలో తెలుసుకుందాం..



❑ అండర్ ఆర్మ్ ప్రాంతాన్ని శుభ్రంగా, పొడిగా ఉంచడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదలను నిలువరించవచ్చు. ప్రతిరోజూ స్నానం చేసిన తర్వాత శుభ్రంగా తుడుచుకోవాలి.

❑ కొన్ని ఆహారాలు కూడా అండర్ ఆర్మ్స్‌ను నల్లగా చేస్తాయి. ఉదాహరణకు, కాఫీ, స్పైసీ ఫుడ్స్ ఎక్కువ చెమట పట్టేలా చేస్తాయి. ఫలితంగా అండర్ ఆర్మ్స్ నల్లగా మారుతాయి. అందుకే ఈ ఆహారాలకు వీలైనంత దూరంగా ఉండండి.

❑ బిగుతుగా ఉన్న దుస్తుల వల్ల రాపిడి, చికాకు కారణంగా అండర్ ఆర్మ్ ప్రాంతం నల్లబడవచ్చు. దీన్ని నివారించడానికి కొంచెం ఫ్రీగా ఉండే దుస్తులు వాడడం మంచిది.

❑ అండర్ ఆర్మ్స్ నల్లబడటానికి ప్రధాన కారణాలలో ఊబకాయం ఒకటి. ఉబకాయాన్ని తగ్గించుకోవడానికి, ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూసుకోవడానికి వైద్యుని పర్యవేక్షణలో ఆహారం, వ్యాయామ ప్రణాళికలకు సంబంధించిన సూచనలు పాటించడం ఉత్తమం. ఇవి పాటిస్తే అండర్ ఆర్మ్ సమస్యను సగం వరకు తగ్గించుకున్నట్టే.

❑ అన్‌వాంటెడ్ హెయిర్ లేకుండా జాగ్రత్తలు పాటించాలి. మృతకణాలు లేకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. వీటి వల్ల దురద తద్వార ఏర్పడే నలుపును నివారించవచ్చు.

❑ కొన్ని డియోడరెంట్లలో చర్మాన్ని చికాకు పెట్టే రసాయనాలు ఉంటాయి. సువాసన వచ్చినప్పటికీ వాటి వల్ల చర్మానికి హాని కలుగుతుంది. అందువల్ల డియోడరెంట్స్ ఎంచుకునేపుడు రసాయనాల మోతాదును పరిగణనలోకి తీసుకోని ఎంచుకోవాలి. లేదా డియోడరెంట్స్ వాడేపుడు ఇబ్బంది అనిపిస్తే వాటిని మార్చేయడం ఉత్తమం.

❑ విటమిన్ సి, కోజిక్ యాసిడ్, నియాసినామైడ్ వంటి పదార్థాలను కలిగి ఉన్న ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల అండర్ ఆర్మ్స్ డార్క్‌ను తగ్గించవచ్చు. ఇవి చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి కూడా.

పురెక్రో గుణం జిహ్వా కో రుచి అన్నట్టుగా కొందరి కోరికలు వింతగాను విడ్డూరంగాను అనిపిస్తాయి. అవి సమాజానికి అసహజంగా అనిపించినా, అది నచ్చిన వాళ్లకు అలాంటి కోరిక ఉన్న వాళ్లకు సహజంగానూ, తనకు నచ్చిన జీవితాన్ని తన జీవితం పట్ల ఉండే ఇష్టాన్ని ఎన్ని కష్టాలు ఎదురైనా పోరాడి గెలిచిన అతడు ఆమెగా మారిన ఆశ జీవితాన్ని లోతుగా చూస్తే తెలుస్తుంది.

ఆదర్శప్రాయం ఆశ జీవితం



ఆశ పుట్టుక మగ పిల్లవాడుగానే పుట్టింది. కానీ ఎప్పుడూ ఆడపిల్లగా ఉండడానికే ఇష్టపడేది. అప్పుడప్పుడు అక్క గౌను వేసుకుని బడికి వెళ్ళేది. మగపిల్లాడివి గౌన్ వేసుకోవడం ఏంటని అమ్మ తిట్టేది. అయినా వయసుతో పాటు ఆడపిల్లగా ఉండాలనే కోరిక బలంగా పెరిగింది. ఇంటర్ చదువుతున్నప్పుడు ఒక సార్‌ను ప్రేమించాలనే కోరిక కూడా కలిగిందట. రానురాను ఆడవాళ్ళ బట్టలు వేసుకోవడం, చీర కట్టు, బొట్టు పెట్టుకోవడం, అద్దం ముందు నిలబడి చూసుకోవడం ఇష్టంగా మారింది.

ఎంత చెప్పినా వినలేదు

ఇలాంటి సమయంలోనే ఆశకు ట్రాన్స్ జెండర్ లైలా పరిచయం అయింది. తనకు కూడా ట్రాన్స్ జెండర్‌గా మారాలని ఉందని చెప్పింది. అప్పటికే లైలా ట్రాన్స్ జెండర్ స్టేట్ ప్రెసిడెంట్. 'నువ్వు ఈ బతుకు బతకలేవు. ఇందులో సిగ్గు వదిలేసి బతకాలి. ఎన్నో చిత్కారాలు.. ఎన్నో అవమానాలు. ఈ లైఫ్‌ని మేమే భరించలేకపోతున్నాం' అని లైలా ఎంత చెప్పినా వినకుండా వాళ్ళతోనే ఉంటూ బిక్షాటన చేస్తూ సంపాదించడం మొదలుపెట్టింది. కొన్నేండ్లు వాళ్లతో ఉన్న తర్వాత గ్రూప్ హెడ్ సహకారంతో అవయవ మార్పిడి సర్జరీ చేయించుకుంది. ముందుగా వెజైనా అమర్చడం.. అది జరిగిన తర్వాత సిలికాన్ ట్రీట్మెంట్ బ్రెస్ట్ ఇంప్లాంటేషన్(చాతీ పెరగటం కోసం) చేస్తారు. ఇదంతా జరిగిన తర్వాత ఆ వ్యక్తిని ట్రాన్స్ జెండర్‌గా గుర్తిస్తూ పెద్ద ఫంక్షన్ ఏర్పాటు చేస్తారు. దాన్నే వారు నిర్వాణం అంటారు.

తిరిగి సొంత ప్రాంతానికి

అప్పుడప్పుడు ఆశ వాళ్ళ ఇంటికి వెళ్ళేది. ఇంట్లో తెలియకుండా ఉండడం కోసం చాతి కనపడకూడదని లోపల బిగుతుగా ఉన్న బనియన్ వేసుకుని షర్టు ప్యాంటుతో కవర్ చేసేది. ఒకసారి వాళ్ళ అమ్మ గుర్తుపట్టి చాలా ఏడ్చింది. ఆ తల్లి బాధ చూడలేక ఢిల్లీలో ట్రాన్స్ జెండర్‌కు విలువ ఎక్కువ అని ఢిల్లీకి వెళ్ళిపోయింది. అక్కడ ట్రాన్స్ జెండర్స్‌ను శుభ శకునంగా భావిస్తారు. కాళ్ళు మొక్కుతారు, ఆశీర్వాదం తీసుకుంటారు. అయితే అక్కడి ట్రాన్స్ జెండర్స్ చాలా రూడ్‌గా ఉండేవారు. అలా ముంబై, పూణేతో పాటు ఇంకా కొన్ని రాష్ట్రాల్లో కూడా భిక్షాటన చేస్తూ గడిపింది. ఏది ఏమైనా మన రాష్ట్రం మనకే మంచిది అని తిరిగి సొంత ప్రాంతానికి వచ్చేసింది.

మలుపు తిరిగిన జీవితం

ఒకసారి హనుమకొండలో బిక్షాటన చేస్తూ ఉంటే ఒక ఫోటోగ్రాఫర్ 'నువ్వు బాగా చదువుకున్నావు కదా ఏదైనా పని చేసుకో' అన్నాడు. అతని కంప్యూటర్లోనే ఎడిట్ చేయడం నేర్చుకుంది. సరిగా చేయకపోతే మాత్రం బాగా తిట్టేవాడు. ఆ గురువు పరిచయం తర్వాతే ఆశ జీవితం మలుపు తిరిగింది. ఒక ఎన్జీవోలో చేరి హెచ్ఐవి ప్రివెన్షన్ మీద పనిచేసింది. హనుమకొండలో ఆరెంజ్ కంప్యూటర్ ఇనిస్టిట్యూషన్లో చేరింది. అక్కడ అందరూ తన గురించి అవహేళనగా మాట్లాడటం, నవ్వటం చేస్తుంటే దాని డైరెక్టర్ రవీందర్‌తో 'ఎవరైనా నాకు ఇంటికి వచ్చి కంప్యూటర్ నేర్పిస్తారా, డబ్బులు ఎక్కువైనా ఇస్తాను' అని అడిగింది. దానికి అతను 'నువ్వు భయపడితే సమాజం భయపెడుతుంది. అవన్నీ పట్టించుకోకు, సబ్జెక్ట్‌పై దృష్టి పెట్టు' అన్నాడు. పట్టుదలతో ఫోటో షాప్‌తో పాటు సి ఎస్ ఫోర్ ఎడిటింగ్‌తో సహా అన్నీ వెంట వెంటనే నేర్చుకుంది.

రాష్ట్రంలోనే మొదటి వ్యక్తి

కరీంనగర్‌లో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ప్రారంభ సభ కోసం ఒక బ్రోచర్ డిజైన్ చేసి పెట్టింది. ఆ కార్యక్రమానికి అప్పటి కలెక్టర్ గరిమా అగర్వాల్ వచ్చారు. ఆ బ్రోచర్ చేసింది ట్రాన్స్ జెండర్ అని తెలుసుకుని ఆశ్చర్యపోయారు. వెంటనే మెప్మా పీడీ రవీందర్‌తో చెప్పి ఆశ స్టూడియో పెట్టుకునేందుకు లోన్ ఇప్పించారు. ఆశకు ట్రాన్స్‌జెండర్ ఐడి కార్డు కూడా వుంది. వెంటనే వీ హబ్ వాళ్ళ దగ్గరికి తీసుకెళ్లి లోనుకు అప్లై చేయించారు. ఐడి కార్డులో పేరు తప్పు పడింది. దానికోసం కలెక్టరే స్వయంగా అఫిడవిట్ ఇచ్చి ఈమె ట్రాన్స్ ఉమెన్ థర్డ్ జెండర్ అని చెప్పి ఐదు లక్షల లోన్ శాంక్షన్ చేయించారు. దాంతో రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్‌గా పి.ఎం.ఇ.జి.పి లోన్ తీసుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయింది. ప్రాజెక్ట్ మొదటుపెట్టినప్పటి నుండి వీ హబ్ వాళ్ళు చాలా సహకరిస్తున్నారని ఆశ ఎంతో సంతోషంగా చెప్పింది. ఇప్పుడు ఇద్దరు వ్యక్తులను తనకు సహాయంగా పెట్టుకుంది. ఒకప్పుడు తల దించుకొని భిక్షాటన చేసిన ఆమె ఇప్పుడు తల ఎత్తుకొని సంపాదిస్తుంది. ఇదంతా వీ హబ్ వల్లే సాధ్యమైందని అంటుంది. ఇప్పుడిప్పుడే ఆర్డర్స్ పెరగాయని బేబీ షూట్స్, మ్యారేజ్ ఈవెంట్స్ కూడా చేస్తున్నానని చెప్పింది.





సామాజిక కార్యకర్తగా

5 కె రన్‌లో పాల్గొన్నందుకు కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం తీసుకుంది. కరోనా సమయంలో చేసిన కృషికి గాను ప్రభుత్వం వారిచే ఉత్తమ సామాజిక కార్యకర్తగా అవార్డు అందుకుంది. మెంటల్ ఇల్ నెస్‌కు సంబంధించి కూడా ఆశ శిక్షణ తీసుకుంది. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ హెల్ప్ డెస్క్‌లో కమ్యూనిటీ మొబిలైజర్‌గా పనిచేస్తున్న వారికి ఎలాంటి సాయం కావాలన్నా దగ్గరుండి చూసుకుంటుంది. 25 మంది ట్రాన్స్ జెండర్స్‌కు దుర్గాబాయి మహిళా శిక్షణ కేంద్రంలో కుట్టు నేర్పించి వారికి ప్రభుత్వం నుండి కుట్టు మిషన్లు కూడా ఇప్పించింది. కొందరికి రేషన్ షాప్స్, చికెన్ సెంటర్, చిల్లర కొట్టు దుకాణాల కోసం 50,000 రూపాయల లోన్స్ కూడా ఇప్పించింది. ఈ కమ్యూనిటీలో ఉన్న వారికి హెచ్ఐవి పట్ల అవగాహన కల్పించడంతో పాటు వారికి పాన్ కార్డు, ఓటర్ ఐడి, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్స్ ఇప్పిస్తుంది. ఇప్పుడు ఆమె సోషల్ ఆక్టివిస్ట్‌గా థర్డ్ జెండర్ జిల్లా అధ్యక్షురాలిగా ఉంది.

మేమూ మనుషులమే...

ఈ మధ్యనే రాకేష్ అనే ఓ అబ్బాయి ఆశ దగ్గరకు వచ్చి తనకు ట్రాన్స్‌జెండర్ కావాలని ఉందని చెప్పాడు. దానికి ఆమె ముందు చదువు పూర్తి చేసుకోమ్మని సలహా ఇచ్చింది. ప్రస్తుతం ఆశనే అతనితో డిగ్రీ చేయిస్తుంది. ఒక్క మన రాష్ట్రంలోనే 50,000 మందివరకు థర్డ్ జెండర్ కమ్యూనిటీ ఉందని, కుల వివక్ష నేరం అయినప్పుడు జెండర్ వివక్ష కూడా నేరమే కదా అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. 'మేమూ మనుషులమే కదా, మాకు కూడా గుర్తింపు కావాలి. అన్ని రకాల అప్లికేషన్స్‌లో మేల్ ఫిమేల్ కాలంతో పాటు థర్డ్ జెండర్ కాలం కూడా చేర్చాలని ఆమె ప్రభుత్వాన్ని కోరుతుంది.

- బండారు జయశ్రీ, 9885623485

అన్నదాతలపై దాష్టీకం

(మొదటిపేజీ తరువాయి)

వారిని నిలువరించారు. ఆర్‌ఏఎఫ్, పోలీస్ సిబ్బంది నీటి ఫిరంగులు, బుల్డోజర్లు, క్రేన్లతో సరిహద్దు వద్ద మోహరించి యుద్ధ వాతావరణాన్ని తలపింపజేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి రాజధానిలో ప్రవేశించే వారిని తక్షణమే అరెస్ట్ చేసి తరలించేందుకు వీలుగా బస్సులను సిద్ధంగా ఉంచారు. పార్లమెంటును ఘెరావ్ చేయాలని నోయిడా, గ్రేటర్ నోయిడాకు చెందిన 160 గ్రామాల ప్రజలు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ, దాద్రీ నుండి తమను తరిమివేయడాన్ని వారంతా వ్యతిరేకించారు. ఎన్టీపీసీ కోసం గతంలో భూములు ఇచ్చిన రైతులందరికీ సమానంగా నష్టపరిహారం చెల్లించాలని, బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, తమ కోసం ఆస్పత్రిని నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ నోయిడాలో ఎనిమిది రోజుల పాటు ధర్నా చేశామని, ఎన్టీపీసీ, నోయిడా అథారిటీ ప్రాంతాలలో రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నామని వారు తెలిపారు. నోయిడా-గ్రేటర్ నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేను రైతులు దిగ్బంధించినట్లు వార్తలు అందాయి. నోయిడా సెక్టార్-24లో ఉన్న ఎన్టీపీసీ కార్యాలయం వద్ద గత సంవత్సరం డిసెంబర్ 18న రైతులు సమ్మె చేశారు. అంతకుముందు వారిని ఎన్టీపీసీ ప్రధాన ద్వారానికి కొద్ది దూరంలోనే పోలీసులు నిలిపివేయడంతో రోజంతా నిరసనకు దిగారు. ఎన్టీపీసీ దాద్రీ ప్లాంట్ కారణంగా తాము నష్టపోయామని 24 గ్రామాల ప్రజలు ఆరోపించారు. భారతీయ కిసాన్ పరిషత్ నేత సుఖ్‌బీర్ ఖలీఫా నేతృత్వంలో రైతులు ఆందోళన కొనసాగిస్తున్నారు. 'ఎన్టీపీసీ దాద్రీ వద్ద రైతులు అనేక నెలలుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీర్ఘకాలిక ఉద్యోమాన్ని ప్రారంభించారు. అనేక దఫాలుగా అధికారులతో చర్చలు జరిగాయి. రైతుల డిమాండ్లు సమంజసమైనవేనని వారు అంటున్నప్పటికీ వాటిని నేటి వరకూ నెరవేర్చలేదు. అందుకే ఈసారి నిర్ణయాత్మక పోరుకు సిద్ధమయ్యాం' అని ఆయన చెప్పారు. కాగా బాధితులకు సమాన నష్టపరిహారం, కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడం సాధ్యంకాదని ఎన్టీపీసీ అంటోంది.

అవును...సీఎం పర్యటనల ఖర్చు ప్రభుత్వమే భరించింది

- ఖజానాపై 58 కోట్ల భారం పడింది
- శాసనసభ సాక్షిగా అంగీకరించిన అసోం సర్కారు

దిస్‌పూర్ : ప్రభుత్వేతర కార్యక్రమాల కోసం అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ హెలికాప్టర్లు, ఛార్టర్డ్ విమానాలు అద్దెకు తీసుకొని ప్రయాణించి ఆ వ్యయాన్ని ప్రభుత్వ ఖజానాపై రుద్దారని, దీనివల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయిందని మూడు రోజుల క్రితం క్రాస్‌కరంట్ అనే మీడియా సంస్థ బయటపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సాక్షిగా ఈ ఆరోపణను అంగీకరించింది. 2021 మే 10 నుండి ఈ ఏడాది జనవరి 30వ తేదీ వరకూ ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల హెలికాప్టర్, విమాన ప్రయాణాల కోసం ప్రభుత్వ ఖజానా నుండి అక్షరాలా రూ.58,23.07,104 ఖర్చు చేశామని తెలిపింది. శివసాగర్ ఎమ్మెల్యే, రాయ్ జోర్ దళ్ నేత అఖిల్ గొగోయ్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. అయితే శర్మ విమాన ప్రయాణాల కోసం ఎప్పుడు, ఎంత మొత్తం చెల్లించిందీ ఆ సమాధానంలో వివరించలేదు. 2021 మే 10 నుండి 2022 డిసెంబర్ 31 వరకూ రూ.10,19,81,946, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.34,01,05,848 ఖర్చు చేశామని చెప్పింది. అలాగే 2023 జనవరి నుండి 2024 జనవరి వరకూ రూ.14,02,19,313 ఖర్చయిందని తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో శర్మ ప్రైవేటు పర్యటనల కోసం ప్రభుత్వం పెట్టిన ఖర్చు, గత సెప్టెంబరులో ప్రభుత్వం శాసనసభలో చేసిన ప్రకటనలో తెలిపిన వ్యయం ఒకేలా ఉన్నప్పటికీ సమాచార హక్కు చట్టం కింద క్రాస్‌కరంట్ అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానంతో మాత్రం సరిపోవడం లేదు. క్రాస్‌కరంట్ అనే స్వతంత్ర వార్తా సంస్థ 2022 ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ప్రైవేటు పర్యటనల ఖర్చులపై ఆర్‌టీఐ ద్వారా సమాధానం కోరింది. పన్ను చెల్లింపుదారుల సొమ్ముతో శర్మ హెలికాప్టర్లు, ఛార్టర్డ్ విమానాలు అద్దెకు తీసుకొని పార్టీ సమావేశాలతో పాటు అనేక వివాహాలకు హాజరయ్యారని ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో బయటపడింది. అయితే సర్కారు కార్యక్రమాల కోసమే సొమ్ము చెల్లించి ఛార్టర్డ్ విమానాలను అద్దెకు తీసుకున్నామని గత సెప్టెంబరులో శర్మ ప్రభుత్వం శాసనసభ సాక్షిగా అబద్ధం చెప్పింది. అయితే దీనిపై తాజాగా దుమారం రేగడంతో శాసనసభలో ప్రభుత్వం వాస్తవాన్ని అంగీకరించక తప్పలేదు.

సమరానికి సై

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శాసనసభ బడ్జెట్ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె పై వ్యాఖ్యలు చేశారు. ఆమె ఈ మాటలు చెప్పేటప్పుడు సభలోని బీఆర్ఎస్ సభ్యులు ఒక్కసారిగా 'ఓ' అంటూ అరిచారు. ఎమ్మెల్యేగా ఇటీవలే ప్రమాణస్వీకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు గవర్నర్ ప్రసంగ కార్యక్రమానికి హాజరు కాలేదు. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను సభలోకి తీసుకొని వచ్చారు. అనంతరం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాదరావుతో కలిసి ఆమె వేదికపైకి వెళ్లి, ప్రారంభోపన్యాసం చేశారు. తన ప్రసంగంలో ఆమె ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని అభినందించారు. తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీలకు రాష్ట్ర ప్రభుత్వం రుణపడి ఉన్నదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి 'మహాలక్ష్మి' పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి పెంపును ఇప్పటికే అమలు చేశామని తెలిపారు. త్వరలో రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గ్యారెంటీలు అమల్లోకి తెస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ)కు ఉజ్వల భవిష్యత్ ఉన్నదనీ, దానికోసం హైదరాబాద్‌లో 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ద్వారా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు చేపడతామనీ, మరోసారి ఆ నది హైదరాబాద్‌కు జీవనాడిగా మారుతుందని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు నుంచి విద్యారంగం వరకు, ధరణి కమిటీ ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రాన్ని విడుదల చేసి, గత ప్రభుత్వం ఎంత అసమర్థంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిందో ప్రజలకు స్పష్టంగా చెప్పామని తెలిపారు. తెలంగాణ ప్రజలు గత ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే, పదేండ్ల తర్వాత ఇప్పటి ప్రభుత్వానికి అప్పులపాలైన రాష్ట్రాన్ని అప్పగించారని విమర్శించారు. ప్రజలపై భారం పడకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల్ని మెరుగుపర్చడమే ప్రభుత్వ తక్షణ కర్తవ్యమనీ, దానికి ఈ బడ్జెట్ ఒక సదవకాశమని పేర్కొన్నారు. దశాబ్దకాలంలో నష్టపోయిన సంస్థలన్నీ తిరిగి కోలుకునేలా చేస్తామన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామనీ, సవాళ్లు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ప్రత్యేక నైపుణ్య వర్సిటీలు ఏర్పాటు చేస్తామనీ, 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, వికలాంగ పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటు అందిస్తామనీ, సమగ్ర డిజిటల్ అక్షరాస్యతను అమలు చేస్తామని చెప్పారు. రూ.2 వేల కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తామనీ కులగణన చేపడతామనీ వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎమ్ఎస్ఎమ్ఈ) తోడ్పాటు కోసం నూతన విధానాన్ని తెస్తామన్నారు. పారిశ్రామికంగా పలురంగాలు ఆశించిన స్థాయిలో వినియోగంలోకి రాలేదనీ, అలాంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధచూపుతామని చెప్పారు. ఐటీ, ఫార్మా రంగాలకు జనావాసాలకు దూరంగా వెయ్యి నుంచి మూడువేల ఎకరాల్లో 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటీవల స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో రాష్ట్రానికి రూ.40వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు సిద్ధమయ్యారని చెప్పారు. అన్నిరంగాలు, వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యుత్ ఉత్పాదక వ్యయాన్ని తగ్గించేందుకు సమగ్ర ఇంధన పాలసీ తెస్తామన్నారు. వారసత్వ సంపద పరిరక్షణ, పర్యాటకాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ ముగింపులో తమిళకవి సుబ్రమణ్య భారతి రాసిన 'విత్త నిర్వహణకు వివేక కాంతిపుంజం అవసరం' అనే వాక్యం చెప్పి, మాటలకంటే చేతలు ముఖ్యం అని ముగించారు. ప్రసంగపాఠం చివర్లో 'జై హింద్' అనే చోట 'జై భారత్' అని నినదించారు.

నేటి నుంచి బుక్‌ఫెయిర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్టీఆర్ స్టేడియం కళాభారతిలో ఈ నెల 9 నుంచి 19 వరకు 36వ జాతీయ పుస్తక ప్రదర్శన 'బుక్ ఫెయిర్' నిర్వహించనున్నట్టు హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి ఆర్.వాసు చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బుక్ ఫెయిర్‌ను సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నట్టు చెప్పారు. గత జనవరిలో కోల్‌కతాలో జరిగిన పుస్తక ప్రదర్శనను 29 లక్షల మందికి పైగా పుస్తక ప్రియులు సందర్శించారని, ఆ స్థాయికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఎదగాలన్నారు. జ్ఞాన తెలంగాణ నిర్మాణానికి పుస్తక ప్రదర్శనలను సాధనాలుగా తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 10వ తేదీ నుంచి 18 వరకు జరిగే సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. ఈ ప్రదర్శన రోజూ మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు, శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది వరకు ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ పబ్లిషర్స్‌తో 365 స్టాల్స్‌తో లక్షల పుస్తకాలు పుస్తక ప్రియులను అలరించనున్నాయన్నారు. అన్ని భాషలకు చెందిన పుస్తకాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రాంగణం విశాలంగా ఉండేటట్టు రూపొందించామన్నారు. ప్రతి ఏడాదీ డిసెంబర్ నెలలో నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శన అనివార్య కారణాల వల్ల ఆలస్యమైందన్నారు. అందులో ప్రధానంగా ఎన్నికలు, ఎన్టీఆర్ స్టేడియంలో ఇతర కార్యక్రమాలు ఉండటమన్నారు. పిల్లల్లో పుస్తక పఠనాభిలాషను పెంపొందించడానికి ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పుస్తక ప్రదర్శన ప్రాంగణానికి ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరును, వేదికకు సాహిత్య రంగానికి విస్తృత సేవలు అందించిన రవ్వా శ్రీహరి పేరును పెడుతున్నామని తెలిపారు. ద్వారానికి ఉర్దూ దినపత్రిక సియాసత్ మాజీ ఎండీ జహీరొద్దీన్ అలీఖాన్ పేరు పెడుతున్నామన్నారు. పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో తెలంగాణ అమర వీరుల స్మారకస్థుపాన్ని పెడుతున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, కోయ చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, కార్యవర్గ సభ్యులు సూరిబాబు, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ

(మొదటిపేజీ తరువాయి)

వెంటనే అరికట్టాలని ఆదేశించారు. గ్రానైట్, ఖనిజాల తవ్వకాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు జియో ట్యాగింగ్, జీపీఆర్ఎస్‌ను వినియోగించాలని సూచించారు. శాఖా పరంగా అధికారులు సైతం 48 గంటల్లో తమ పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించారు. విజిలెన్స్, ఏసీబీ విభాగాలను రంగంలో దింపి అన్ని జిల్లాల్లో వెంటనే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టోద్దంటూ సీఎం సూచించారు. ఇసుక రీచులు, డంపులను తనిఖీ చేయడంతో పాటు టోల్ గేట్ల వద్ద నమోదైన సమాచారం ఆధారంగా అక్రమ రవాణా మొత్తం బయటకు తీయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలున్నాయని అధికారులిచ్చిన సమాధానంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది మార్చి ఒకటిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు పాదయాత్ర వెళ్లినప్పుడు మానేరు వాగు తనుగుల ఇసుక క్వారీలో సీసీ కెమెరాలు లేవని గుర్తించినట్టు తెలిపారు. ఈనెల 3న రవాణా విభాగంతో నిజామాబాద్, వరంగల్ రూట్లలో ఆకస్మిక తనిఖీలు చేయించగా, 83 ఇసుక లారీలకు గాను, 22 లారీలకు అనుమతి లేదని చెప్పారు ఒకే పర్మిట్, ఒకే నెంబరుతో నాలుగైదు సార్లు ఇసుక రవాణా చేస్తున్న విషయం బయటపడిందన్నారు. టీఎస్ఎండీసీ కేంద్రంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టి, గనులు, భూగర్భ వనరుల విభాగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయనున్నట్టు సీఎం తెలిపారు. హైదరాబాద్ ప్రత్యేక దృష్టి పెట్టాలనీ, సిటీ చుట్టుపక్కల అనుమతి లేకుండా నిర్వహించే స్టోన్ క్రషర్లను సీజ్ చేయాలని ఆదేశించారు. భారీ కాంప్లెక్స్ లు నిర్మించేటప్పుడు రోడ్లపై కంకర, బిల్డింగ్ మెటీరియల్ వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మైన్స్ అండ్ జియాలజీ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, మైనింగ్ విభాగపు డైరెక్టర్ సుశీల్ కుమార్‌తో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జలసౌధకు జ్వరం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్.వెంకటేశ్వర్లును మేడిగడ్డ లోపాలకు బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకున్న సంగతీ తెలిసిందే.

రికవరీ..కేసులు ఉండవా ?

కాగ్ లెక్కల ప్రకారం కాళేశ్వరానికి రూ. 1.16 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. తద్వారా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపుహౌజ్‌లు, ఇతర పనులు చేశారు. వీటిలో నాణ్యతా లోపాల కారణంగానే మేడిగడ్డ కుంగిపోయింది. అన్నారంలోనూ అదే పరిస్థితి ఉంది. సుందిళ్లపై సైతం అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేడిగడ్డ నిర్మాణానికి రూ. 4321.44 కోట్లు వెచ్చించారు. తొలి అంచనా రూ. 1843 కోట్లు మాత్రమే. సగం ప్రాజెక్టు పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ తేల్చింది. అలాగే విజిలెన్స్ విభాగం సైతం విచారిస్తున్నది. అవినీతి, అక్రమాలు జరిగినట్టు మధ్యంతర నివేదిక ఇచ్చింది. దీంతో ఇద్దరు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అయితే వీరిపై చర్యలు తీసుకుని పంపేస్తే ఎలా? నిధుల సంగతి ఏంటి ? క్రిమినల్ కేసులు పెట్టడం, అరెస్ట్ చేయడం, నష్టాన్ని రికవరీ చేయడం తదితర విషయాల గురించి ప్రభుత్వం ఇంతవరకు మాట్లాడం లేదు. వెంకటేశ్వర్లును సర్వీసు నుంచి తొలగిస్తూ ఇచ్చిన జీవో నెంబరు 13లోనూ ఈవిషయాలు స్పష్టంగా చెప్పలేదు. నిధులు దుర్వినియోగమైన నేపథ్యంలో వాటిని రికవరీ చేస్తారా ? లేదా ? తదితర అంశాలపై ఇంకా సర్కారు స్పందించాల్సి ఉంది. సాధారణంగా కేసులు పెడతారు. నిధుల రికవరీకి నోటీసులు ఇస్తారు.

మురళీధర్ రాజీనామా !

మేడిగడ్డ నేపథ్యంలో రాజీనామా చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మురళీధర్‌రావును ఆదేశించినా వెంటనే ఆ పనికి ఆయన పూనుకోలేదు. గురువారం రాత్రివరకు పదవిని కాపాడుకునే ప్రయత్నంచేశారు..తన పలుకుబడితో ఈసమస్య నుంచి బయటపడేందుకు తనకు పరిచయం ఉన్న పలువురు ఎమ్మెల్యేలను వెంటబెట్టుకుని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. ఇందులో కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ ఉన్నారనీ, అయినా (ఆయన ప్రయత్నం విఫలమైందనే ప్రచారం అధికార వర్గాల్లో జరిగింది. ఎట్టకేలకు రాత్రిపూట రాజీనామాను జలసౌదకు పంపారని తెలిసింది. శుక్రవారం కొత్త వ్యక్తిని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. అర్హత కలిగి ఇప్పటికే పనిచేస్తున్న ఈఎన్సీల్లో ఒకరి పేరును నీటిపారుదల శాఖ ఈఎన్సీగా పరిశీలించవచ్చని తెలిసింది. ఇందులో కొందరు తమ ప్రయత్నాల్లో ఉన్నారని సమాచారం.

డిజైన్ లోపాలకు బాధ్యులెవరు ?

మేడిగడ్డ కుంగిపోవడానికి ప్రధాన లోపం డిజైన్‌లో వైఫల్యం. పిల్లర్ల కింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడంతో కుంగుబాటుకు కారణమైంది. ఈనేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీని డిజైన్ చేసిన జేఈ, ఏఈ, డిఈ, ఈఈ, ఎస్ఈ తదితర ఇంజినీర్లపై చర్యలు తప్పవని ఆ శాఖలోనే ప్రచారం జరుగుతున్నది. దీనికి విజిలెన్స్ ప్రాథమిక నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా లేక పూర్తిస్థాయి నివేదిక వచ్చేవరకు వేచిచూస్తారా ? అనేది తేలాల్సి ఉంది. ఏదేమైనా డిజైన్ వింగ్‌లో పనిచేసిన అధికారులపైనా సర్కారు వేటు వేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

రజక ఫెడరేషన్‌కు పాలక వర్గాన్ని నియమించాలి

వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలి :టీఆర్‌వీఎస్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రజక ఫెడరేషన్‌కు తక్షణమే పాలక వర్గాన్ని నియమించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం(టీఆర్‌వీఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడిరాజు నరేష్, పైళ్ల ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి, తద్వారా వారిని ఆదుకోవాలని కోరారు.ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల వత్తి కాంట్రాక్టు జీవో నెం"102 కు విధివిధానాలు రూపొందించి వృత్తిదారులకు ఉపాధి కల్పించాలనీ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకానికి, దరఖాస్తు చేసుకున్న వారికి రూ. లక్ష ఆర్థిక సహకారాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాలకృష్ణ, సి మల్లేష్, ఏదునూరి మదార్, అన్నారపు వెంకటేశ్వర్లు, పాయిరాల రాములు, యంగోపాల్, యస్ సుభద్ర, ముదిగొండ రాంబాబు, పెద్దాపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

నవ్వించే గూఢచారి



వెన్నెలకిశోర్, సంయుక్తా మీనన్

వెన్నెల కిశోర్ హీరోగా నటిస్తున్న సినిమా 'చారి 111'. టీజీ కీర్తి కుమార్ దర్శకుడు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. సంయుక్తా విశ్వ నాథన్ కథానాయిక. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మార్చి 1న థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు నిర్మాత వెల్లడించారు. 'చారి 111' రిలీజ్ డేట్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా, ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ కలిగించే విధంగా డిజైన్ చేశారు. థియేటర్లలోకి గూఢచారిగా ప్రేక్షకుల్ని నవ్వించడానికి 'వెన్నెల' కిశోర్ వస్తున్నట్లు ఉంది.

'చారి 111' ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కన్‌ఫ్యూజ్ అయ్యే గూఢచారిగా 'చారి' పాత్రలో వెన్నెల కిశోర్ కనిపిస్తారని దర్శక,నిర్మాతలు తెలిపారు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమా అని చెప్పారు.

చిత్ర దర్శకుడు టీజీ కీర్తి కుమార్ మాట్లాడుతూ, 'ఇదొక స్పై యాక్షన్ కామెడీ సినిమా. సిల్లీ మిస్టేక్స్ చేసే ఒక స్పై పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమా' అని అన్నారు. 'స్పై జోనర్ సినిమాల్లో ఇది కొత్తగా ఉంటుంది. 'వెన్నెల' కిశోర్ నటన, టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం సినిమాకు హైలైట్ అవుతాయి. అతి త్వరలో ట్రైలర్, పాటలు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని నిర్మాత అదితి సోనీ అన్నారు.



అమ్మాయిలకి బాగా నచ్చే సినిమా

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'ట్రూ లవర్'. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ప్రభురామ్ వ్యాస్ రూపొందించిన ఈ సినిమాను డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను ఈ నెల 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు.

ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ, 'ఈ సినిమా తమిళ ప్రీమియర్స్‌కు సూపర్ హిట్ టాక్ వచ్చింది. తెలుగులోనూ అదే రెస్పాన్స్ ఉంటుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. ఈ సినిమా చూస్తున్నంతసేపు అబ్బాయిలైతే తమ జీవితాల్లో ఇలాగే జరిగిందని అనుకుంటారు. అమ్మాయిలకూ బాగా నచ్చే సినిమా అవుతుంది' అని అన్నారు.

'ఈ సినిమా తమిళ ప్రీమియర్స్ చూసిన వాళ్లు ఇటీవల కాలంలో ఇలాంటి మంచి లవ్ స్టోరీ రాలేదని చెబుతున్నారు. తెలుగు ఆడియెన్స్‌కు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది. కొన్ని థియేటర్స్‌లో పెయిడ్ ప్రీమియర్స్ వేస్తున్నాం. ఈ సినిమా ఈ వాలెంటైన్ డే విన్నర్ అవుతుంది. 200 థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నాం' అని నిర్మాత ఎస్‌కేఎన్ చెప్పారు.

దర్శకుడు మారుతి మాట్లాడుతూ, 'నేను ఈ సినిమా ఫస్ట్ ట్రైమ్ చూసినప్పుడు ఎలాంటి ఎగ్జైట్‌మెంట్ కలిగిందో తమిళ ప్రీమియర్స్ తర్వాత సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు చూస్తున్నప్పుడు అంతే సంతోషం కలిగింది. మణికందన్, శ్రీ గౌరి ప్రియతో మా మాస్ మూవీ మేకర్స్ పై స్ట్రెట్ తెలుగు సినిమా చేస్తాం. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు.

మత్స్యకారుల జీవితాలకు ప్రతిబింబం



కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో, హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బదావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'సముద్రుడు'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది.

ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ గురువారం చిత్ర ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు నగేష్ నారాదాసి మాట్లాడుతూ, 'మత్స్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్రమిది. పెద్ద ఆర్టిస్టులు అందరూ నటించారు. ఒక సోషియో ఎలిమెంట్‌ని కమర్షియల్‌గా మలిచి సినిమాగా రూపొందించడం అభినందనీయమని టీజర్‌ను ఆవిష్కరించిన కేటీఆర్ ప్రశంసించడం సంతోషంగా ఉంది' అని అన్నారు. 'అన్ని కమర్షియల్ హంగులతో మా చిత్రాన్ని మే 3వ తేదీన రిలీజ్ చేస్తున్నాం. అందరూ చూసి విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం' అని హీరో రమాకాంత్ చెప్పారు. సుమన్, శ్రవణ్, రామరాజు, రాజ్ ప్రేమి, సమ్మెట గాంధీ, ప్రభావతి, జబర్దస్త్ శేష్, చిత్రం శ్రీను తదితరులు నటిస్తున్నారు.

లవ్ జిహాదీ నేపథ్యంలో డ్రిల్

డ్రీమ్ టీమ్ బ్యానర్ పై దర్శక, నిర్మాత, హీరో హరనాథ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'డ్రిల్'. కారుణ్య చౌదరి హీరోయిన్‌గా, భవ్య, నిషిగంధ, తనికెళ్ళ భరణి, రఘుబాబు, జెమినీ సురేష్, కోటేశ్వరరావు, సత్తన్న, విశ్వ, జబ్బర్దస్థ్ ఫణి ప్రధాన తారాగణంగా చేసిన ఈ మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల16న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర టీజర్‌ను విడుదల చేశారు.


ఆర్.పి.పట్నాయక్ మాట్లాడుతూ, 'ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన లిరికల్ సాంగ్స్, ట్రైలర్‌కు ప్రేక్షకులనుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమాను ప్రేక్షకులందరూ ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని తెలిపారు.

'నాకు చిన్నప్పటి నుండి సినిమాలంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే గతంలోనే కెప్టెన్ రాణా ప్రతాప్, టిక్ టిక్, చంద్రహాస్ తదితర ఎనిమిది సినిమాలు తీశాను. అమెరికాలో డాక్టర్ వృత్తిలో ఎంతో బిజీగా ఉన్నా ఎప్పటికప్పుడు సినిమా అప్డేట్స్ తెలుసుకొంటాను. లవ్ జిహాదీ మీద ఒక్క సినిమా కూడా తెలుగులో రాలేదు. అందుకే ఈ కాన్సెప్ట్‌తో సినిమా తియ్యాలని స్క్రిప్ట్ రెడీ చేసుకుని తీశాను. ఇప్పటివరకు నేను చేసిన సినిమాలకు భిన్నంగా ఈ సినిమా ఉంటుంది. చూసిన ప్రేక్షకులందరికీ కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుంది' అని హీరో, దర్శక, నిర్మాత హరనాథ్ పొలిచెర్ల చెప్పారు. హీరోయిన్ కారుణ్య చౌదరి మాట్లాడుతూ,'మంచి కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన హరనాథ్ పొలిచెర్లకి ధన్యవాదాలు' అని అన్నారు. జెమినీ సురేష్ మాట్లాడుతూ, 'హరనాథ్ పొలిచెర్ల చేసే ప్రతి సినిమాకు నన్ను గుర్తుపెట్టుకొని మంచి క్యారెక్టర్ ఇవ్వడం జరుగుతుంది. ఈ సినిమాలో ఇన్స్పెక్టర్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందనే నమ్మకంతో మేమంతా ఉన్నాం' అని చెప్పారు.

ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ -వంశీ కృష్ణ, మ్యూజిక్ -డిఎస్-ఎస్‌కె, ఆర్ట్ -గోవింద్, ఎడిటర్ - రామ్, లిరిక్స్ - జొన్నవిత్తుల, హరనాథ్ పొలిచెర్ల, గడ్డం వీరు.



హరనాథ్ పొలిచెర్ల, కారుణ్య చౌదరి



బీజేపీ పాలనలో ఫెడరలిజం విచ్ఛిన్నం

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కారు




- దేశం కోసం, ప్రజల కోసం పోరాడుతున్న విజయన్
- తెలంగాణకు కేంద్రం వివక్షపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- కేంద్ర ప్రభుత్వ పాలేర్లుగా గవర్నర్ల వ్యవస్థ
- పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తేనే దేశ సమైక్యత సాధ్యం : కేరళ సంఘీభావ ధర్నాలో బివి రాఘవులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫెడరలిజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. రాష్ట్రాల హక్కులను అది కాలరాస్తున్నదని అన్నారు. ఇది తీవ్ర నష్టదాయకమని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షను నిరసిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద సంఘీభావ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ కేరళ వామపక్ష ప్రభుత్వం పట్ల ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కేంద్రం వివక్షను చూపుతున్నదని విమర్శించారు. సమాఖ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నదని అన్నారు. కేంద్రం వివక్షపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఢిల్లీలో, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కలకత్తాలో ధర్నా చేశారని చెప్పారు. ఆప్ నిరసన వ్యక్తం చేసిందన్నారు. జీఎస్టీ, సెస్, సర్‌చార్జీలను కేంద్రం వసూలు చేస్తున్నదని వివరించారు. జీఎస్టీలో కేంద్రం 40 శాతం, రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలంటూ కేరళ ప్రభుత్వం ప్రతిపాదించిందని గుర్తు చేశారు. ప్రజలకు మేలు జరగాలన్నా, పథకాలు అమలు కావాలన్నా రాష్ట్రాలకు 60 శాతం నిధులివ్వాలని డిమాండ్ చేశారు. సెస్, సర్‌చార్జీ వసూళ్లలో రాష్ట్రాలకు ఒక్క శాతం కూడా నిధులివ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొన్నటి కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో కార్పొరేట్ పన్నును 33 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని చెప్పారు. దేశభక్తి అంటే ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి కార్పొరేట్ వ్యక్తులైన అంబానీ, అదానీల పన్ను తగ్గించడం కాదన్నారు. సీఎం పినరయి విజయన్ కేరళ కోసం కాకుండా దేశం కోసం, ప్రజల కోసం పోరాడుతున్నారని వివరించారు. నిత్యం వాడే సరుకుల మీద సెస్, సర్‌చార్జీలను విధించి కేంద్రం మోసం చేసిందని విమర్శించారు. 2015-16లో ఆరు శాతం సెస్, సర్‌చార్జీ వసూళ్లుంటే, 2023-24 ఆర్థిక సంవత్సరానికి 12 శాతానికి పెరిగిందన్నారు. జీఎస్టీ వసూళ్లు పెరిగితే రాష్ట్రాలకు ఉపయోగమని చెప్పారు. కానీ సెస్, సర్‌చార్జీ వసూళ్లు మొత్తం కేంద్రం ఖజానాకే వెళ్తాయన్నారు. వాటిలోనూ రాష్ట్రాలకు వాటా ఇవ్వాలనీ, లేదంటే ఆ వసూళ్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు జరిపే పథకాలను 50 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని అన్నారు. ఇలా 59 పథకాలున్నాయని వివరించారు. ఆయా పథకాలను రాష్ట్రాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు కేంద్రం ఇవ్వాలనీ, పథకాల రూపకల్పన రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయని చెప్పారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు 700 వరకు ఉన్నాయని అన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం)ను బాగు చేసే పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు. అయితే మోటార్లకు మీటర్లు పెడితేనే నిధులిస్తామంటూ షరతు విధించిందని చెప్పారు. ప్రజలపై భారాలు మోపే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి లొంగదీసుకుంటున్నదని అన్నారు. కేంద్రం నిధులిస్తేనే కేంద్ర ప్రాయోజిత పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తాయని సూచించారు. 2014 తర్వాత తెలంగాణకు కేంద్రం న్యాయం చేసిందా? అన్యాయం చేసిందా?అనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్రానికి జరిగిన వివక్షపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ ప్రమాదం ఉందనీ, బీజేపీ తీరును ఎండగట్టాలన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం బొక్కేసిందని విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి తొలగిస్తూ 370 అధికరణాన్ని రద్దు చేసిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నికలు అంటోందనీ, వార్డు నుంచి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నదని అన్నారు. స్థానిక అంశాలు, పరిస్థితులు కాకుండా మోడీని, జాతీయ పరిస్థితులను చూసి ఓట్లు వేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పుడు ఒకే దేశం ఒకే రిజిస్ట్రేషన్ అంటున్నారనీ, ఎక్కడి నుంచైనా భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఇది రాష్ట్రాల ఆదాయానికి గండి పడి కేంద్రం నుంచి నిధుల కోసం పడిగాపులు పడాల్సి వస్తుందన్నారు. కేంద్రం పాలేర్లుగా గవర్నర్ల వ్యవస్థ ఉందని విమర్శించారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ, ఢిల్లీ గవర్నర్లు ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు అసెంబ్లీలో చేసిన బిల్లులను ఆమోదించడం లేదన్నారు. గవర్నర్లే ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశ సమైక్యతకు భంగం కలిగేలా పాలకవర్గాల విధానాలున్నాయని చెప్పారు. సమాఖ్యవాదాన్ని అది ధ్వంసం చేస్తున్నదని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ పార్టీ ఎంత బలహీనపడితే దేశానికి, సమైక్యతకు అంత ఉపయోగమని అన్నారు. దేశాన్ని, ఫెడరలిజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

అభివృద్ధిలో కేరళ ఆదర్శం : చెరుపల్లి



కేరళ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందనీ, ఇది దేశానికే ఆదర్శమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మోడీ మాటలు వేరు, చేతలు వేరని విమర్శించారు. ప్రశ్నించే మేధావులు, రాజకీయ నాయకులపై దాడులు చేస్తున్నారని చెప్పారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరలిజాన్ని ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడీ రాజ్యాంగేతర పనులు చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కుట్ర చేస్తున్నారనీ, లొంగకుంటే ఈడీ, సీబీఐని ప్రయోగిస్తున్నారని అన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం, లౌకికత్వం ఉండబోదని చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే రామపజం చేస్తున్నారని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జాన్‌వెస్లీ, పాలడుగు భాస్కర్, టి సాగర్, ఎండీ అబ్బాస్, హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కార్యదర్శులు కె భాస్కర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆటలు

ఒలింపిక్ విజేతలకు ఈఫిల్ టవర్ మెడల్

- 2024 ఒలింపిక్ మెడల్స్ ఆవిష్కరణ



పారిస్ (ఫ్రాన్స్) : 2024 ఒలింపిక్స్ పతక విజేతలు చారిత్రక ఈఫిల్ టవర్‌ను అందుకోనున్నారు. ఈ మేరకు పారిస్ ఒలింపిక్స్ టోర్నీ నిర్వాహకులు మెడల్స్‌ను సృజనాత్మకంగా రూపొందించారు. పసిడి, రజతం, కాంస్య పతకాల నడుమ షడ్భుజాకారంలోని ఈఫిల్ టవర్ ఉక్కును అందుకోనున్నారు. ఈఫిల్ టవర్‌కు ఇంతకాలం ఆధునీకరణ పనులు చేయగా, అందులో వాడిని ఉక్కును ఓ రహస్య ప్రదేశంలో భద్రపరుస్తారు. ఈ మెడల్స్‌కు ఆ ఉక్కును వాడుతున్నారు. 2024 పారిస్ ఒలింపిక్స్ పతకాలను గురువారం ఆవిష్కరించారు. ' ఒలింపిక్ క్రీడలను ఫ్రాన్స్‌తో ముడిపెట్టాలనేది మా ఆలోచన. ఫ్రాన్స్, పారిస్‌లకు ఐకానిక్ చిహ్నం ఈఫిల్ టవర్. అందుకే ఒలింపిక్ విజేతలు తమతో పాటు ఈఫిల్ టవర్ ఉక్కు ముక్కను తీసుకెళ్లే అవకాశం కల్పించాం. గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌లో 18 గ్రాముల షడ్భుజాకార ఉక్కు టోకెన్‌ను పొందుపరిచామని' అని పారిస్ ఒలింపిక్స్ గేమ్స్ డైరెక్టర్ రిబోల్ తెలిపారు. ఒలింపిక్ పతకాల వెనుక భాగంలో గ్రీకు విజయ దైవం నైకితో పాటు ప్రాచీన ఏథెన్స్ కోట ఏక్రోపోలిస్, ఈఫిల్ టవర్‌లు ఉండనున్నాయి.

సెమీస్‌లో నిఖత్ జరీన్

- స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీ



సోఫియా (బల్గేరియా) : భారత స్టార్ బాక్సర్, రెండు సార్లు వరల్డ్ చాంపియన్ నిఖత్ జరీన్ స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో సెమీఫైనల్స్‌కు చేరుకుంది. మహిళల 50 కేజీల విభాగం క్వార్టర్‌ఫైనల్లో ఫ్రాన్స్ బాక్సర్ వసిలాపై 5-0తో గెలుపొందింది. యూరోపియన్ చాంపియన్, పారిస్ ఒలింపిక్ క్వాలిఫయర్ వసిలాపై మూడు రౌండ్లలోనూ స్పష్టమైన ఆధిపత్యం సాధించిన నిఖత్ సెమీస్‌కు చేరుకుంది.

హైదరాబాద్‌కు ఎదురుందా?

- నాగాలాండ్‌తో నేడు సెమీఫైనల్
- రంజీ ట్రోఫీ ప్లేట్ లీగ్ 2024




హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ఎలైట్ లీగ్‌లో అడుగుపెట్టడమే లక్ష్యంగా ఈ ఏడాది రంజీ ట్రోఫీ ప్లేట్ బరిలో దిగిన హైదరాబాద్.. ఆ దిశగా మరో అడుగు ముందుకేసింది. గ్రూప్ దశలో ఐదు మ్యాచుల్లోనూ ఏకపక్ష విజయాలు నమోదు చేసిన హైదరాబాద్ నేడు కీలక సెమీఫైనల్స్‌కు సిద్ధమైంది.

ఉప్పల్ స్టేడియం వేదికగా నాగాలాండ్‌తో సెమీఫైనల్లో తలపడనుంది. అజేయ రికార్డుతో సెమీస్‌కు చేరుకున్న హైదరాబాద్ ఇక్కడా ఏకపక్ష విజయంపై కన్నేసింది. లీగ్ దశ తొలి మ్యాచ్‌లో నాగాలాండ్‌పై హైదరాబాద్ ఇన్నింగ్స్ 194 పరుగుల తేడాతో రెండు రోజుల్లోనే గెలుపొందింది. తాజా సెమీస్ సమరానికి కెప్టెన్ తిలక్ వర్మ సైతం జట్టులోకి రావటంతో హైదరాబాద్ మరింత పటిష్టంగా తయారైంది. తిలక్ వర్మ, రాహుల్ సింగ్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు భీకర ఫామ్‌లో ఉన్నారు. బౌలర్లలో తనయ్ త్యాగరాజన్, కార్తికేయ కక్ సహా రవితేజ ఫామ్‌లో ఉన్నారు. సొంత గడ్డపై హైదరాబాద్‌ను ఎదుర్కొని రెండు రోజుల పాటు పోటీ పడటం సైతం నాగాలాండ్‌కు కఠిన పరీక్ష కానుంది. హైదరాబాద్, నాగాలాండ్ రంజీ ట్రోఫీ ప్లేట్ లీగ్ సెమీఫైనల్ నేడు ఉదయం 9.30 గంటలకు ఆరంభం. రంజీ ట్రోఫీ నాకౌట్ మ్యాచులు ఐదు రోజుల ఫార్మాట్‌లో ఉంటుంది.

వీడీ బ్లాక్‌హాక్స్ ఓపెన్!

10, 11న వాలీబాల్ ఫైనల్స్



హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ నిర్వహిస్తున్న వీడీ బ్లాక్‌హాక్స్ ఓపెన్ 2024 తుది అంకానికి చేరుకుంది. ఈ నెల 10, 11న గచ్చిబౌలి స్టేడియంలో తుది పోటీలు నిర్వహించనున్నారు. ఆదిలాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, వరంగల్, గుంటూర్, విజయవాడ, నెల్లూరు, కడప, రాజమండ్రి, కర్నూల్, విశాఖపట్నం, ఏలూరు జట్లు జిల్లా స్థాయి పోటీల్లో తలపడ్డాయి. విజేతలకు రూ. 2 లక్షల నగదు బహుమానం ఇవ్వనున్నట్టు బ్లాక్‌హాక్స్ యాజమానులు అభిషేక్ రెడ్డి, విజయ్ దేవరకొండ తెలిపారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ షురూ

పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి మల్లారెడ్డి



హైదరాబాద్: 20 ఏండ్ల తర్వాత హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ఆరంభమయ్యాయి. గచ్చిబౌలి స్టేడియంలో గురువారం జరిగిన ఈ ఆరంభ వేడుకలకు మాజీ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మీ అందరిని ఉత్సాహపర్చేందుకు తాను కూడా స్పోర్ట్స్ ట్రాక్ సూట్‌లో ఇక్కడికి వచ్చానని అన్నారు. ఉత్తరాఖండ్, పంజాబ్, ఢిల్లీ, గుజరాత్, కేరళ నుంచి ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ రావడం గొప్ప విషయమన్నారు. వెటరన్ అథ్లెట్లను యువత ప్రేరణగా తీసుకోవాలని సూచించారు.

వెటరన్ అథ్లెట్లు యువతలా మారి క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడంతో గచ్చి క్రీడా ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ కోశాధికారి డి.లక్ష్మి, ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

దిగిరాని వడ్డీ రేట్లు

- ఆరోసారి యథాతథం :ఆర్బీఐ నిర్ణయం



ముంబయి : గరిష్ట స్థాయికి చేర్చిన కీలక వడ్డీ రేట్లను తగ్గించడానికి ఆర్బీఐ మరోమారు నిరాకరించింది. వరుసగా ఆరోసారి మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) ద్రవ్య పరపతి సమీక్షలోనూ రెపో రేటును యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన మూడు రోజుల పాటు సాగిన ఎంపీసీ భేటీ వివరాలను గురువారం ఆయన మీడియాకు వెల్లడించారు. రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. దాదాపు రెండేండ్ల నుంచి పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. దీంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి రెపోరేటులో ఎలాంటి మార్పు చేయడం లేదు. తాజా నిర్ణయంతోనూ ఆరో సారి వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించినట్లయ్యింది. విశ్లేషకుల అంచ నాలను మించి భారత వృద్ధి రేటు నమోదవుతుందని శక్తికాంత దాస్ అన్నారు. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి నియంత్రించాలనే లక్ష్యానికి అనుగుణంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆహార ధరలపై ఒత్తిళ్లను ద్రవ్య పరపతి విధాన కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ భారత ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గానే ఉంటాయని అంచనా వేశారు. ప్రభుత్వ మద్దతుతో పెట్టుబడులు పుంజుకుంటున్నాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ వినిమయం బాగానే ఉందన్నారు. వచ్చే 2024-25కు భారత జీడీపీ 7 శాతం పెరగొచ్చని అంచనా వేశారు. ప్రస్తుత 2023-24లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.4 శాతంగా, వచ్చే 2014-15లో 4.5 శాతంగా ఉండొచ్చన్నారు. గడిచిన ఏడాది కాలంలో రూపాయి విలువ ఒడిదొడుకులను ఎదుర్కొందన్నారు.

పేటీయంలో నిరంతరం ఉల్లంఘనలు

డిజిటల్ చెల్లింపుల సంస్థ పేటీయం నిరంతరం ఉల్లంఘనలకు పాల్పడిందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. అయితే ఆ సంస్థ అంశంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవన్నారు. తరచుగా నిబంధనలను ఉల్లంఘించటం వల్లనే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటీయంపై ఆంక్షలు విధించాల్సి వచ్చిందన్నారు. కాగా.. ఏ విషయంలో పేటీయం నిబంధనలను పాటించలేదనేది దాస్ చెప్పడానికి నిరాకరించారు. బాధ్యతాయుత నియంత్రణ సంస్థగా ఉన్న ఆర్బీఐ వివిధ కంపెనీలతో పరస్పర అవగాహనతో పని చేస్తుందన్నారు. నిబంధనలు అమలు చేయడానికి తగినంత సమయం ఇస్తామన్నారు. పేటీయంకు నిబంధనలకు కట్టుబడి ఉండడానికి ఆ కంపెనీకి కూడా సరిపడా సమయం ఇచ్చామన్నారు. నిబంధనలు పాటించడంలో ఏ స్థాయిలో విఫలమైతే రిజర్వ్ బ్యాంక్ తీసుకునే చర్య కూడా అదే స్థాయిలో ఉంటుందని దాస్ స్పష్టం చేశారు. ఫిన్‌టెక్, ఇన్నోవేషన్, టెక్నాలజీని ప్రోత్సహించడంలో రిజర్వ్ బ్యాంక్ నిబద్ధతపై ఎటువంటి సందేహాలు అక్కర్లేదన్నారు. గురువారం బిఎస్ఇలో పేటీయం షేర్ 9.99 శాతం పతనమై రూ.446.65 వద్ద ముగిసింది.

స్వదేశీ పరిజ్ఞానంతో ఆటోమాటిక్ రిగ్గులు

- ఎంఇఐఎల్‌కు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ ప్రశంస



హైదరాబాద్ : అత్యంత అధునాతనమైన హైడ్రాలిక్ వర్క్ ఓవర్ రిగ్‌లను పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయటం పట్ల కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి హర్షం వ్యక్తం చేసారు. ఈ రిగ్గులను నిర్మిస్తున్న మెఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) దాని అనుబంధ సంస్థ డ్రిల్‌మెక్‌లను ఆయన ప్రశంసించారు. గోవాలో జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ 2024లో ఎంఇఐఎల్ దాని అనుబంధ సంస్థ డ్రిల్ మెక్ ఎస్‌పిఎ స్వదేశీ పరిజ్ఞానంతో ఆటోమేటిక్ పద్ధతిలో పనిచేసే హెచ్‌హెచ్ 150 హైడ్రాలిక్ వర్క్ ఓవర్ రిగ్‌ను ప్రదర్శించినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రిగ్‌ను కేంద్ర మంత్రి పూరితో కలిసి ఎంఇఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పివి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ రిగ్ పని తీరును కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారని ఆ సంస్థ తెలిపింది. ఇటలీ సంస్థ సహకారంతో అత్యుత్తమమైన భద్రతా ప్రమాణాలతో 55 శాతం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత అధునాతనమైన, భద్రతా పరమైన రిగ్‌ను ఈ ప్రదర్శనలో చూడటం సంతోషంగా ఉందని మంత్రి ట్వీట్ చేశారు. తాము 20 అత్యాధునిక రిగ్గులను ఓఎన్‌జిసికి సరఫరా చేస్తున్నామని ఎంఇఐఎల్ ఎండి పివి కృష్ణారెడ్డి తెలిపారు.

ఎల్ఐసీ ఫలితాలు అదుర్స్

- క్యూ3 లాభాల్లో 49'% వృద్ధి
- మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించిన సంస్థ
- దుమ్మురేపిన షేర్ విలువ



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 49 శాతం వృద్ధితో రూ.9,444 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.6,334 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.1.11 లక్షల కోట్లుగా ఉన్న నికర ప్రీమియం ఆదాయం.. గడిచిన క్యూ3లో 5 శాతం పెరిగి రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. 2023-24కు గాను ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.4 మధ్యంతర డివిడెండ్‌ను అందించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 21వ తేదిని రికార్డ్ తేదిగా పేర్కొంది. ఆ తర్వాత 30 రోజుల్లోగా డివిడెండ్‌ను చెల్లించనుంది. దేశంలో రెండు డజన్ల పైగా బీమా కంపెనీలు ఉన్నప్పటికీ.. ఇప్పటికీ తొలి ఏడాది ప్రీమియం ఆదాయంలో ఎల్ఐసీ 58.90 శాతం మార్కెట్ వాటాతో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది మాసాల్లో ఎల్ఐసీ నికర లాభాలు రూ.26,913 కోట్లుగా నమోదయ్యాయి. 2022-23 అదే తొలి తొమ్మిది మాసాల్లోరూ.22,969 కోట్ల లాభాలు ప్రకటించింది. 2023 డిసెంబర్ నాటికి గడిచిన తొమ్మిది మాసాల్లో సంస్థ మొత్తం వ్యక్తిగత వ్యాపార ప్రీమియం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.2.09 లక్షల కోట్లకు పెరిగింది.

ఐసిఐసిఐ బ్యాంక్‌ను దాటేసిన ఎల్ఐసీ

స్టాక్ మార్కెట్‌లో ఎల్ఐసి షేర్ దూసుకుపోతుంది. గురువారం బిఎస్ఇలో 5.86 శాతం పెరిగి రూ.1,106.25 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఏకంగా 9.51 శాతం ఎగిసి రూ.1,144 గరిష్ఠ స్థాయి వద్ద నమోదయ్యింది. సంస్థ మార్కెట్ విలువ రూ.6.99 లక్షల కోట్లకు ఎగిసింది. దీంతో దేశంలోనే అగ్రశ్రేణీ 5 స్టాక్స్ సరసన చేరింది. ఇంతక్రితం ఈ స్థానంలో ఉన్న ఐసిఐసిఐ బ్యాంక్‌ను దాటేసింది. ఎల్ఐసీ షేర్ రూ.1,144కు చేరిన సమయంలో మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ.7.23 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.19.64 లక్షల కోట్లుగా ఉంది. రెండో స్థానంలో ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) విలువ రూ.15.13 లక్షల కోట్లుగా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎం-క్యాప్ రూ.10.66 లక్షల కోట్లు, ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.7.02 లక్షల కోట్లుగా ఉంది. గత నెలలో ఆరో స్థానంలో ఉన్న ఎస్‌బీఐని ఎల్ఐసీ అధిగమించింది.

పాక్ ఎన్నికలు హింసాత్మకం

- ఉగ్రదాడుల్లో తొమ్మిది మంది మృతి
- వీరిలో ఇద్దరు చిన్నారులు, ఆరుగురు భద్రతా సిబ్బంది
- దేశవ్యాప్తంగా ముగిసిన పోలింగ్
- కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు
- నేటి ఉదయం వరకు పూర్తి ఫలితాలు



ఇస్లామాబాద్ : పొరుగుదేశం పాకిస్థాన్‌లో సాధారణ ఎన్నికలు హింసాత్మక వాతావరణంలో జరిగాయి. సాయుధ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. వీరిలో ఇద్దరు చిన్నారులు, ఆరుగురు భద్రతా సిబ్బంది ఉన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 90 వేలకు పైగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరిగింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు ముగిసింది. దేశవ్యాప్తంగా మొత్తం 12.85 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కును కలిగి ఉన్నారు. కాగా, పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైంది. రాత్రి వరకూ కొనసాగి నేటి ఉదయం వరకు పూర్తి ఫలితాలు వెలువడనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో రాత్రి పది గంటల తర్వాత ఫలితాలు వెలువడే అవకాశమున్నదనీ, మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఆలస్యం కానున్నదని ఎన్నికల అధికారులు తెలిపారు.

సాధారణ ఎన్నికలకు ముందు నుంచే పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు పటిష్ట ఏర్పాట్లను చేశారు. బందోబస్తును కట్టుదిట్టం చేశారు. మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ సర్వీసులు నిలిపివేసినట్టు తెలిసింది. అయితే, ఎన్నికలు ముగిసిన తర్వాత హక్కుల కార్యకర్తలు, సామాజిక కార్యకర్తల నుంచి విమర్శలు రావటంతో పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆంక్షలను కొంత వరకు సడలించింది. 16వ నేషనల్ అసెంబ్లీకి సభ్యులను ఎన్నుకోవటం కోసం పాకిస్థాన్ ఎన్నికల సంఘం గతేడాది డిసెంబర్‌లో షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం గురువారం నాడు పాకిస్థాన్‌లో ఎన్నికలు జరిగాయి.

ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్(ఎన్) (పీఎంఎల్-ఎన్), మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ఆధ్వర్యంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) లు ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పీటీఐ) గత ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించి అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటికీ.. ప్రస్తుత ఎలక్షన్‌లలో పార్టీ గుర్తు బ్యాట్‌ను నిషేధించటంతో ఆయన తన పార్టీ అభ్యర్థులను స్వతంత్రులుగా రంగంలోకి దించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవినీతి, నేరారోపణలపై ప్రస్తుతం ఈయన జైలులో ఉన్నారు. ఎన్నికల్లో పాల్గొనకుండా ఇమ్రాన్‌పై నిషేధం ఉన్నది.

పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీలో మొత్తం 336 సీట్లు ఉన్నాయి. మెజారిటీ కోసం మొత్తం 169 సీట్లు అవసరం. 2018లో గత ఎన్నికల్లో మొత్తం 342 సీట్లకు ఎన్నికలు జరిగాయి. 51.7 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 149 సీట్లు, 31.82 శాతం ఓటింగ్‌తో ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీటీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇతర చిన్న పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమయంలో షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లిన పీఎంఎల్(ఎన్) 82 సీట్లకు, 24.35 శాతం ఓటింగ్‌కు పడిపోయింది. పీపీపీ 54 సీట్లకే పరిమితమైంది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాదనీ, సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడుతుందని పాక్‌లోని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఇజ్రాయిల్‌కు సహాయం చేయకోరే బిల్లుకు నో

- తిరస్కరించిన ప్రతినిధుల సభ



గాజాలో హమస్‌పై చేస్తున్న యుద్ధంలో మునిగితేలుతున్న ఇజ్రాయిల్‌కు అమెరికా చేయదలిచిన 17.6 బిల్లియన్ డాలర్ల సహాయాన్ని అమెరికా ప్రతినిధుల సభ తిరస్కరించింది. జాతీయ భద్రతా ప్యాకేజీ నుంచి ఇజ్రాయిల్ కు సహాయం చెయ్యాలని కోరుతున్న బైడెన్‌కి, అందులో నుంచి మినహాయించాలనే ప్రతినిధుల స్పీకర్ మైక్ జాన్సన్ కు మధ్య అక్టోబర్ నుంచి ప్రతిష్టంభన నెలకొంది. ఇజ్రాయిల్, ఉక్రెయిన్‌లకు ఇకపై చేయదలచిన సహాయాన్ని అమెరికా-మెక్సికో సరిహద్దు భద్రతపై చేసే వ్యయంతో రిపబ్లికన్లు ముడిపెడుతున్నారు. ప్రతినిధుల సభలో మంగళవారం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లు ఆమోదం పొందటానికి కావలసిన మూడింట రెండు వంతుల మెజారిటీ రాలేదు. బిల్లుకు అనుకూలంగా 250, వ్యతిరేకంగా 180 ఓట్లు వచ్చినందున బిల్లు తిరస్కరణకు గురైంది. ఇజ్రాయిల్ కు సహాయం చేయటానికి ఉద్దేశింపబడిన ఈ బిల్లును ఎక్కువమంది డెమోక్రాట్లు వ్యతిరేకించారు. వీరికి 14మంది రిపబ్లికన్లు తోడయ్యారు. ఇజ్రాయిల్ భద్రత పవిత్ర కార్యమని, అది రాజకీయ క్రీడ కాదని బైడెన్ ప్రభుత్వం


పేర్కొంది. అయితే ఇజ్రాయిల్‌కు కేటాయించిన 17.6 బిల్లియన్ల మొత్తాన్ని బడ్జెట్‌లో వేరేచోట సర్దుబాటు చేయలేదని రిపబ్లికన్లు వాదిస్తున్నారు. 118 బిలియన్ల జాతీయ భద్రతా ప్యాకేజీని ఆదివారం అమెరికా సెనేట్ ప్రకటించింది. ఈ బిల్లుపై సెనేట్‌లో ఈ వారం ఓటింగ్ జరుగుతుంది. ఈ బిల్లులో 60 బిలియన్లు ఉక్రెయిన్ సైనిక సహాయానికి, 14 బిలియన్లు ఇజ్రాయిల్‌కు, దాదాపు 20 బిలియన్లు అమెరికా సరిహద్దు భద్రతా విధానంలో మార్పులకు కేటాయించారు. ఇజ్రాయిల్ పై అక్టోబర్‌లో గాజా నుంచి హమస్ దాడి చేసిన తరువాత ఇజ్రాయిల్ పాల్పడుతున్న మానవ హననంలో ఇప్పటివరకు దాదాపు 28 వేల మంది హతులయ్యారని, 70 వేల మంది

గాయపడ్డారని గాజాలోని ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గాజాలో మానవ హననానికి పాల్పడవద్దని, అటువంటి చర్యలను నివారించటానికి కావలసిన చర్యలను తీసుకోవాలని అంతర్జాతీయ న్యాయస్థానం గత నెలలో ఇజ్రాయిల్‌ను ఆదేశించింది.

కుదేలవుతున్న జర్మన్ ఆర్థిక వ్యవస్థ

జర్మన్ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్నట్టు ఆర్థిక సూచికలు తెలియజేస్తున్నాయి. జర్మనీలో నెలకొన్న నామమాత్ర మాంద్యం నుంచి కోలుకోవటానికిగల అవకాశాలు ఏమాత్రం కనపడటం లేదు. ఆరంభ అంచనాల ప్రకారం 2023లో జర్మన్ స్థూల జాతీయోత్పత్తిలో 0.3శాతం క్షీణత ఉంటుందని భావిస్తున్నారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో

ఒక్క జర్మనీ ఆర్థిక వ్యవస్థ మాత్రమే ఇలా క్షీణించింది. జర్మనీ జాతీయ ఋణ భారం దాదాపు 2.6 ట్రిల్లియన్ యూరోలకు చేరింది. జర్మనీ స్థూల జాతీయోత్పత్తిలో ఋణ భారం 65% దాకా ఉంది. ఇది చాలా పశ్చిమ దేశాలకంటే మెరుగైన స్థితిలో ఉన్నది. అంతేకాక జర్మనీ ఖచ్చితమైన ఫైనాన్షియల్ పొదుపు విధానాన్ని పాటించటం వల్లనే ఇలా జరిగింది. ఇటువంటి పరిస్థితిలో జర్మనీ మరింత ఋణం పొందటానికి వీలుంటుందనే వాదన కూడా ఉంది. 2024లో వద్ధి రేటు 0.7% ఉంటుందని భావిస్తున్నారు. ఇది ఊహించిన 0.9% కంటే తక్కువ. దీనికి కారణం ఫెడరల్





బడ్జెట్‌లో అదనంగా కోతలు విధించటమే. మరోవైపు పారిశ్రామికీకరణ పతనావస్థకు చేరుకోవటం ఆందోళన కలిగించే విషయంగా ముందుకు వచ్చింది. అనేక కంపెనీలు విదేశాలకు తరలి వెళ్తున్నాయి. పారిశ్రామిక ఉత్పత్తిపై ఆధారపడిన దేశానికి ఇది ఆందోళన కలిగించే అంశం. దీనితో వేలాది కార్మికులు తమ ఉపాదిని కోల్పోవటం ఒక సవాలుగా నిలుస్తోంది. 2023లో జర్మనీ నుంచి జరిగే ఎగుమతులు 5%, దిగుమతులు 12.2% క్షీణించాయి. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత స్థితిలో వున్న జర్మన్ రసాయన పరిశ్రమ 23% క్షీణించింది. ఇది కోలుకునే అవకాశం కూడా లేదని ప్రధాన మేనేజర్లు చెబుతున్నారు. ఇంధన వ్యయం చాలా ఎక్కువ కావటం వల్ల జర్మనీ ప్రపంచ మార్కెట్‌లో పోటీపడలేని పరిస్థితి ఏర్పడింది. ఇలా ఇంధన వ్యయం పెరగటంతో జర్మనీలో ప్రతి మూడు కంపెనీలలో రెండు కంపెనీలు విదేశాలకు తరలుతున్నాయని ఒక డిలోయిట్ నివేదిక చెబుతోంది. మెకానికల్ ఇంజినీరింగ్, పారిశ్రామిక ఉత్పత్తులు, ఆటోమోటివ్ పరిశ్రమల వంటి ప్రాధాన్యతగల పరిశ్రమలు 69% దాకా విదేశాలకు తరలివెళ్ళాయి. జర్మనీ ఇంతటి దయనీయ స్థితిలో ఉండటానికిగల కారణం అమెరికా ఎజెండాతో అంటకాగటం, పర్యవసానంగా రష్యాపై విధించిన ఆంక్షల ప్రభావం. రష్యాతో అనుసంధానమైన పరిశ్రమల సరఫరా చైన్లు విచ్ఛిన్నమై, ఎగుమతులు తగ్గి కుదేలయ్యాయి. అమెరికాతో ముడిప డిపోవటంతో జర్మన్ ఆర్థిక వ్యవస్థ బలహీనతలు బయటపడ్డాయి. ఇది కేవలం తాత్కాలికంగా వచ్చిపోయే మాంద్యం వంటిది కాదు. మరింత లోతైన ఆర్థిక సంక్షోభం జర్మనీని వెంటాడుతోంది.

ఎమ్మెల్సీల వివాదంపై స్టేటస్‌కో పొడిగింపు

- హైకోర్టు మధ్యంతర ఆదేశాలు

నవతెలంగాణ -హైదరాబాద్

గవర్నర్ కోటా కింద కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్ ప్రక్రియను యథాతథంగా (స్టేటస్‌కో) ఉంచాలన్న గత నెల 30నాటి మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు గురువారం పొడిగించింది. అంతేకుండా ఆ ఇద్దరినీ ప్రతివాదుల జాబితాలో చేర్చాలన్న గత ఉత్తర్వుల మేరకు దాఖలైన మధ్యంతర పిటిషన్లను అనుమతించింది. దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై తుది ఉత్తర్వులు ఇచ్చే వరకు స్టేటస్‌కోను పొడిగించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గత కేసీఆర్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను సిఫారసు చేయగా గవర్నర్ తిరస్కరించారు. ఈ చర్యను సవాల్ చేస్తూ దాసోజు, కుర్ర వేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ గురువారం విచారించింది, ప్రభుత్వ సిఫార్సును తిరస్కరిస్తూ 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారనీ, ఆ నిర్ణయం రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) అధికరణం కింద చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ల తరుపు లాయరు వాదించారు. రాజకీయ కారణాలతో వాళ్ల పేర్లను తిరస్కరించిన గవర్నర్ రాజకీయ పార్టీలకు చెందిన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌ను గవర్నర్ ఎలా అంగీకరిస్తారని ఇప్పుడు దాసోజు, కుర్రాతరుపు లాయర్లు వాదించారు. సీఎంతో విబేధించిన గవర్నర్ కావాలనే అలాంటి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆమె చర్య రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. గవర్నర్ తిరస్కరించిన నిర్ణయం తర్వాత ప్రభుత్వం ఆ ఇద్దరి పేర్ల సిఫారసులను రద్దు చేస్తూ మంత్రివర్గం మరో తీర్మానం చేసిందని ఏజీ సుదర్శన్‌రెడ్డి చెప్పారు. మంత్రివర్గ నిర్ణయానికి లోబడే కోదండరాం, అలీఖాన్ పేర్లను గవర్నర్ ఆమోదించారనీ, గెజిట్ కూడా పబ్లిష్ అయ్యిందనీ, పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. గవర్నర్ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ఎస్. అశోక్ ఆనంద్ కుమార్ వాదిస్తూ, గవర్నర్ నిర్ణయాలను కోర్టులు విచారించడానికి రాజ్యాంగంలో వీలు కల్పించలేదన్నారు. రాజ్యాంగం గవర్నర్‌కు విచక్షణాధికారాలు కల్పించిందన్నారు. విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

డీఎస్సీలో బీఎడ్‌లపై తగిన నిర్ణయం తీసుకోండి ప్రభుత్వానికి హైకోర్టు సూచన

ఉమ్మడి ఏపీలో నిర్వహించిన 2008 డీఎస్సీలో అర్హత పొందిన బీఈడీ అభ్యర్థులను ఎస్‌జీటీ పోస్టుల్లో నియమించే వ్యవహారంపై రాష్ట్ర మానవీయకోణంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సలహా ఇచ్చింది. అదే నోటిఫికేషన్‌లో కొందరు అభ్యర్థులు ఉద్యోగాలు చేస్తుంటే మరికొందరు కొలువుల కోసం పోరాడటం




సరికాదని చెప్పింది. ఏపీలో 60 ఏండ్లు వచ్చే వరకు కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయం తరహాలో ఇక్కడ కూడా తీసుకోవాలని చెప్పింది. ఈమేరకు జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి ఆధ్వర్యంలో డివిజన్ బెంచ్ గురువారం మౌఖిక ఉత్తర్వులు ఇచ్చింది. డీఎడ్ అభ్యర్థులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల బీఎడ్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరుపు లాయర్లు వాదించారు. 15 ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నా ఫలితం లేదనివారు. కనీసం ఖాళీల భర్తీకి అయినా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఏపీ తరుపు న్యాయవాది వాదిస్తూ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోసించి అభ్యర్థులందరికీ శాశ్వత ప్రాతిపదికన, 60 ఏండ్లు వచ్చేదాకా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసే ఆస్కారం ఇచ్చిందని చెప్పారు. విచారణను వాయిదా వేసింది.

పార్లమెంట్ వేదికగా

వైట్ పేపర్ వర్సెస్ బ్లాక్ పేపర్

- అధికార, ప్రతిపక్షాల ఆర్థిక యుద్ధం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో వైట్, బ్లాక్ పేపర్ల వార్ మొదలైంది. దేశ ఆర్థిక స్థితిగతులపై అధికార, ప్రతిపక్ష పార్టీలు నేడు పార్లమెంట్‌లో వైట్, బ్లాక్ పేపర్లను సమర్పించాయి.

బ్లాక్ పేపర్

బీజేపీకి పోటీగా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కూడా బరిలోకి దిగింది. గత పదేండ్ల మోడీ ప్రభుత్వ పనితీరుపై శ్వేతపత్రాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఆర్థిక, సామాజిక, రాజకీయ అన్యాయాలతో కూడిన 54 పేజీల 'బ్లాక్ పేపర్' ప్రవేశ పెట్టింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ బ్లాక్ పేపర్‌ను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. పదేండ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ఉద్దేశంతోనే బ్లాక్ పేపర్‌ను పార్లమెంట్ ఉభయ సభల ముందుంచినట్టు తెలిపారు. బీజేపీ హయాంలో పెరిగిన ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు తదితర అంశాలను బ్లాక్ పేపర్‌లో వివరించారు. "మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'బ్లాక్ పేపర్' తెచ్చాం. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో తన అభిప్రాయాలను చెప్పినప్పుడల్లా తన వైఫల్యాలను దాచిపెడతారు.

అదే సమయంలో ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడితే దానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అందుకే బ్లాక్ పేపర్ విడుదల చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాం" అని ఖర్గే అన్నారు. "దేశ జీడీపీ వృద్ధి 5 శాతానికి తగ్గింది. ద్రవ్యోల్బణం 10 శాతానికి పెరిగింది. దేశం చెల్లింపుల బ్యాలెన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బ్యాంకింగ్ వ్యవస్థ సంక్షోభంలో పడింది. ప్రతి ఒక్కరూ దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ప్రపంచంలోని బలహీనమైన ఆర్థిక వ్యవస్థలో ఉన్నాము" అని పేర్కొన్నారు. "నిరుద్యోగం అధికంగా పెరిగింది. నోట్ల రద్దు, లోపభూయిష్ట జీఎస్టీ వంటి ఆర్థిక విపత్తులు నెలకొన్నాయి. ఇవి ధనిక, పేదల మధ్య విభజనను మాత్రమే పెంచాయి. మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీ కార్మికుల భవిష్యత్తును నాశనం చేశాయి" అని పేర్కొన్నారు. 45 ఏండ్లలో అత్యధిక నిరుద్యోగిత రేటు, నిత్యావసర వస్తువుల ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఎంఎస్‌పిని పెంచడంలో విఫలమవడాన్ని స్పష్టం చేశారు. దీనిని "మొదానీ రాజ్" అని పేర్కొంటూ, ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని, క్రోనీ క్యాపిటలిజాన్ని సులభతరం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో "మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలు, మైనారిటీలపై కఠోరమైన వివక్ష, తీవ్రమైన అణచివేత" ఉందని పేర్కొన్నారు.

"ద్వేషం, కమ్యూనల్ పోలరైజేషన్, విభజన రాజకీయాలు దేశ సామాజిక నిర్మాణాన్ని నాశనం చేశాయి" అని పత్రం పేర్కొంది. అగ్నిపథ్ పథకంతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని విమర్శించింది. ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థలతో లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష రాజకీయ నాయకులపై దాడులు, మీడియా స్వాతంత్ర్యాన్ని అంతం చేసిందని పేర్కొంది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్బీఐ వంటి స్వతంత్రపై దాడి పెరిగిందని తెలిపారు.

అరెస్ట్ వారెంట్

- సల్మాన్ ఖుర్షీద్ భార్యకు ప్రత్యేక కోర్టు షాక్
- ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై తాజా ఆదేశాలు

లక్నో : కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ భార్య లూయిస్ ఖుర్షీద్‌కు ప్రజాప్రతినిధుల కోర్టు షాకిచ్చింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఆమెకు ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది. ఈ విషయంలో ఆమెతో పాటు మరో ఇద్దరికి ఈ వారెంట్‌ను జారీ చేస్తూ ప్రత్యేక కోర్టు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేటు శాంభవి ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈనెల 16కు వాయిదా వేశారు. 2009-10లో ఒక ట్రస్ట్ తాత్కాలిక అవయవాలు, పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ అచింత్య ద్వివేది తెలిపారు. ఇందులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు రావటంతో ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించింది. సదరు కార్యక్రమంలో నకిలీ సీల్స్, సంతకాలతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైనట్టు తేలిందని అచింత్య ద్వివేది చెప్పారు.

దీనిపై 2017లో భోజిపుర పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టరైందన్నారు. లూయిస్ ఖుర్షీద్‌తో పాటు మరొకరి పేరును ఎఫ్ఐఆర్‌లో పొందుపర్చారు. ఇద్దరు నిందితులకు వ్యతిరేకంగా పోలీసులు కోర్టులో చార్జీషీటును సైతం దాఖలు చేశారు. ఆ తర్వాత కోర్టు వారికి పలుసార్లు సమన్లు పంపింది. అయితే, వారు ఈ కేసులో కోర్టుకు హాజరు కావటం కానీ, బెయిల్ పొందటం కానీ చేయకపోవటం గమనార్హం.

12న తదుపరి విచారణ

- వాయిదా వేసిన అలహాబాద్ హైకోర్టు బెంచ్
- 'జ్ఞానవాపి బేస్‌మెంట్‌లో పూజల'పై సాగుతున్న వాదనలు

లక్నో : జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ బేస్‌మెంట్‌లో పూజకు అనుమతించటంపై దాఖలైన పిటిషన్ విచారణ అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్నది. బేస్‌మెంట్‌లో పూజకు అనుమతిస్తూ వారణాసి జిల్లా కోర్టు గతనెల 31న ఆదేశాలను జారీ చేసిన విషయం విదితమే. అయితే, కోర్టు ఆదేశాలపై అంజుమాన్ ఇంతెజామియా మజీద్ కమిటీ అభ్యంతరం తెలిపింది. దీనిపై ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అలహాబాద్ హైకోర్టులో మజీద్ కమిటీ పిటిషన్‌ను దాఖలు చేసింది. కాగా, ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ బెంచ్ విచారణ జరిపింది. వాదనలను విన్నది. దీనిపై ఎలాంటి తుది ఆదేశాలను మాత్రం జారీ చేయనప్పటికీ.. తదుపరి విచారణను మాత్రం ఈనెల 12కు వాయిదా వేసింది.

కాంగ్రెస్ ఎంపీకి ఈడీ సమన్లు

- హేమంత్ సొరెన్ మనీలాండరింగ్ కేసులోనే విచారణ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూకు కేంద్ర ఏజెన్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు పంపింది. జార్ఖండ్ మాజీ సీఎం హేమత్ సొరెన్ అరెస్టయిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించటానికే ఆయనకు పిలుపందిందని ఈడీ వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌కు చెందిన ధీరజ్ సాహూ కంపెనీలపై గతేడాది డిసెంబర్‌లో ఐటీ శాఖ చేసిన దాడుల్లో వందల కోట్ల రూపాయలు బయటపడటంతో ఆయన పేరు దేశవ్యాప్తంగా వినిపించిన విషయం విదితమే. ఇప్పుడు హేమంత్ సొరెన్ కేసులో ఆయనను ఈడీ పిలవటం ప్రాధాన్యతను సంతరించుకున్నది.

హేమంత్ సొరెన్, ఢిల్లీలో గతనెల 29న ఆయన ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న బీఎండబ్ల్యూ ఎస్‌యూవీ విషయంలో ధీరజ్ సాహూకు సంబంధాలున్నాయన్న ఆరోపణలపై ఈడీ విచారించాలనుకుంటున్నట్టు తెలిసింది. ఆయనను ప్రశ్నించి, వాంగ్మూలాన్ని రికార్డు చేయాలనుకుంటున్నట్టు సమాచారం.